www.prajadarbar.net

31 YEARS ANNIVERSARY

# ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 31 సంచిక : 349 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Thursday, April, 2 , 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00

### బీజేపీ ఓటు బ్యాంకు విజయన్‌కు బదిలీ అయ్యేలా...

# మోదీ ప్రయత్నిస్తున్నారు..

## - కేరళలో ప్రచారంలో రేవంత్ రెడ్డి



తిరువనంతపురం: కేరళలో బీజేపీ ఓటు బ్యాంకు సీఎం పినరయి విజయన్‌కు బదిలీ అయ్యేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయత్ని స్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన కేరళ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తిరువనం తపురంలోని ఎస్‌ఎం లాక్ జంక్షన్ నుంచి ముట్టతార వరకు రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు. ప్రధాని మోదీ, కేరళ సీఎం విజయ న్‌కు తేడా ఏమీ లేదని ఆయన విమర్శించారు. కేరళ ప్రజలు చాలా తెలివైనవారని, విద్యావంతులను, మతతత్వ శక్తులను అస్సలు అనుమతించరని అన్నారు. బీజేపీ లాంటి పార్టీలు అధికారంలోకి రాకుండా కేరళ ప్రజలు లక్ష్మణ రేఖ గీశారని వ్యాఖ్యానించారు. కేరళకు భవిష్యత్తు లేకుండా చేయాలని మోదీ, పినరయి విజయన్ చూస్తున్నారని ఆరోపించారు. అందుకే బీజేపీ ఓటు బ్యాంకును ఎల్డీఎఫ్‌కు బదిలీ అయ్యేలా చూస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి సమయంలో ప్రజలు సరైన నిర్ణయం తీసుకో వాలని కోరారు. కేరళలో పినరయి విజయన్ సమయం అయిపో యిందని, యూడీఎఫ్ సమయం వచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు.

### తేయాకు తోటలో కూలీలతో..

# కలిసి పని చేసిన మోడీ



- కూలీలతో ముచ్చటిస్తూ ఆకులు కోసిన ప్రధాని
- సోషల్ మీడియాలో ఫొటోలు వైరల్..

డిబ్రూఘర్: ప్రధాని మోడీ సామాన్యుడిలా మారిపోయారు. భద్రతా సిబ్బందిని పక్కన పెట్టి మరీ తేయాకు తోటలో కూలీలతో కలిసి పని చేస్తూ కనిపించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అస్సాంలో ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల పోరు జరుగుతోంది. ప్రధాన పార్టీల మధ్య నువ్వా నేనా? అన్నట్టుగా ఫైటింగ్ జరుగుతోంది. అయితే ఎన్నికల ప్రచారం కోసం ప్రధాని మోడీ అస్సాం పర్యటనకు వచ్చారు. బుధవారం ఉదయం డిబ్రూగఢ్‌లోని తేయాకు తోటలకు వెళ్లారు. అక్కడ పని చేస్తున్న మహిళా కూలీలతో కలిసి తేయాకు ఆకులు కోశారు. వారితో ముచ్చటిస్తూ పని చేస్తూ కనిపించారు. అలాగే వారి సంస్కృతిని తెలుసుకుని సెల్ఫీ తీసుకున్నారు. అయితే దేశ ప్రధాని తమతో కలిసి పని చేయడంతో మహిళా కూలీలంతా సంతోషంతో ఉప్పొంగిపోయారు.

### నేడు నగరంలో హనుమాన్

# శోభాయాత్ర..

## 3వేల మందితో పోలీస్ బందోబస్తు...



హైదరాబాద్, ఏప్రిల్1: నగరంలో హనుమత్ జయంతికి భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇకపోతే గురువారం హనుమత్ జయంతి సందర్భంగా శోభాయాత్ర నిర్వహించడం ఏటా ఆనవాయితీగా వస్తోంది. ఏప్రిల్ 2న హనుమాన్ శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉత్సవ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించాక పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రధాన యాత్రలో సుమారు 168 శోభాయాత్రలు కలవనున్న నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకో కుండా సుమారు 3వేల మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు.

### 2 వారాల్లో యుద్ధాన్ని..

# ముగిస్తాం



## జాతిని ఉద్దేశించి ప్రసంగించనున్న ట్రంప్

వాషింగ్టన్: ఇరాన్ వార్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కీలక అప్‌డేట్ ఇవ్వనున్నారు. బుధవారం రాత్రి ఆయన అమెరికా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. వైట్‌హౌజ్ ప్రెస్ కార్యదర్శి కరోలినా లివియట్ ఈ విషయాన్ని వెల్లడించారు. తన ఎక్స్ అకౌంట్‌లో ఈ విషయాన్ని చెప్పారు. మరో వైపు ఇరాన్, అమెరికా మధ్య ఉద్రిక్తతల్లో ఎటువంటి మార్పు లేదు. అమెరికా స్థావరాలపై ఇరాన్ అటాక్ చేస్తూనే ఉన్నది. కానీ వైట్‌హౌజ్‌లో మీడియాతో మాట్లాడిన ట్రంప్ మరో విషయాన్ని వెల్లడించారు. మరో రెండు లేదా మూడు వారాల్లో ఇరాన్‌తో యుద్ధాన్ని ముగించనున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. త్వరలోనే ఆ దేశాన్ని వదలివెళ్తామని ఓవల్ ఆఫీసులో జరిగిన భేటీలో రిపోర్టర్లతో తెలిపారు. ఇరాన్‌లో ఉన్న అనేక క్షిపణి తయారీ కేంద్రాలను ధ్వంసం చేసినట్లు ఆయన చెప్పారు.



### హౌస్ కమిటీ ఎందుకు

# వేయడం లేదు..?

## మైనింగ్ కుంభకోణంపై ప్రభుత్వాన్ని నిలదీసిన కౌశిక్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్,01:** తెలంగాణ రాజకీయాల్లో మైనింగ్ కుంభకోణం , అసెంబ్లీలో చోటుచేసుకున్న పరిణామాలు సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారాయి. తాజాగా నిర్వహించిన ప్రెస్ మీట్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మైనింగ్ స్కామ్ నుండి తన వ్యక్తిగత పర్సనాలిటీ వరకు ప్రతి అంశంపై ఆయన క్లారిటీ ఇస్తూనే, అధికార పార్టీ తీరును తప్పుబట్టారు. రాష్ట్రంలో జరుగుతున్న మైనింగ్ కుంభకోణంపై మాజీ మంత్రి హరీష్ రావు అసెంబ్లీలో ఆధారాలతో సహా అన్ని విషయాలను బయటపెట్టారని కౌశిక్ రెడ్డి గుర్తు చేశారు. “నిజంగా ప్రభుత్వం దగ్గర సమాధానం ఉంటే హరీష్ రావు అడిగినట్లు హౌస్ కమిటీ ఎందుకు వేయడం లేదు?” అని ఆయన ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కంపెనీ లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భాగస్వామ్యం ఉందని, ఆ కారణం చేతనే ఈ స్కామ్‌పై విచారణకు ప్రభుత్వం వెనకాడుతోందని ఆయన సంచలన ఆరోపణ చేశారు. తనపై ఎథిక్స్ కమిటీ వేయడంపై కౌశిక్ రెడ్డి తీవ్రంగాస్పందించారు.



### కొండగట్టు అంజన్న ఆలయంలో..

# అపశ్రుతి...

## చలువ పందిరి కూలి 15 మందికి తీవ్రగాయాలు

జగిత్యాల: జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజన్న ఆలయంలో అపశ్రుతి నెలకొంది. ఆలయం వద్ద వేసిన చలువ పందిరి కూలి 15 మంది భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై భక్తులుతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాసిరకంగా ఏర్పాట్లు చేయడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపిస్తున్నారు. హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా నేటి నుంచి మూడు రోజుల పాటు ఉత్స వాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో హనుమాన్ మాల విరమణ కోసం భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఈ క్రమంలో ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# ఏపీ ప్రజలకు అభినందనలు: పొన్నం

**హైదరాబాద్,ఏప్రిల్,01:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ఏర్పాటుకు చట్టబద్ధత కల్పిస్తూ లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం బిల్లు ఆమోదించడాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు. ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్రానికి విభజన సందర్భంగా ఇచ్చిన హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ పున విభజన చట్టం 2014లో తెలంగాణకు పలు కీలక హామీలు ఉన్నాయని.. వాటి అమలు విషయంలో కేంద్రం వివక్షపూరితంగా వ్యవహరించడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ మేరకు ఇవాళ ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం, సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా వంటి ముఖ్య ప్రాజెక్టులు ఇంకా ఆచరణకు నోచుకోలేదన్నారు. ఇవి తెలంగాణ అభివృద్ధికి కీలకమని ఆయన గుర్తుచేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు వంటి అంశాల్లో కూడా కేంద్రం మాట తప్పిందని దుయ్యబట్టారు.

### కుప్పకూలిన సైనిక

# విమానం



## 29 మంది మృతి

మాస్కో : క్రిమియాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. రష్యాకు చెందిన సైనిక విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో 29 మంది దుర్మరణం చెందారు. ఆంటోనోవ్-26 మోడల్‌కు చెందిన విమానం మంగళవారం సాయంత్రం 6 గంటల (స్థానిక కాలమాన ప్రకారం)కు క్రిమియా ద్వీపకల్పం మీదుగా వెళ్తోంది. అదే సమయంలో ఆ విమానానికి రాడర్‌తో సంబంధాలు తెగిపోయాయి. అయితే ఆ విమానం ఒక కొండను ఢీకొని కూలిపోయినట్లు తెలుస్తోంది.



### ఇక నుంచి నేరుగా జీతాలు

# అకౌంట్లోకే..

## కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు శుభవార్త..

**హైదరాబాద్,ఏప్రిల్,01:** తెలంగాణ రాష్ట్రంలోని వేలాది మంది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక తీపి కబురు అందించింది. గత కొన్నేళ్లుగా వేతనాల చెల్లింపులో ఎదురవుతున్న తీవ్రజాప్యం, మధ్యవర్తుల అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఏప్రిల్ నెల నుంచి ఈ ఉద్యోగు లందరికీ నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోనే జీతాలు జమ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. సాధారణంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా వేతనాలు అందుతుంటాయి. దీనివల్ల కమిషన్ల పేరిట కొంత మొత్తం కట్ అవ్వడమే కాకుండా, నెలల తరబడి జీతాలు రాకకార్మికులు ఇబ్బందులు పడేవారు. తాజా నిర్ణయంతో మున్సిపాలిటీలు, గురుకులాలు, విద్యా సంస్థలు, ఆరోగ్య శాఖ , మైనార్టీ సంక్షేమ శాఖల్లో పనిచేసే వేలాది మందికి లబ్ధి చేకూరనుంది. నేరుగా ఖాతాల్లో జమ కావడం వల్ల పారదర్శకత పెరుగుతుంది. ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులకు ప్రస్తుతం ఏవిధంగానైతే 'ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' ద్వారా జీతాలు అందుతున్నాయో, అదే విధానాన్ని కాంట్రాక్ట్ సిబ్బందికి కూడా వర్తింపజేస్తున్నారు. దీని కోసం ఇప్పటికే అన్ని జిల్లాల అధికారులు సిబ్బంది ఆధార్ కార్డులను వారి బ్యాంక్ ఖాతాలతో అనుసంధానం చేసే ప్రక్రియను పూర్తి చేశారు. ఉన్నతాధికారులకు ఇందుకు సంబంధించిన డేటాను కూడా పంపడం జరిగింది.

# నేడు శ్రీ హనుమాన్ జయంతి

**- చౌడమ్మగుట్ట లో హనుమాన్ జయంతి వేడుకలకు సర్వం సిద్ధం- ప్రత్యేక పూజలు, అభిషేకాలు, మహా మంగళహారతి, పల్లకి సేవ కార్యక్రమాలు ఎల్కుర్తి నారాయణ, వరలక్ష్మి మరియు రామకృష్ణ, రాజ్యలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం- హనుమాన్ జయంతి వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు**

రంగారెడ్డి 1 ఏప్రిల్ (ప్రజాదర్బార్):- శ్రీ హనుమత్ విజయోత్సవాన్ని పురస్కరించుకొని తేదీ 2-04-2026 గురువారం రోజున షాద్ నగర్ పట్టణ శివారులోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ జయంతి వేడుకలకు ఆలయాన్ని సర్వం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామికి విశేష పూజలు నిర్వహించబడును. ఉదయము 6:30 కి స్వామి వారికి విశేష పంచామృతాభిషేకం, సింధూర లేపనం, ఆకు పూజ తదుపరి మహా మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా హనుమాన్ చాలీసా పారాయణం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో 10 గంటలకు భజనలు ఆటపాటలతో స్వామివారికి పల్లకి సేవతో ఊరేగింపు నిర్వహించనున్నారు. అదేవిధంగా ఆలయంలోని పార్క్ లో గల భారీ హనుమాన్ విగ్రహానికి కూడా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు. అనంతరం పట్టణానికి చెందిన ఎల్కుర్తి నారాయణ వరలక్ష్మి దంపతుల కుమారుడు



కోడలు రామకృష్ణ, రాజ్యలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఆలయానికి వచ్చే భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ హనుమాన్ జయంతి వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఘనంగా శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి జయంతి పడిపూజ ఉత్సవం



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 (ప్రజా దర్బార్)శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి జయంతిని బుధవారం ఉదయం నాగర్ కర్నూల్పట్టణం లోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో భక్తుల భజనల మధ్య ఘనంగా జరిగింది. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సుందర్ గురుస్వామి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన పూజారి గవ్వమఠం విజయ శాస్త్రి శాస్త్రోక్తంగా అయ్యప్ప స్వామి పూజలు నిర్వహించారు. పట్టణానికి చెం దిన అయ్యప్ప స్వామి భక్తులు నిర్వహించిన భజనల కీర్తనల మధ్య అత్యంత వైభవంగా పడిపూజోత్సవాన్ని నిర్వహించారు. సందర్భంగా పడిని గురుస్వాములు సుందర్ గురుస్వామి, తీగల శేఖర్ గురుస్వామి, జగన్ గురు స్వామి తదితరులు వెలిగించగా భక్తులు తిలకించారు. ఈ పూజా కార్యక్రమంలో గురు స్వాములు అనిల్ గురుస్వామి, మురళి గురుస్వామి, శేఖర్ గురుస్వామి, ప్రవీణ్ గురు స్వామి, యాదగిరి గురుస్వామి, సురేష్ గురు స్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఆలయ ప్రధాన పూజారి గవ్వమఠం విజయ శాస్త్రి ఆశీర్వచనాలు అందజేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు.

# కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి సిఐటియుజిల్లాసహాయకార్యదర్శి వట్టేపు సైదులు



మేళ్లచెరువు ఏప్రిల్ 1 ప్రజా దర్బార్:మేళ్లచెరువు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడు చట్టాలను రద్దు చేయాలని తాసిల్దార్ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు అనంతరం సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి వట్టేపు సైదులు వినతి పత్రం ఇన్చార్జి డిటి జానకి రామ్ రెడ్డి కి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కనీస వేతనం 26,000 ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పుని అమలు చేయాలని గ్రామాలలో రాజకీయ వేధింపులు జరుగుతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఆశ వర్కర్లు గ్రామపంచాయతీ కార్మికులు మధ్యాహ్నం భోజన కార్మికులు ఆటో కార్మికులు సిమెంట్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు . గ్రామీణ హమాలీలు వీరి సమస్యలపై వెంటనే కేంద్ర ప్రభుత్వాలు సమస్యలను పరిష్కారం చేయకపోతే రానున్న కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన కార్మికుల హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నాలుగు లేబర్ కోళ్లను సంబంధించిన చట్టాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం కి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రానున్న కాలంలో కార్మికులతో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శ్రీలత, ప్రియాంక, శ్రీదేవి సునీత, వెంకట నరసమ్మ, రమాదేవి ,ఉమాదేవి విక్టోరియా, రత్నకుమారి, సైదులు ,సత్యం, కోటయ్య తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేను కలిసిన గద్వాల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం న్యాయ వాదులు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 (ప్రజా దర్బార్): నిన్న రాత్రి గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే కార్యాల యంలో నందు గద్వాల బార్ అసోసియేషన్ కార్యవ ర్గం ప్రధాన కార్యదర్శి ఎన్నికైన ఎ. కృష్ణారెడ్డి ని ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి శాలు వ కప్పి సన్మానించి అభినందించినారు. అదేవిధంగా లైబ్రరీ సెక్రటరీ గా ఏకగ్రీవంగా ఎన్నిక అయిన టి.రామకృష్ణ అడ్వకేట్ ని మరియు ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన లక్ష్మీనారాయణ రెడ్డి ని శాలువ కప్పి సన్మానించి అభినం దించిన .సీనియర్ అడ్వకేట్ టీ. మనోహర్,ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని శాలువ కప్పి ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్ర మంలో కొండపల్లి వేంకటేశ్వ రరెడ్డి, రవిశంకర్, సాక్షి శ్రీనివాసులు ,లక్ష్మణస్వామి, కె.ఆనందకుమార్, పటేల్ శేషి రెడ్డి , కె విజయకుమార్ ,మహేష్యాదవ్ , జీవీ రెడ్డి, ముస్తాక్ ,సూర్యతేజ , భూపాలరెడ్డి , కుమ్మరి



ఆంజ నేయులు, ఎంపీ త్రిపాఠి, మాదెల బండ వెంకటేష్, అబ్దుల్ నాబి, న్యాయవాదులు తదితరులు పాల్గొ న్నారు.

# అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన

మల్లంపల్లి,ఏప్రిల్ 01(ప్రజాదర్బార్): ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉపాధి హామీ పథకం పది లక్షల రూపాయల నిధులతో గ్రామైక్య సంఘం భవన నిర్మాణానికి, సి ఆర్ ఆర్ 72.50 లక్షల రూపాల నిధులతో అంతర్గత సిసి రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తో 10 వేల కోట్లు ఆదా చేయడం జరిగిందని, మహిళా సంఘాలకు 57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాల భవనాలు నిర్మించి వారిని అభివృద్ధి



పథంలో నడిచేలా పథకాలు చేపట్టడం జరిగిందన్నారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ ముందుకు సాగాలని అన్నారు.

# బెల్టు 'భాగోతం'.. ఎక్సైజ్ శాఖ నిద్రమత్తు!

**- రుద్రంపూర్, గౌతమ్పూర్ పంచాయతీల్లో యథేచ్ఛగా అక్రమ మద్యం దందా పాఠశాలలు, దవాఖానల పక్కనే మందుబాబుల వీరంగం.. పట్టించుకోని అధికారులు!**

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 01 /ప్రజా దర్బార్: చట్టం తన పని తాను చేసుకుపోతుందో లేదో తెలియదు కానీ, చుంచుపల్లి మండలం లోని రుద్రంపూర్, గౌతమ్పూర్ గ్రామ పంచాయతీల్లో మాత్రం బెల్ట్ షాపుల దందా 'మూడు క్వార్టర్లు.. ఆరు సీసాలు' అన్న చందంగా సాగుతోంది. రాత్రి పగలు అనే తేడా లేకుండా, నిబంధనలను తుంగలో తొక్కి సాగుతున్న ఈ అక్రమ మద్యం వ్యాపారం కష్టజీవుల రక్తాన్ని పీలుస్తోంది. ఎక్సైజ్ అధికారులు కుంభకర్ణ నిద్రలో ఉన్నారో లేక అక్రమార్కుల ముడుపుల మత్తులో ఉన్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

**బడి పక్కనే 'బార్'.. దవాఖాన చెంతనే 'దందా'!**

అక్షర ముక్కలు నేర్చుకోవాల్సిన పాఠశాల విద్యార్థుల ముందు మందుబాబులు వీరంగం వేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రక్కనే, దానికి ఇరువైపులా బెల్ట్ షాపులు వెలిశాయంటే పరిస్థితి ఎంతటి దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. సాయంత్రం అయ్యేసరికి మందుబాబుల కోలాహలంతో ఆ ప్రాంతం నరకాన్ని తలపిస్తోంది. అటు గౌతమ్పూర్ పంచాయతీలో 'పల్లె దవాఖాన' పక్కనే యథేచ్ఛగా మద్యం అమ్మకాలు సాగుతుండటం గమనార్హం. రోగులకు సేవలందించాల్సిన చోట సీసాల గలగలలు వినిపిస్తుంటే అధికారులు ఏమైపోయారని స్థానికులు మండిపడుతున్నారు.

**కష్టజీవుల రక్తాన్ని తాగుతున్న బెల్టులు!**

రెక్కాడితే గానీ డొక్కాడని కష్టజీవుల కష్టార్జితం అంతా బెల్ట్ షాపుల పాలవుతోంది. ఒక రూపాయి సంపాదించి ఇంటికి తీసుకెళ్దామనుకునే పేదవాడిని ఈ అక్రమ దందాలు దారి మళ్లిస్తున్నాయి. ఒక్కో సీసాపై ఇష్టారాజ్యంగా రేట్లు పెంచి దోచుకుంటున్నారు. దళారుల రాజ్యమా?




ఈ అక్రమ సంపాదనతో బాగుపడుతోంది ప్రభుత్వమా? లేక మధ్యలో ఉన్న దళారులా? అన్న సందేహం సామాన్యులను వేధిస్తోంది.

**ఎక్సైజ్ శాఖా.. ఇకనైనా కళ్లు తెలుస్తుందా?**

పల్లెల్లో మద్యం ఏరులై పారుతుంటే ఎక్సైజ్ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు నిద్రమత్తులో తేలాడుతున్నారు. దాడులు చేసి అక్రమ దందాను అరికట్టాల్సిన చేతులు ఎందుకు ముడుచుకుపోయాయి? మామూళ్ల మత్తులో మునిగిపోయి సామాన్యుల జీవితాలను బలిపీఠం మీద పెడతారా? అని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలి. రుద్రంపూర్, గౌతమ్పూర్ పరిధిలోని అక్రమ బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపాలి. లేనిపక్షంలో స్థానిక ప్రజలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడించడానికి సిద్ధమవుతున్నారు.

# గిరిజన చట్టాలకు చెల్లుచీటి.. అక్రమ మేడలకు గ్రీన్ సిగ్నల్

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 01(ప్రజా దర్బార్): జిల్లా యంత్రాంగం నిద్రపోతోందా? లేక అక్రమార్కుల అండ చూసి కళ్లు మూసుకుందా? లక్ష్మీదేవిపల్లి మండలం ఎదురుగడ్డ పంచాయతీలో జరుగుతున్న ఓ అక్రమ కట్టడం ఇప్పుడు ప్రభుత్వ వ్యవస్థల ఉనికినే ప్రశ్నిస్తోంది. గిరిజన చట్టాలను (ఎల్ టి ఆర్) తుంగలో తొక్కి, పంచాయతీ అనుమతులను గాలికొదిలేసి, సాక్షాత్తూ అధికారుల నోటీసులనే ధిక్కరిస్తూ సాగుతున్న ఈ భవన నిర్మాణం.. స్థానిక పాలన ఎంతటి దుస్థితికి చేరిందో అద్దం పడుతోంది. నోటీసులా? టీ కాగితాలా? నిబంధనల ప్రకారం పంచాయతీ కార్యదర్శి ఇప్పటికి మూడుసార్లు నోటీసులు జారీ చేశారు. "పనులు నిలిపివేయండి.. అనుమతులు చూపండి" అని ఆదేశించారు. కానీ, సదరు యజమాని దృష్టిలో ఆ నోటీసులు కేవలం 'వేస్ట్ పేపర్లు' మాత్రమే! అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ, పట్టపగలే శరవేగంగా పనులు జరుపుతుంటే, క్షేత్రస్థాయి యంత్రాంగం కేవలం నోటీసులతో 'మమ' అనిపించడం వెనుక ఉన్న మతలబు ఏమిటి? కఠిన చర్యలు తీసుకోవాల్సిన చేతులు ఎందుకు వణుకుతున్నాయి? భవన యజమాని చేస్తున్న వ్యాఖ్యలు ఇప్పుడు అధికార వర్గాల్లో చిచ్చు రేపుతున్నాయి. "మేము అందరితో సెటిల్మెంట్ చేసుకున్నాం.. ఏ అధికారి మా జుట్టు కూడా పీకలేరు" అని సదరు వ్యక్తి బహిరంగంగా ప్రగల్భాలు పలుకుతున్నాడంటే, అవినీతి ఏ స్థాయిలో వేళ్లానుకుందో అర్థం చేసుకోవచ్చు. "సెటిల్మెంట్ అయిపోయింది" అన్న మాట నిజమైతే, ఆ ముడుపులు అందిన 'పెద్దలు' ఎవరు? చట్టాన్ని చాపచుట్టేసి అక్రమార్కుడికి వత్తాసు పలుకుతున్న ఆ అదృశ్య హస్తం ఎవరిది? ఎస్టీ సామాజిక వర్గానికి



చెందిన భూమిలో గిరిజనేతరుడు అధికారం చెలాయిస్తూ, ఎటువంటి పర్మిషన్లు లేకుండా మేడలు కడుతుంటే, ఐటిడిఏ మరియు రెవెన్యూ యంత్రాంగం ప్రేక్షక పాత్ర వహించడం సిగ్గుచేటు. అధికారులు కేవలం కాగితాల మీద సంతకాలు పెట్టి ఊరుకుంటారా? లేక జేసీబీలతో అక్రమ కట్టడాలను కూల్చివేసి తమ నిజాయితీని నిరూపించుకుంటారా? జిల్లా ఉన్నతాధికారులు ఇప్పుడైనా మేల్కొనాలి:తక్షణమే ఆ అక్రమ నిర్మాణాన్ని సీజ్ చేయాలి. అధికారుల పరువు తీస్తూ, 'సెటిల్మెంట్' వ్యాఖ్యలు చేస్తున్న వ్యక్తిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. ఈ వ్యవహారంలో నిర్లక్ష్యం వహించిన అధికారుల పాత్రపై విచారణ చేపట్టాలి. ప్రజలు కోరుకుంటున్నారు.

# ఆటో సి ఎన్ జి గ్యాస్ కొరత నివారించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టి బొమ్మ దహనం



నాచారం, ఏప్రిల్ 1(ప్రజాదర్బార్) ఆటో ఎల్ పి జి, సి ఎన్ జి గ్యాస్ కొరత ను నివరించాలని, అధిక ధరలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ బి ఆర్ టి యు ఆధ్వర్యంలో బుధవారం నాచారం చౌరస్తాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం చేశారు. అనంతరం నాచారం చౌరస్తా నుంచి మల్లాపూర్ ఇండియన్ గ్యాస్ పంపు వరకు భారీ ర్యాలీగా వెళ్లి నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా బి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య మాట్లాడు తూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో ఎల్పీజీ గ్యాస్ సిఎన్జి గ్యాస్ కొరత నివారణకు చర్యలు చేపట్టి ఆకలితో అలమటిస్తున్న ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని డిమాండ్ చేసారు. తెలంగాణ ఆటో మోటార్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ గా డిమాండ్ చేస్తున్నామని, గ్యాస్ కొత్త కారణంగా ఆటో గిరాకీ లేకఫైనాన్స్ కట్టలేని ఎడల ఆటో డ్రైవర్లను ఫైనాన్సర్లు సీజర్లను బట్టి ఇబ్బంది పెట్టొద్దు పెట్టినట్లయితే యూనియన్ పరంగా వారిపై కేసులు పెడతాం. అధిక ధరకు బ్లాక్ లో అమ్ముతున్న చోద్యం చూస్తున్న ప్రభుత్వ అధికారులు డీలర్లపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ కొరత లేదంటూ కిలోమీటర్ల దూరాన లైన్లో పద్ధతి చేసి ఆకలితో అలమటిస్తున్న ఆటో డ్రైవర్ల బాధలు గాథలు రాష్ట్ర ప్రభుత్వానికి కనిపిస్తే లేదా అని ప్రశ్నించారు. మేము వారం రోజుల నుండి ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్న ఏమి ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ టి యు కార్మికులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# చేవెళ్లలో వీర హనుమాన్ విజయ యాత్రకు వాల్ పోస్టర్ విడుదల..

చేవెళ్ల,ఏప్రిల్ 01(ప్రజాదర్బార్ ): చేవెళ్లలో విశ్వహిందూ పరిషత్తు, భజరంగ్ దాల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వీర హనుమాన్ విజయ యాత్రకు సంబంధించి బుధవారం వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ యాత్ర ఏప్రిల్ 2న సాయంత్రం 5 గంటలకు రాచబండ ఆంజనేయస్వామి ఆలయం నుంచి ప్రారంభమై గుండం హనుమాన్ దేవాలయం వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా నిర్వహించిన వాల్ పోస్టర్ ఆవిష్కరణ కౌన్సిలర్ పెద్దోళ దయాకర్, పత్తి సత్యనారాయణ, చిలుకూరి శ్రీనివాస, అర్జున్ రామకృష్ణ, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు. ఈ యాత్రను విజయవంతం చేయాలని, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని హిందూ ఐక్యతను చాటాలని నిర్వాహకులు కోరారు.



## చేవెళ్లలో లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పూజారులకు ఘనస్వాగతం



చేవెళ్ల, ఏప్రిల్ 01(ప్రజాదర్బార్ ): శ్రీ చేవెళ్ల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన పూజారి రాఘవేందర్ చారి, వైభవ్ చారి కుటుంబం రెండేళ్లపాటు దేవస్థాన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, కౌన్సిలర్, మాజీ సర్పంచ్ బండారి శైలజా ఆగిరెడ్డి పూజారులను శాలువాలతో సన్మానించి అభినందించారు.దేవస్థానం అభివృద్ధికి తాము సంపూర్ణ సహకారం అందిస్తామని, రాబోయే రెండేళ్లలో గుడి తరపున నిర్వహించే ప్రతి కార్యక్రమంలో పట్టణ ప్రజలను భాగస్వాములు చేసేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పూజారులు, మేటిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేవుని ఎర్రవల్లిలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం



చేవెళ్ల, ఏప్రిల్ 01(ప్రజాదర్బార్ ): చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు దేవుని ఎర్రవల్లిలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ, పేద ప్రజలకు గూడు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి ఇల్లు భద్రత, గౌరవం, భవిష్యత్తుకు బలమైన పునాది అని అన్నారు. ఈ ఇంటి ద్వారా ఆ కుటుంబం సంతోషంగా, సురక్షితంగా జీవించాలని ఆకాంక్షించారు.ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు కల్పించాలనే సంకల్పంతో ముందుకు సాగుతోందని చెప్పారు. చేవెళ్ల నియోజక వర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని వంతెన



చంద్రుగొండ ఏప్రిల్ 01 ప్రజా దర్బార్ చంద్రుగొండ మండల గానుగపాడు గ్రామపంచాయతీ లోని అన్నారం తండా వెళ్ళు మార్గముకు వంతెన నిర్మాణం జరిగింది. సదరు కాంట్రాక్టర్ నిర్మాణ పనులను వేగవంతం చేసినప్పటికీ ఇప్పటివరకు పనులు పూర్తి కాక పోవడంపై గ్రామస్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత రెండు సంవత్సరాల నుంచి ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం వచ్చింది అంటే తండాకు వెళ్లలేని పరిస్థితి కొంతకాల క్రితం ఆ వంతెన దగ్గర ప్రమాదం జరిగి ఒక వ్యక్తి ప్రాణాలు కూడా కోల్పోయాడు వంతెన నిర్మాణం పూర్తి కాకముందే వాహనదారులు వంతెన పైనుంచి రవాణా మార్గాన్ని ఎంచుకున్నారు ఒకరిని చూసి ఒకరు వంతెన పూర్తి కాకపోయినా ఆ గుంతల మార్గంలోనే ప్రయాణం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు సత్వరమే స్పందించి వంతెన కి వెళ్లే మార్గాన్ని పునరుద్దించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి సీతక్క

వెంకటాపూర్, ఏప్రిల్ 01(ప్రజాదర్బార్): వెంకటాపూర్ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన పూజారి శ్రీనివాస్ గౌడ్ రమల కుమారుడు ఆర్ అండ్ బి ఈఈ శ్రీంకాంత్ గౌడ్ సౌమ్య వివాహానికి హన్మకొండలోని డి కన్వెన్షన్ హాల్ లో హాజరై నూతన వధూవరులను రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆశీర్వదించారు. మంత్రి సీతక్క వెంట ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్,సీనియర్ నాయకులు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## యువతను కబళిస్తున్న మత్తు భూతం :
# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు విఘాతం

ప్రజా దర్బార్ కరీంనగర్ టౌన్ : విద్యా కేంద్రంగా, వ్యాపార కూడలిగా విరాజిల్లుతున్న కరీంనగర్ నగరంలో ఇప్పుడు 'మత్తు' చిమ్మే చీకటి నీడలు అలుముకుంటున్నాయి. రేపటి పౌరులుగా ఎదగాల్సిన యువత, విచక్షణ మరిచి డ్రగ్స్ ఊబిలో కూరుకుపోతోంది. నిర్దేశించుకున్న లక్ష్యం వైపు సాగుతూ చదువుపై దృష్టి సారించాల్సిన యువకులు విద్యార్థులు తప్పడులు వేస్తూ వారి జీవితాలను చేజేతులారా నాశనం చేసుకుంటున్నారు సృజనాత్మకతకు నిలయంగా నిలవాల్సిన మెదళ్లు మ త్తుకు బానిసలవుతుండటంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు

విచ్చలవిడిగా మాదకద్రవ్యాల సరఫరా

ఒకప్పుడు కేవలం గంజాయికి పరిమితమైన ఈ రొంపి, ఇప్పుడు సింథటిక్ డ్రగ్స్ వరకు పాకింది. ఇతర రాష్ట్రాల నుండి రహస్య మార్గాల ద్వారా నగరానికి డ్రగ్స్ సరఫరా జరుగుతుంది ఈ డ్రగ్స్, చిన్నపాటి పాన్ డబ్బాలు మొదలుకొని కాలేజీ హాస్టళ్ల వరకు చేరుతున్నాయి. స్నేహితుల ప్రోద్బలంతో ప్రారంభమై, చివరకు అది వ్యసనంగా మారి యువత జీవితాలను ఛిద్రం చేస్తోంది.డ్రగ్స్ రహిత నగరం కావాలంటే సరఫరాదారులపై ఉక్కుపాదం మోపి మూలాలను అరికట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. కేవలం చిన్న చిన్న విక్రేతలను కాకుండా, వీటి వెనుక ఉన్న మెయిన్ సప్లయర్స్ గుర్తించి పట్టుకోవాలి. ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది . బస్టాండ్, లేబర్ అడ్డలు,శివారు ప్రాంతాలు నిర్మానుష్య ప్రదేశలే అడ్డాగా ఈ చీకటి వ్యాపారం కొనసాగుతోంది కాలేజీల పరిసర ప్రాంతాలు, నిర్మానుష్య ప్రదేశాలు, మరియు లాడ్జీలపై నిరంతర నిఘా ఉంచాల్సిన అవసరం ఉంది

డ్రగ్స్ సరఫరాదారులపై ఉక్కు పాదం మోపాలి

డ్రగ్స్ సరఫరాదారులు మరియు విక్రయించే వారిపై(న్ డి పి స్ )చట్టం కింద కఠినమైన సెక్షన్లు నమోదు చేసి, వారికి త్వరగా శిక్ష పడేలా చూడాలి ?శిక్షించడం ఎంత ముఖ్యమో, డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడం కూడా అంతే ముఖ్యం. దీనిపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించాలి ప్రతి పాఠశాల, కళాశాలలో పోలీసుల పర్యవేక్షణలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కూడిన 'యాంటీ డ్రగ్ కమిటీల'ను ఏర్పాటు చేయాలి.డ్రగ్స్ వాడటం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు (నరాల బలహీనత, మానసిక సమస్యలు) మరియు చట్టపరమైన చిక్కుల



గురించి విజువల్ ప్రజెంటేషన్ల ద్వారా అవగాహన కల్పించాలి.డ్రగ్స్ కు బానిసలైన యువకులను గుర్తించి వారిని మళ్ళీ సాధారణ స్థితికి తెచ్చేందుకు సైకియాట్రిస్టులతో కౌన్సెలింగ్ నిర్వహించాలి. యువ శక్తి దేశానికి ఆస్తి. ఆ ఆస్తి మత్తుకు బానిస కాకుండా కాపాడాల్సిన బాధ్యత కేవలం పోలీసులదే కాదు, తల్లిదండ్రుల కూడా దీనిపై దృష్టి సారించాలి

కరీంనగర్ నగరాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు పోలీసులు జీరో టాలరెన్స్ విధానాన్ని అవలంబించాలి. గల్లీ గల్లీలో తనిఖీలు చేపట్టడంతో పాటు, యువతలో చైతన్యం నింపినప్పుడే ఈ మత్తు రక్కసి అంతమవుతుంది. కరీంనగర్ నగరం నుండి మత్తుని తరివి వేయడమే లక్ష్యంగా పనిచేస్తాం, ఇందుకోసం ప్రత్యేక ఈగల్ టీమ్స్ ను ఏర్పాటు చేసి ఇతర జిల్లాల పోలీసు అధికారులతో సమన్వయం చేసుకొని గంజాయి డ్రగ్స్ స్మగ్లింగ్ పై ఉక్కుపాదం మోపుతాం.యువకులు విద్యార్థులు డ్రగ్స్ సేవిస్తూ పట్టుపడితే వారి తల్లిదండ్రులకు సమాచారం అందించి కౌన్సిలింగ్ నిర్వహిస్తాం, డ్రగ్స్ సేవిస్తూ కన్విక్షన్ అయిన వాళ్లకు మూడు నుంచి ఏడు సంవత్సరాల శిక్ష పడుతుంది. డ్రగ్ సరఫరా చేస్తూ సంపాదించిన ఆస్తిని చట్టపరంగా జప్తు చేస్తాం, విద్యార్థులు, యువత నడవడిక, ప్రవర్తనపై తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

కె. రాంచందర్ రావు
స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఒకటవ పట్టణం కరీంనగర్

## సంక్షోభంలో టైల్స్ బిజినెస్
## ధరలు పెరగడంతో యజమానుల ఉక్కిరి బిక్కిరి

### సప్లై లేకపోవడంతో తదుపరి పరిస్థితి ఏంటి?

నిజామాబాద్ మార్చ్ 01: ప్రజా దర్బార్ ప్రతినిధి: జిల్లాలో టైల్స్ సప్లై లేకపోవడంతో షాపుల యజమానుల పరిస్థితి ఆందోళనకరంగా మారిందని వారు తెలిపారు. జై గణేష్ టైల్స్ యజమాని మదన్ నాయుడు మాట్లాడుతూ గుజరాత్ నుండి సప్లై లేకపోవడంతో ఉన్న స్టాకు అమ్మిన తర్వాత పరిస్థితి ఏంటి అని వారు వాపోతున్నారు. ఉన్న స్టాకు అమ్మేంతవరకే పాత రేట్లు కొనసాగుతాయి అని ,అక్కడ ఉన్న స్టాక్ కూడా అధికంగా రేట్లు పెంచి పంపడంతో కొనుగోలుదారులు ముందుకు రావడంలేదని ఆయన తెలిపారు. సముద్రం గుండా వచ్చే గ్యాస్ కొరత వల్లే ఫ్యాక్టరీలు మూతపడుతున్నాయని, దీనిపట్ల ప్రభుత్వం



స్పందించి తగు న్యాయం చేస్తే ఇటు షాప్ యజమానులకు, వినియోగదారులకు న్యాయం చేసినట్లు అవుతుందని వారు తెలిపారు.

# గీతంలో శ్రేష్ఠతకు ప్రోత్సాహకం...
## - ప్రతిభావంతులై విద్యార్థులకు ఏస్ అవార్డులు-2026 ప్రదానం

పటాన్ చెరు, ఏప్రిల్ 1, (ప్రజాదర్బార్): శ్రేష్ఠతకు పట్టంకట్టి, ప్రతిభావంతులను ప్రోత్సహించే లక్ష్యంతో హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బుధవారం ఏస్ అవార్డులు-2026ను ప్రదానం చేసింది. ఉత్సాహభరితమైన, చైతన్యవంతమైన ప్రాంగణ జీవితాన్ని ప్రతిబింబిస్తూ, శ్రేష్ఠత, ఆవిష్కరణ, విద్యార్థుల సంపూర్ణ విజయాలను వేడుకగా జరుపుకుంది. విద్య, సాంస్కృతిక, క్రీడా రంగాలలో రాణించిన విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించి, ఇతరులకు ప్రేరణగా నిలిచింది. ఆవిష్కరణ, సాంకేతికత, సృజనాత్మక శ్రేష్ఠత, సామాజిక ప్రభావం, నాయకత్వం వంటి విభాగాలలో అత్యుత్తమ విజయాలకు గుర్తింపుగా ఈ ఏస్ అవార్డులను ఇచ్చి ప్రోత్సహించారు. వీటితో పాటు ఉత్తమ అథ్లెట్ (యువతీ యువకులు), ఈ యేటి మేటి జట్టు (టీమ్ ఆఫ్ ది ఇయర్), వర్ధమాన క్రీడా ప్రతిభ, క్రీడా ప్రదర్శనలో శ్రేష్ఠత వంటి అవార్డుల ద్వారా క్రీడా రంగంలోని అత్యుత్తమ ప్రతిభావంతులను కూడా సత్కరించారు. అలాగే, విద్యార్థి క్లబ్బులు, ప్రత్యేక ఆసక్తి సమూహాలు (ఎస్ఐజీలు) - వారి సృజనాత్మకత, సహకారం, ప్రాంగణ భాగస్వామ్యానికి చేసిన కృషికి గుర్తింపును ఇవ్వడం ద్వారా బలమైన సామాజిక భావాన్ని పెంపొందించారు. విద్య, సహ-పాఠ్య రంగాలలో శ్రేష్ఠతను ప్రోత్సహించడం ద్వారా, అన్ని రంగాలలో రాణించే, భవిష్యత్తుకు




సిద్ధంగా ఉన్న వ్యక్తులను తీర్చిదిద్దాలనే గీతం యొక్క నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రస్ఫుటీకరించింది. అవార్డు గ్రహీతల స్ఫూర్తిదాయకమైన కథలతో తోటివారిలో ప్రేరణ, ఆకాంక్షలను ఈ కార్యక్రమం పెంపొందించింది. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు; రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని, విజేతలకు అవార్డులను ప్రదానం చేసి, వారి వెన్నుతట్టి ప్రోత్సహించారు. స్టూడెంట్ లైఫ్ మేనేజర్ ఫిజా అహ్మద్; స్పోర్ట్స్ మేనేజర్ సూరజ్ వాడపల్లి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

## మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం





నిజాంసాగర్ (జుక్కల్) ఏప్రిల్1, ప్రజాదర్బార్: నిజాంసాగర్ మండలం లోని వడ్డేపల్లి గ్రామంలో బుధవారం పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా గొర్రెలకు నట్టల నివారణ మందును వేసి కార్యక్రమాన్ని చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్ ప్రారంభించారు.తర్వాత జీవులదారులు, రైతులకు మందులను ఉచితంగా పంపిణీ చేశారు.పశువులకు మండల పశువైద్యాధికారి శ్రుతి లయా వైద్య చికిత్సలను నిర్వహించి జీవాలదారులకు, రైతులకు సలహాలు, సూచనలు అందించారు. గొర్రెలు,దూడలకు నట్టల నివారణ మందు వేశామని పశు వైద్యాధికారి తెలిపారు. పశువులకు సాధారణ చికిత్సలు నిర్వహించి మందులను పంపిణీ చేశామన్నారు.పశువుల గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎండ తీవ్రం ఎక్కువగా ఉన్నందున పశువులకు ఉదయం పూట మేతకు తీసుకు వెళ్లాలని, ఎండ పూట పశువులకు నీడలో ఉంచాలన్నారు.ఏఎంసి కార్యదర్శి శ్రీకాంత్,గ్రామ సర్పంచ్ బొజ్జ అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా పండరి, మెంగారం శ్రీనివాస్,ఏఎంసీ డైరెక్టర్ లు వెంకట్ రాంరెడ్డి, రాజారాం,ప్రభాకర్ రావు,నజీర్,గోపాలమిత్ర లు నందు,సిద్దు, రఘు,హకీమ్, కిరన్,ఏఎంసి సిబ్బంది బాల్ రాజ్ గౌడ్, సాయగౌడ్, పండరి పాల్గొన్నారు.

## గద్వాలలో చికెన్ షాపులు బంద్...



గద్వాల ఏప్రిల్ 1 ప్రజాదర్బార్: రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 1వ తేదీ నుంచి తెలంగాణ రాష్ట్రంలో చికెన్ షాపుల బంద్ ఓనర్స్ అసోసియేషన్ పిలుపునిచ్చిన నేపథ్యంలో జిల్లా చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గద్వాల జిల్లా కేంద్రంలో చికెన్ షాపులను బంద్ చేసి ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు.యజమానులు మాట్లాడుతూ...పౌల్ట్రీ కంపెనీలు తమకు ఇచ్చే కమీషన్ మార్జిన్ను తగ్గించడం వల్ల తీవ్ర నష్టాలు వస్తున్నాయని చికెన్ షాపుల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో 1.8 గా ఉన్న మార్జిన్ను ప్రస్తుతం 1.5కి తగ్గించడమే ఈ బంద్కు ప్రధాన కారణమని వారు పేర్కొన్నారు.

## గ్రామంలో ముస్లిం నూతన కమిటీ ఎన్నిక



మరిపెడ ప్రజా దర్బార్ ఏప్రిల్ 1:- మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో ముస్లిం సోదరులు ఏకాభిప్రాయంతో కొత్త కమిటీని బుధవారం ఎన్నుకున్నారు.గ్రామంలోని ముస్లిం మత పెద్దలు సమావేశమై కమిటీ అధ్యక్షులుగా షేక్ షరీఫ్, కార్యదర్శిగా షేక్ యాకూబ్, ఉపాధ్యక్షులుగా షేక్ మహిముద్దీన్, సహాయ కార్యదర్శిగా షేక్ యాకూబ్ ఎన్నికయ్యారు.గౌరవ సలహాదారులుగా షేక్ యాకూబ్,షేక్ లతీఫ్ సాబ్,షేక్ ఇమాంసాబ్ ఎంపిక కాగా, కోశాధికారిగా షేక్ నిజాం,షేక్ సొందు ఎన్నికైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు షేక్ షరీఫ్ మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రతి ముస్లిం సోదరుడికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని ముస్లిం సమాజ అభివృద్ధి కోసం అందరిని కలుపుకుని ముందుకు సాగుతూ,మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ముస్లిం సోదరులు,యువకులు పాల్గొన్నారు.

## కోర్ట్ యార్డ్ బై మారియట్ తిరుపతి ప్రారంభం



హైదరాబాద్, ఏప్రిల్ 01 (ప్రజా దర్బార్) : మారియట్ బోన్వాయ్ యొక్క 30కి పైగా అసాధారణమైన హోటల్ బ్రాండ్ల పోర్ట్ పోలియోలో భాగమైన కోర్ట్యర్డ్ బై మారియట్, భారత దేశంలోని అత్యంత రద్దీగా ఉండే పుణ్యక్షేత్రాలలో ఒకటైన తిరుపతిలో తమ బ్రాండ్ యొక్క సహజమైన ఆతిథ్యాన్ని అందిస్తూ కోర్ట్ యార్డ్ బై మారియట్ తిరుపతిని ప్రారంభించినట్లు మారియట్ ఇంటర్నేషనల్, సౌత్ ఏషియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ అండికాట్ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.


### ఫారం సంఖ్య INC-26

[కంపెనీల (నమోదు) నియమాలు, 2014లోని నియమం 30 ప్రకారం]
కంపెనీ యొక్క నమోదిత కార్యాలయాన్ని ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి మార్చడానికి సంబంధించి వార్తాపత్రికలో ప్రచురించాల్సిన ప్రకటన
కేంద్ర ప్రభుత్వం (ప్రాంతీయ సంచాలకుడు), ఆగ్నేయ ప్రాంతం, ఆంధ్రప్రదేశ్ వారి సమక్షంలో
కంపెనీల చట్టం, 2013, కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13 (4) మరియు కంపెనీల (నమోదు) నియమాలు, 2014లోని నియమం 30 (5) (a) కు సంబంధించిన విషయంలో.
మరియు
ఆర్‌పిసి టెక్నాలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు సంబంధించిన విషయంలో దీని నమోదిత కార్యాలయం: Door No. 74/145-1-3-3, మల్లికార్జున నగర్, ఎదురుగా. శ్రీ విజయదుర్గదేవాలయం, బిల్టప్ సర్కిల్ దగ్గర, కడప (YSR జిల్లా.), కడప, ఆంధ్రప్రదేశ్-516001
.......పిటిషనర్

ఈ ప్రకటన ద్వారా ప్రజలందరికీ తెలియజేయునదేమనగా: కంపెనీ తన నమోదిత కార్యాలయాన్ని "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం" నుండి "తమిళనాడు రాష్ట్రం"కు మార్చుకోవడానికి వీలుగా, 2026 ఫిబ్రవరి 25న జరిగిన అసాధారణ సాధారణ సమావేశంలో ఆమోదించిన ప్రత్యేక తీర్మానం మేరకు, కంపెనీ యొక్క 'మెమోరాండం ఆఫ్ అసోసియేషన్' (MOA) సవరణకు సంబంధించిన ధృవీకరణను కోరుతూ, కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13 కింద కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రతిపాదిస్తోంది. కంపెనీ యొక్క నమోదిత కార్యాలయాన్ని మార్చడానికి ప్రతిపాదించిన నిర్ణయం వల్ల ఎవరి ప్రయోజనాలకైతే భంగం కలిగే అవకాశం ఉందో, అటువంటి ఏ వ్యక్తి అయినా ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 14 రోజుల లోపు తమ అభ్యంతరాన్ని (తమ ప్రయోజన స్వభావాన్ని మరియు వ్యతిరేకతకు గల కారణాలను వివరిస్తూ అఫిడవిట్‌తో సహా) సమర్పించవచ్చు. ఈ అభ్యంతరాన్ని MCA-21 పోర్టల్ (www.mca.gov.in) ద్వారా 'ఇన్వెస్టర్ ఫిర్యాదు ఫారం' దాఖలు చేయడం ద్వారా గానీ, లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా గానీ, కింది చిరునామాలో ఉన్న 'ప్రాంతీయ సంచాలకుల' కు (Regional Director)సౌత్ ఈస్ట్ రీజియన్, 4వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ ,పంపించవచ్చు. అలాగే, ఈ అభ్యంతర పత్రం యొక్క ఒక ప్రతిని, పిటిషనర్ కంపెనీ యొక్క నమోదిత కార్యాలయ చిరునామా డోర్ నెం 74/145-1-3-3, మల్లికార్జున నగర్, శ్రీ విజయదుర్గ దేవాలయం ఎదురుగా, బిల్టప్ సర్కిల్ దగ్గర, YSR జిల్లా. కడప, ఆంధ్రప్రదేశ్, భారతదేశం-516001, కూడా పంపించవలెను.

ఆర్‌పిసి టెక్నాలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తరపున
రవీంద్రనాథ్ మీనన్ కిజక్కేపాట్ భాస్కరన్
సంచాలకుడు (Director)
DIN: 02579565

తేదీ: మార్చి 31, 2026.
స్థలం: కర్ణాటక

## మా కుటుంబాన్ని కాపాడండి..

# రైతు గొంతుక నుంచి ఆవేదన !!

రామారెడ్డి, 01 ఏప్రిల్, ( ప్రజాదర్బార్ ) : ఈ పంటలు మా జీవనాధారం.. కానీ పొలాల్లోనే మా ప్రాణాలు పోతున్నాయి! రామారెడ్డి మండలం, మోషంపూర్ గ్రామంలో రైతు కుటుంబానికి బెదిరింపులకు గురి చేస్తున్నట్టు మంగళారపు దత్త్రాద్రి రైతు వాపోయారు. పంట ధ్వంసాలతో నష్టం కలిగిన వెళ్లిపోకుండా పోరాడుతున్నానని అన్నారు. పొలాల్లో రాకపోకల దారి కోసం మట్టి రోడ్డు వేయాలని కోరినప్పటికీ వారికి సహకరించాలని చెప్పారు.

దానికి బదులు గా ఎదుటి పగ దారుడు, పలుమార్లు రాత్రి ఫోన్ చేసి బెదిరిం పులకు పాల్పడుతున్నారని,పంటలపై దాడులు చేస్తు ఆస్తి నష్టానికి పాలు పడుతున్నా రని కన్నీరు మున్నీరయ్యారు. కామారెడ్డి జిల్లా పోలీసుల సహాయం కోరినా ఇంకా పరిష్కారం కాకపోవడంతో ఈ రైతు కుటుంబం పత్రికా ముఖం గా గొంతు వినిపించుకుంది. మోసంపూర్ గ్రామంలో ని శివారుల్లో 198 పట్టా బయి నంబర్‌తో ఉన్న ఒక ఎకరం పొలంలో పంటలు పండించుకునే ఈ రైతు కుటుంబంనికి పగ దారుడు పొలానికి పక్కనుంచి రాకపోకలకు మట్టి రోడ్డు దారి కావాలని కోరారు. దారి చేయడం సరిగానే ఉంది. కానీ ఇప్పుడు బెదిరించి, మీ కుటుంబా న్ని కత్తి బట్టి కతం చేస్తా మంటు అంటూ రాత్రి వేళల్లో ఫోన్ చేస్తున్నారు. అని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు గ్రామ పెద్దల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి, రామా రెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని చెప్పారు. కానీ బెదిరింపులు ఆగకపోవడంతో కుటుంబం భయంలో ఉందన్నారు.పంటలు ధ్వంసం.. నష్టాలు పెరుగుతున్నాయి.ఈ రైతు కుటుంబంతెలిపిన ప్రకారం, పలుమార్లు వారి పొలాల్లోకి చొరబడి పంటలను ధ్వంసం చేశారు.పంటలు పండుతున్నా యి కదా, అందుకే ఆటంకాలు కల్పిస్తున్నారు.

మా కళ్లలో కన్నీళ్లు తిరుగుతున్నాయి అని వారు ఆరోపించారు. ఈ దాడుల వల్ల ఆర్థిక నష్టం భారీ గా జరిగింద న్నారు. జీవనాధారమైన పొలం కాపా డాలంటూ జిల్లా ఎస్పీ, సీఐ, రామారెడ్డి ఎస్ఐ పోలీసులను కోరారు.ఎలాగైనా మా కుటుంబాన్ని రక్షించండి. ఈ బెదిరింపులకు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకో వాలని కోరారు. గ్రామంలో టెన్షన్.. పోలీసుల చర్యలు ఎలా? ఉంటా యో మోషంపూర్ గ్రామంలో ఈ ఘటన టెన్షన్ సృష్టిం చింది. రైతు కుటుంబం ఫిర్యాదు చేసినప్పటికీ, బెదిరింపులు కొనసాగుతు న్నాయి.

గ్రామ పెద్దలు ఈ విషయంలో మొహం చాటేస్తున్నారని అన్నారు. రైతుల సమస్యలు, భూమి వివాదాలు తీవ్రంగా మారుతున్న ఈ పరిస్థితిలో అధికారులు త్వరగా జోక్యం చేసుకోవాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు. రామారెడ్డి మండలంలో రైతులు ఇలాంటి సమ స్యలతో ఇబ్బంది పడుతున్నారు. పొలాల్లో రాక పోకల దారులు, భూమి పోరుల సమస్యలు తీవ్ర మవుతున్నాయి. ఈ ఘటన జిల్లా వ్యవసాయ రైతులు పోలీసులకు తలనొప్పిగా మారింది.

## తునికాకు 50 ఆకుల కట్టకు

# 6 రూపాయలు చెల్లించాలి

### - తునికాకు పెండింగ్ బోనస్ డబ్బులు తక్షణమే చెల్లించాలి- డిఎఫ్ఓ కార్యాలయంలో ఏవో విజయలక్ష్మి కి పలు డిమాండ్లతో కూడిన వినతి

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 01 (ప్రజాదర్బార్): జిల్లాలో తునికాకు సేకరిస్తున్న కూలీలకు 50 ఆకుల కట్టకు 6 రూపాయలు చెల్లించాలని పెండింగు బోనస్ బకాయిలను తక్షణమే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పలు రకాల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా ఫారెస్ట్ అధికారి విజయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 14 ఏజెన్సీ జిల్లాలో 196 తునికాకు కేంద్రాలు ఉన్నాయని అందులో నాలుగు లక్షల 75 వేల మంది పనిచేస్తున్నారని ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు గిరిజనేతరులు వారి జీవనోపాధి కోసం ఇది రెండవ పంటగా ఉపయోగపడుతుందని ప్రతికూలికి 20వేల నుండి 30 వేల రూపాయలు సంపాదన వస్తుందని ఇట్లాంటి తునికాకు జీవనోపాధికి పనికి వస్తుంటే ప్రభుత్వం దీని మీద శ్రద్ధ పెట్టకుండా నిర్లక్ష్యం ఇస్తుందని వారు మండిపడ్డారు. అదేవిధంగా తునికాకు కళ్ళముకు సంబంధించిన మెటీరియల్ బుక్స్ వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్, హేమ నాయక్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బొజ్జ వెంకటేశ్వర్లు, కొత్తపెల్లి శ్రీనివాస్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పడిశాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## వర్షంతో పంటనష్టపోయిన

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

దండేపల్లి, ఏప్రిల్ 1(ప్రజా దర్బార్) : వర్షంతో పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం అదుకోవాలని మంచిర్యాల మాజీ శాసనసభ్యుడు నడిపెల్లి దివాకర్ రావు డిమాండ్ చేశారు.ఆదివారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షంకు పంట నష్టపోయిన దండేపల్లి మండలంలోని నెల్కి వెంకటాపూర్,కొండాపూర్, ధర్మారావుపేట్,నాగసముద్రం గ్రామాలలోని పంటలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 పంట నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు. రైతులకు ధైర్యం చెప్పారు.కాగా రైతులను ఆదుకోవాలని కోరుతూ బిఆర్ఎస్ అధ్వర్యంలో తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండే కు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ పసర్తి అనిల్,లక్సెట్టిపేట మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేణి శ్రీనివాస్ యాదవ్,సహకార సంఘం మాజీ వైస్ చైర్మన్ అక్కల రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గూడెం ఆలయంలో వైభవంగా గిరి ప్రదక్షిణ.

దండపల్లి, ఏప్రిల్ 1 (ప్రజా దర్బార్) : దండేపల్లి మండలంలోని గూడెం శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి క్షేత్రంలో గిరి ప్రదక్షిణ బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా గోదావరి తీరంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ వ్యవస్థాపక అర్చకులు పెరంబుదూరి హరీష్ ఆధ్వర్యంలో భక్తులు గోదావరి తీరంలోని ఆంజనేయ స్వామి ఆలయం నుంచి కాలినడకన యాత్రగా బయలుదేరారు. స్వామివారి నామస్మరణతో గూడెం గుట్ట పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. గుట్ట చుట్టూ గిరి ప్రదక్షిణ చేస్తూ భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల చందు, చుంచు సత్తన్న, కర్నాల శ్రీకాంత్, గొల్ల మల్లేష్, కనగంటి కుమార్, కర్నాల అంజన్న, అక్కల సతీష్, వేముల అశోక్, అల్లాం లింగన్న, బత్తుల అజయ్, బత్తుల రక్షిత్, చుంచు సంతోష్, అల్లం మనీష్ పాల్గొన్నారు.



# ఘనంగా అయ్యప్ప స్వామి జన్మ నక్షత్ర వేడుకలు

అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 01 (ప్రజాదర్బార్ ) అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలో మర్రిగూడెం గ్రామం లో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్ర సందర్భంగా శ్రీ కోదండ రామాలయం వద్ద తెల్లవారు జామున నుంచి స్వామి వారికి పంచామృత అభిషేకాలు సాయి శర్మ వేద పండితుల చేత నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి స్వామి భక్త బృందం మరియు గ్రామ పెద్దలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమనికి ముఖ్య అతిథిగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ విజయ సింహ రెడ్డి , మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పర్స వెంకటేశ్వరావు, శివాలయ వైస్ చైర్మన్ గుజ్జ పూర్ణ పాల్గొన్నారు. సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహారెడ్డి మాట్లాడుతూ.... గ్రామ యువత మంచి భక్తి మార్గం లో నడవాలని మంచి భవిష్యత్ గురించి మునుముందు మంచిగా భక్తి మార్గంలో ఉండాలని యువతకు పిలుపునిచ్చారు. గ్రామ మహిళలు చిన్నారులు ఆనంద కోలాటాల నడుమ స్వామివారికి పల్లకి సేవ నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాలం కాటం రాజు, రామాలయ చైర్మన్ చక్కటి సోమరాజు, గ్రామ పెద్దలు గాలం వలరాజు, వీరబోయిన అప్పారావు, వీరబోయిన నాగేశ్వరరావు, గాలం బాలాజీ, కలాంగి గురవ్వయ్య, అట్లా శోభనాద్రి, జంగిలీ బిక్షం , గాలం గోపాలరావు, నల్లగొర్ల



# నూతన బోర్ల కు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు

జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్01 (ప్రజా దర్బార్) జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని 1 , 22 , 26 వార్డులలో వేసవికాలం దృశ్య నీటి ఎద్దడి ఉన్న విషయాన్ని స్థానిక కౌన్సిలర్లు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు దృష్టికి తీసుకెళ్లగా ఇట్టి విషయాన్ని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించి బుధవారం ఆయా వార్డులలో బోరు వేయడం కోసం మున్సిపల్ చైర్మన్. వైస్ చేర్మెన్ లతో కలిసి భూమిపూజచేపట్టారు. అనంతరం జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ వేసవి కాలం సందర్భంగా నీటి ఎద్దడిని నివారించేందుకు ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేయించి బోర్ వేయడం కోసం బుధవారం భూమి పూజచేపట్టడంజరిగిందనిఅన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల ప్రభుత్వం అన్నారు.అభివృద్ధి సంక్షేమ కోసం అనునిత్యం కృషి చేస్తుందన్నారు అందులో భాగంగానే ప్రజలకు నీటి కష్టాలు తీర్చేందుకే ఇట్టి బోర్లు వేయడం కోసం భూమి పూజ చేపట్టడం జరిగిందన్నారు



అనంతరం కౌన్సిలర్ బొడ్ల రమేష్ జువ్వాడి నర్సింగారావు ను మున్సిపల్ చైర్ పర్సన్ మైలారపు లింబాద్రిని శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ పలువురు కౌన్సిలర్లు. కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి..

# సకాలంలో వైద్య సహాయం పొందండి



డిప్యూటీ డిఎం హెచ్ ఓ విజయలక్ష్మి.చైర్ పర్సన్ లావణ్య యాదవ్

కొత్తూరు, ఏప్రిల్ 01 (ప్రజా దర్బార్): ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి అనారోగ్యానికి గురైతే సకాలంలో వైద్య సహాయం పొందాలని డిప్యూటీ డిఎం హెచ్ఓ విజయలక్ష్మి సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం కొత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు గూడూరు గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యానికి గురైతే వెంటనే వైద్యుల సలహా సూచనలు పాటించి వైద్య సహాయం పొందాలని ఆమె సూచించారు. ప్రైవేటు కార్పొరేటు హాస్పిటల్లకు వెళ్లకుండా ప్రభుత్వ వైద్య శాలల్లోనే వైద్య సహాయం తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ దవాఖానాలు రోగులకు కావలసిన మందులు అందుబాటులో ఉంటాయని వాటి ద్వారా పూర్తిగా జబ్బులను నయం చేసుకోవచ్చుని ఆమె అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ రైల్వే కాలనీలో జరిగిన వైద్య శిబిరంలో కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లావణ్య యాదవ్ మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి రుగ్మతలు దరిచేరవని ఆమె సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని అనుబంధ గ్రామాలలో ఎప్పటికప్పుడు పారిశు ధ్య చర్యలు చేపడుతూ తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె వివరించారు. ఈ వైద్య శిబిరాలలో పరీక్షలు చేయించుకున్న రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరాలలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని వారికి కావాల్సిన వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, సర్పంచ్ దయానంద్ గుప్తా,ప్రభుత్వ వైద్యులు దీప్తి, రాజేశ్ బాబు, సీహెచ్ ఓ నాగేశ్వర్, సూపర్ వైజర్ అనసూయ, ఎమ్ఎల్ హెచ్ సి ఉదయ్ కిరణ్,జాన్సీ,ఎమ్ఎల్ హెచ్ సి సరిత,రామునాయక్, ఏఎన్ఎంలు,ఆషా వర్కర్లు,పార్టీలకు అతీతంగా నాయకులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులు కాలరాసే నాలుగు

# లేబర్ కోడ్ ల అమలును. నిలిపివేయాలి

### సిఐటియు ఏఐటీయూసీ,

పజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్,1,కార్మిక హక్కులు కాలరాసే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని సిఐటియు ఏఐటీయూసీ కుత్బుల్లాపూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉ షోదయ టవర్స్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్. సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ స్వతంత్రానికి పూర్వం కార్మికులు పోరాడి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాశి. కార్పొరేట్ సంస్థలకు. పెద్ద పెద్ద పెట్టుబడిదారులకు కార్మికులను బానిసలుగా చేసే కుట్ర జరుగుతా ఉందని అందుకే 28 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు అత్యంత హానికరమైనటువంటి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం జరిగిందని వీటిని రద్దు చేయాలని చాలా కాలం నుండి దేశంలో ఉ న్నటువంటి కార్మికులు కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించడం జరిగిందని అయినా కేంద్రంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లు ఏమాత్రం చలనం లేకుండా లేబర్ కోడ్లను అమలు చేయడానికి పూనుకుందని 2026 ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేస్తామని చెప్పినా ఐదు రాష్ట్రాల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతానికి ఈరోజు నుంచి అమలుకు వెనక్కి తగ్గడం జరిగిందని ఇప్పటికే దేశంలో కార్మిక వర్గం అత్యంత దుర్భరమైనటువంటి పరిస్థితుల్లో ఉన్నారని కనీస పని గంటలు అమలు చేయక చేసిన పనికి కనీస వేతనం రాక. కార్మిక చట్టాలను అమలు చేయక కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు లేబర్ కోడ్లు.అమలు చేస్తే కార్మికులు యాజమాన్యాలతో సంప్రదింపుల హక్కును కోల్పోతారని ఇప్పటికే విద్య వైద్యం ఉపాధి నుండి ప్రభుత్వాలు పూర్తిగా తప్పుకొని. ప్రజల జీవించే హక్కును కాలరాస్తున్నారని . కేరళ రాష్ట్ర వామపక్ష ప్రభుత్వం అసెంబ్లీలో నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేసి పంపడం జరిగిందని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్న బిజెపిని విమర్శిస్తూనే బిజెపి. నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేయడానికి సిద్ధమవుతుందని అన్నారు. కార్మికులకు అత్యంత ప్రమాదకరంగా మారిన లేబర్ కోడ్లను వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో కార్మికులు కర్షకులు ఐక్యమై నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈ దేవదానం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు స్వామి సిఐటియు. ఏఐటియుసి నాయకులు కే శీను మల్లారెడ్డి. శ్రీనివాస్ ఆంజనేయులు. మహేందర్ నర్సింహారెడ్డి వీరేష్. తదితరులు పాల్గొన్నారు,




## క్షయ వ్యాధి నిర్మూలనకు

# ప్రతి ఒక్కరూ సహకరించాలి

### -తొర్రూరు డిప్యూటీ జిల్లా మెడికల్ అండ్ హెల్త్ అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి. - తొర్రూరు ప్రాంత ప్రజల సౌకర్యార్థం ఎక్స్ రే మిషన్ ప్రారంభం.

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (తొర్రూరు) ఏప్రిల్ 01 (ప్రజాదర్బార్): చేయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించి క్షయ వ్యాధి రహిత సమాజంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తొర్రూరు డిప్యూటీ జిల్లా మెడికల్ అండ్ హెల్త్ అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం బుధవారం పల్లె దవాఖాన తొర్రూరు-2లో "టిబి ముక్త భారత్ అభియాన్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సుధీర్ రెడ్డి, తొర్రూరు డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి మొబైల్ హ్యాండ్హెల్డ్ ఎక్స్-రే" యంత్రాన్ని ప్రారంభించారు. ఈ యంత్రం ద్వారా అనుమానిత క్షయ వ్యాధి బాధితులలో మొత్తం 30 మందికి స్క్రీనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ 2 వారాలకు మించిన దగ్గు, జ్వరం, ఆకలి తగ్గడం, 2 వారాల్లో సుమారు 10 శాతం బరువు తగ్గడం, ఛాతిలో నొప్పి, త్వరగా అలసిపోవడం వంటి లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించి, సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వెళ్లి తేమడ (స్ఫుటం) పరీక్ష మరియు ఛాతి ఎక్స్-రే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నందన దేవి, సి హెచ్ ఓ కుసుమ విద్యాసాగర్, డిపిఎమ్ఓ వనాకర్ రెడ్డి, ఎస్టిఎల్ఎస్ సందీప్, ఎక్స్రే టెక్నీషియన్ జితేందర్, ఎంఎల్ హెచ్పీ స్రవంతి, ఏఎన్ఎం శ్రీలత, అనురాధ, సూపర్వైజర్లు జిలకర రమేష్, జయమని పాల్గొన్నారు.



# బీరప్ప కళ్యాణ మహోత్సవం..
# పోసానిపేట్‌లో భక్తుల కోలాహలం

రామారెడ్డి, 01 మార్చి, ( ప్రజాదర్బార్ ): రామారెడ్డి మండలంలోని పోసానిపేట్ గ్రామంలో బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవం ఉత్సవా లు ఘనంగా నిర్వహిస్తారని కురుమా సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ,కోలాహలంగా,భక్తి భావం తో ఐదు సంవ త్సరాలకు ఒకసారి జరుగుతున్న ఈ మహోత్స వానికి స్థానిక ప్రజలు మాత్రమే కాకుండా చుట్టు పక్క గ్రామాల నుంచీ బంధువులు వందల సంఖ్య లో భక్తులు తరలివస్తారని కురుమ సంఘ సభ్య లు తెలిపారు. వాల్ పోస్టర్లు, కరపత్రికలు ప్రచారం ద్వారా ఈ పండుగ గురించి ఇంకా ఎక్కువ మందికి తెలుసుకునేలా చేస్తాయని చెప్పారు. ఆహ్వాన పత్రిక ప్రకారం ప్రతిరోజు కార్యక్రమాలు బీరప్ప కళ్యాణ మహోత్సవం చైత్ర బ॥ పాడ్యమి తేదీ 03-04-2026 శుక్రవారం నుంచి 10-04-2026 శుక్రవారం వరకు 8 రోజులపాటు అంగరంగ వైభవంగా జరగనున్నట్టు ఆహ్వాన పత్రిక తెలియ జేసింది. మొదటి రోజైన 03-04-2026న పోచమ్మ బోనాలు తీయడం ద్వారా పండుగ ప్రారంభమవు తోందన్నారు. 04-04-2026న మైలబోనం, గద్దె బోనం తీయడంతో ఊరు పూర్తిగా సందడి వాతా వరణంగా మారుతుందన్నారు. 05-04-2026న ఉదయం 08:00 గం॥లకు గంగకు వెళ్లి బీరప్పకు గంగా బోనాలు తీసుకురావడం, మధ్యాహ్నం 01:00 గం॥లకు ఓడి బియ్యం సుంకు ఇవ్వడం, రాత్రి 07:30 గం॥లకు లగ్గం బోనాలు తీయడం వంటి కార్యక్రమాలు చేపట్టబడుతున్నామని అన్నారు. బీరప్ప కళ్యాణం, బోనాలు, ఒగ్గు కథలతో పండుగ ముచ్చట్లు ప్రారంభం అవుతాయన్నారు. 06-04-2026న ఉదయం 09:15 గం॥లకు శ్రీ బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవం పాండ్యా దిష్టంగా ప్రారంభమవుతుందన్నారు. ఉదయం 10:00 గం॥ల నుంచి మధ్యాహ్నం 01:00 గం॥ల వరకు అన్నదానం నిర్వహించడం, గోర్లు జర్త పట్టడం, గావు మందల్లో సరుగు వేయడం వంటి ప్రత్యే క కార్యక్రమాలతో ఈ రోజు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని తెలిపారు. 07-04-2026న ఉదయం 08:30 గం॥లకు జోగు వేశాలు,సాయంత్రం 04:00 గం॥లకు ఎల్లమ్మకథ బీర్ల బృందం వారిచే నిర్వహి స్తామని అన్నారు. 08-04-2026న ఉదయం 08:30 గం॥లకు గారడి వేశం,



సాయం త్రం 07:15 గం॥లకు నాగవెల్లి బోనాలు, రాత్రి 10:00 గం॥లకు సముతులవాదం తెల్లవారే వరకు సాగుతుం ది. 09-04-2026న నాగవెల్లి, అక్క మహంకాళి, బీరయ్య దేవుని కథలు చెప్పబడతా యి. చివరి రోజైన 10-04-2026న బీరప్ప ఓడి బియ్యం అన్నదానం, బయన్న బోనం, గొంగల్ల కథ వంటి కార్యక్రమాలతో ఈ మహోత్సవం ముగిస్తారని తెలిపారు. పోసానిపేట్‌లో బీరప్ప పండుగ సాంస్కృ తిక విశేషం..బీరప్ప పండుగ కురుమ--గొల్ల సమాజాలకు కులదైవ పూజా మాత్రమే కాకుండా, సాంస్కృతిక గుర్తింపునీ తీసుకురావడం విశేషం. బోనాలు, గారడి వేషం, గోర్లు జర్త, ఒగ్గు కథలు, నాగవెల్లి బోనాలు వంటి ఆచారాలు పండుగలో ప్రత్యేకంగా నెలకొంటాయి. ఈ పండుగ ద్వారా కురుమ సంఘం తన సంప్రదాయాలను స్థానిక ప్రజలు మాత్రమే కాకుండా చుట్టుపక్క ప్రాంతాల వారికీ పరిచయం చేస్తున్నది. వాల్ పోస్టర్లు, కరపత్రికలను స్థానిక గ్రామాల్లో అంటించ డం ద్వారా గ్రామానికి చేరే ప్రవాహం పెరుగుతోంది. భక్తుల ఆహ్వానం -- తను, మన, ధనంతో పాల్గొనాలని కురుమ సంఘ సభ్యులు పిలుపునిచ్చారు. ఆహ్వాన పత్రికలో కురుమ సంఘం సభ్యులు భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి తను, మన, ధనములతో పాల్గొని బీరప్ప స్వామి కృపకు పాత్రు లు కాగలరని” కోరారు. ఈ పండుగ ద్వారా గ్రామ సమాజం పూర్తిగా ఐక్యతతో పాల్గొంటుందని సంఘ నాయకులు చెబుతున్నారు.

# లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

## - సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య

జిన్నారం, ఏప్రిల్ 1 (ప్రజాదర్బార్): కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య డిమాండ్ చేశారు. బుధవారం జిన్నారం మండల పరిధిలోని డెక్కన్ ఆటో పరిశ్రమ వద్ద లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో “బ్లాక్ డే” కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కే రాజయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ లేబర్ కోడ్‌లు పూర్తిగా కార్మిక వ్యతిరేక విధానాలని విమర్శించారు. ఈ కోడ్‌ల అమలుతో కార్మికుల హక్కులు హరించబడే ప్రమాదం ఉందని, యాజమాన్యాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి కార్మికులను నష్టపరిచే విధంగా నిబంధనలు రూపొందించారని అన్నారు. ఇప్పటికే కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్న పరిస్థితిలో, ఈ కొత్త చట్టాలు వారి పరిస్థితిని మరింత దిగజార్చే అవకాశముందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని కార్మిక హక్కులను పరిరక్షించే చర్యలు తీసుకోవాలని



కోరారు. అలాగే బొంతపల్లి పారిశ్రామిక వాడలోని న్యూ ల్యాండ్ పరిశ్రమ వద్ద కూడా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జి శ్రీధర్ రావు పాల్గొని కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో దేవేందర్, వీరేష్, రవి తదితర కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

# ఆర్కేపురం ఫ్లైఓవర్
# నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలి

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, ఏప్రిల్ 1, (ప్రజాదర్బార్): నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని ఆర్కేపురం ఫ్లైఓవ ర్‌కు సంబంధించిన అలైన్‌మెంట్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని మల్కాజిగిరి ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. బుధవారం ఆయన, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి,నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్కే పురం ఫ్లైఓవర్‌కు సంబంధించిన అలైన్‌మెంట్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని, అదే విధంగా ఏఓసి ప్రాంతంలో అదనపు రోడ్ల నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా చేపట్టాలని కోరారు. ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, ఆయా అభివృద్ధి పనులను వేగ వంతంగా పూర్తి చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని



ఎమ్మెల్యే కోరారు. దీనికి సాను కూలంగా స్పందించిన అధికారులు, అవసర మైన చర్యలు తీసుకుని పనులను త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో జేఏసీ నాయకుడు వెంకన్న, సంపత్ యాదవ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.పి.ఆర్.డి ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పత్రాలు దగ్ధం..
# జిల్లా కలెక్టరేట్ ఎదుట వికలాంగుల నిరసన

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 1: కేంద్ర బడ్జెట్లో వికలాంగులకు నిధులు కేటాయించకపోవటంపై నిరసిస్తూ ఎన్.పి.ఆర్.డి ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర బడ్జెట్ పాత్రలను ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందట దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ వికంగులకు 5% శాతం ఉండాల్సి ఉండగా దీనికి కేంద్ర ప్రభుత్వం వికలాంగులకు కేటాయించకపోవటం బాధాకరంగా ఉందనీ అన్నారు. దీనికి శిశు సంక్షేమ శాఖ నుండి వికలాంగుల ప్రత్యేక శాఖ ఏర్పాటు చేస్తేనే వికలాంగులకు న్యాయం జరుగుతుందనీ డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలో అమలు చేయాలని, వికలాంగులకు అందరితో సమానం పనిచేయాలనీ సరికాదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు పని పాత పద్ధతిలో ఇస్తే బాగుంటుందని తెలిపారు. ఇందులో చీూ=ణ జిల్లా ఉపాధ్యక్షుడు కే. ఆశన్న, జిల్లా




కార్యదర్శి అరిఫాబేగం, సహాయ కార్యదర్శి కుమ్రా శత్రుఘన్ ఉపాధ్యక్షుడు చుక్కబోట్ల పోచన్న, మహిళవిభాగం ఉయిక రాధా, జిల్లా నాయకులు మాదవి దత్తు, ఆత్రం రామారావు ఉన్నారు.

# ఉత్తరా నక్షత్ర జాతకనే శరణమయ్యప్ప

## -నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయంలో విశేష పూజలు-అధిక సంఖ్యలో హాజరైన భక్తులు.
## అన్నప్రసాద వితరణ-ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి.

కొత్తూరు, ఏప్రిల్ 01 (ప్రజా దర్బార్): ఉత్తరా నక్షత్ర జాతకనే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి భక్తులు ముక్తకంఠంతో ఆ అయ్యప్ప స్వామిని కీర్తించారు. పైన్కుని ఉత్తరం అయ్యప్ప స్వామి జన్మదినం పురస్కరించుకొని నందిగామ మండలంలోని శ్రీ ధర్మశాస్త్ర దేవాలయంలో బుధవారం గురుబ్రహ్మ శ్రీ శ్రీ శ్రీ సతీషన్ నాయర్ గురుస్వామి కుమారుడు శ్రీ గిరీషన్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో భాగంగా ఉదయం 5 గం గణపతి హోమం, అనంతరం శ్రీ అయ్యప్ప స్వామి వారికి అష్టాభిషేకం. పుష్పాభిషేకం,దీపారాధన,మహా మంగళ హారతి నిర్వహించారు. దేవాలయంలోని గణపతి, అమ్మవారు, నాగరాజు వల్లి దేవసేన సుబ్రహ్మణ్యస్వామి, నవగ్రహాలకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో రైతన్నలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలు సుఖ,సంతోషాలతో ఉండాలని అయ్యప్పస్వామిని ఆయన ప్రార్థించారు. అనంతరం



నందిగామ మండలం తాటిగడ్డ తాండాకు చెందిన వార్డు సభ్యులు జటావత్ మాధవి లక్ష్మణ్ నాయక్ దంపతులు దేవాలయాలకు వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. దేవాలయం కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డిని అన్నప్రసాద వితరణ చేసిన జటావత్ మాధవి లక్ష్మన్ నాయక్ దంపతులను పూలమాలలు,ఈ పూజా కార్యక్రమాలలో శ్రీ ధర్మశాస్త్ర దేవాలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మిత్రుడి కుటుంబానికి అండగా స్నేహ హస్తం.
# మానవత్వాన్ని చాటుకున్న స్నేహితులు.

దండేపల్లి,ఏప్రిల్ 1(ప్రజా దర్బార్) : కలిసి నడిచిన మిత్రుడు అర్ధాంతరంగా లోకాన్ని విడిచి వెళ్లినా, అతని జ్ఞాపకాలను గుండెల్లో దాచుకోవడమే కాకుండా ఆ మిత్రుడి కుటుంబాన్ని ఆదుకుని తమ ఉదారతను చాటుకున్నారు కొందరు యువకులు. అకాల మరణం చెందిన తన మిత్రుడి కుటుంబం రోడ్డున పడకూడదన్న సంకల్పంతో వారు చేసిన ఆర్థిక సాయం స్థానికంగా అందరినీ కదిలించింది.?వివరాల్లోకి వెళ్తే.. తమతో ఎంతో ఆప్యాయంగా ఉంటూ, ప్రతి సుఖదుఃఖాల్లో పాలుపంచుకున్న దండేపల్లి మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన రంగు సామ్రాట్ ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించాడు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న అతను మరణించడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఆర్థికంగా కూడా ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని చూసి చలించిపోయిన అతని మిత్రుడు శ్రీనునాయక్ అధ్వర్యంలో తెలంగాణ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ అసోసియేషన్ అధ్వర్యంలో దాతల నుండి ప్రోగు చేసిన రూ.6లక్షల 61 వేల 203
?ఆర్థిక సాయాన్ని సామ్రాట్ భార్య శైలజకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబ్బుతో పోయిన ప్రాణాన్ని తిరిగి తీసుకురాలేము, కానీ ఆ కుటుంబానికి మేమున్నామనే భరోసా ఇవ్వడమే మా లక్ష్యం” అని మిత్రులు భావోద్వేగంతో పేర్కొన్నారు.




మానవత్వం పరిమళించిన వేళ నేటి యాంత్రిక జీవనంలో బంధాలు మృగ్యమవుతున్న తరుణంలో, స్నేహితుడి కుటుంబం కోసం ఈ యువకులు తీసుకున్న చొరవ నిజమైన మానవత్వానికి నిదర్శనమని గ్రామస్తులు కొనియాడారు. కష్టకాలంలో ఆదుకున్న ఆ మిత్రుల స్నేహబంధం అందరికీ ఆదర్శంగా నిలిచింది. కాగా సామ్రాట్ తో పదవ తరగతి చదివిన మిత్రులు కూడా ఆర్థిక సహాయం అందించనున్నారు.

# నడిగడ్డ హక్కుల పోరాట సమితి కీలక నిర్ణయం.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1(ప్రజాదర్బార్ ):జోగులాంబ గద్వాల జిల్లా భవిష్యత్తు కార్యచరణ పై పార్టీ చేరికపై నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ జిల్లా మరియు మండల ముఖ్య నాయకులతో కలిసి రాజకీయ పార్టీ చేరిక అభిప్రాయ సేకరణపై కీలక నిర్ణయంపై చర్చించారు. భవిష్యత్తు కార్యాచరణ రాజకీయ పార్టీ దిశగా పార్టీ అంశంపై కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అనేక ఉద్యమ కార్య క్రమాలు చేపట్టడం జరిగిందని, బడుగు బలహీన వర్గాలు కోసం, నాటి నుంచి నేటి వరకు రాజీ పడకుండా పోరాటాలు నిర్వహి స్తున్నామని, రైతుల పట్ల చిత్త శుద్ధితో రైతాంగ సమ స్యలపై, కోట్లాడుతున్నామని అన్నారు ఈ సందర్భంగా నడిగడ్డ హక్కులపోరాటసమితినాయకులు,కార్యకర్తలు సమష్టి మేరకు రాజకీయ పార్టీ అంశంపై ఆలోచన చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాజకీయ పార్టీ చేరిక విషయంపై మరో రెండు రోజులలో పూర్తి ప్రకటన తెలియజేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న,జిల్లా నాయకులు రంగస్వామి, వెంకట్రాములు, మల్దకల్, ధరూర్,గట్టు మండలాల అధ్యక్షులు



విష్ణు,నెట్టెంపాడు గోవిందు, బలరాం నాయుడు మండల ముఖ్య నాయకులు విజయ్, ఆంజనేయులు,ప్రేమ్ రాజ్, నజుముల్లా,గోపాల్, మునెప్ప, వెంకటేష్,రాము, ఉప్పరి కృష్ణ, పెంచికలపాడు సర్పంచ్ ఆంజనేయు లు,అడవి రావులచెరువు సర్పంచ్ కృష్ణ, ఉప సర్పంచ్ గుండ న్న,మరియు నాయకులు జమ్మన్న, స్వామి, సామెల్, సుభాష్,లక్ష్మన్న, ఆశన్న, చిన్న రాముడు,రమేష్, సర్వేశ్, భీమన్ గౌడ్, ఏసన్న, రాము,అంజి, సుదర్శన్, అమ రేష్,పూల జమ్మన్న,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

# నేడే కొండగట్టు హనుమాన్ జయంతి

## హనుమాన్ చిన్న జయంతికి అన్ని ఏర్పాట్లు పూర్తి -నేటి నుంచి ఉత్సవాలు ప్రారంభం---వెయ్యి మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు





జగిత్యాల,ఏప్రిల్ 01,(ప్రజాధర్బార్)జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న అలా యంలో నేటి నుండి మూడు రోజుల పాటు జరిగే హను మాన్ చిన్న జయంతి ఉత్సవాలకు కొండగట్టు ముస్తా బయింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈఓ అంజనారెడ్డి మంగళ వారం తెలిపారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు భక్తులకు తాగు నీటి సౌక ర్యం, మరుగుదొడ్ల నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు దిగువ కొండగట్టులో ఏర్పాటు చేసిన స్వాగత తోరణం చేశారు. ఎండ తీవ్రత దృశ్య ఆలయ పరిసరాల్లో చలువ పందిర్లు ఏర్పాటు చేశారు. భక్తుల కోసం స్వామివారి ప్రసాదమైన లడ్డు నాలుగు లక్షల సిద్ధంగా ఉందన్నారు. హనుమాన్ దీక్షాపరులు పెద్ద ఎత్తున కొండగట్టుకు వస్తారు కావున మాల విరమణ కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశామన్నారు. వాహనాల అత్యధికంగా ఉండడంతో కొండగట్టు నుండి జేఎన్టీయూ వరకు పది చోట్ల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. మాల విరమణకు అర్చకులను, తలనీలాలకు కొండగట్టుకు తరలి వస్తున్న దీక్షపరులు అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. లివెయ్యి మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లుమూడు రోజులపాటు జరిగే జయంతి ఉత్సవాల్లో భాగంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు సీఐ నీలం రవి తెలిపారు. ఐదుగురు డిఎస్పీలు, 20 మంది సీఐలు, 80 మంది ఎస్ఐలతో పాటు 1000 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొననున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

## మేళ్లచెరువు మండలంలో ఏప్రిల్ 2 నుండి గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించబడును ఎంపీడీవో అజ్గర్ అలీ



మేళ్లచెరువు ఏప్రిల్ 1 ప్రజా దర్బార్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 ఉదయం 9 గంటల నుండి మేళ్లచెరువు మండలంలోని అన్ని గ్రామల గ్రామపంచాయతీ లలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి అస్గర్ అలీ తెలిపారు. గ్రామప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహానికి అభిషేకాలు



మంగపేట, ఏప్రిల్ 01 (ప్రజాదర్బార్): ములుగు జిల్లా మంగపేట మండలంలోని బోరు నరసాపురం లో వెలిసిన శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ఏప్రిల్ 1 న అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా ఉత్సవమూర్తికి గ్రామస్తులు పలు రకాల అభిషేకాలు ధర్మశాస్త్ర ప్రకారంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకుడు శివరాం ఉత్సవ విగ్రహానికి ఆవు పాలు ఆవు నెయ్యి ఆవు పెరుగు తేనె ఐదు రకాల పండ్ల రసంతో అభిషేకాలు ముందుగా నిర్వహించారు.అనంతరం కుంకుమ, విభూది, చందనం, పసుపు, గంగాజలం, పన్నీరు లతో రెండో రకం అభిషేకాలు చేసి సుందరంగా అలంకరించారు.అర్చన అభిషేకాలను తిలకించిన భక్తులు పులకించిపోయారు. దైవ దర్శనం చేసుకుని టెంకాయలు కొట్టి చెల్లించుకున్నారు.ఆలయ అర్చకుడు శివరాం భక్తులకు దైవదర్శనం గావించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వామి కున్నం వెంకటరెడ్డి స్వామి, లతోపాటు గ్రామస్తులు పుర ప్రముఖు లు గతంలో అయ్యప్ప స్వామి మాల ధరించిన సీనియర్ స్వాములు పాల్గొన్నారు.

## 10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



బెజ్జంకి,ఏప్రిల్ 1(ప్రజాదర్బార్): 10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది.మండలంలోని వడ్లూర్ గ్రామంలోని వంతెన నుండి సమ్మక్క-సారలమ్మ గద్దెల వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ పులి రమేష్ బుధవారం ప్రారంభించారు.రోడ్డు నిర్మాణంతో గ్రామంలో రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ ఏఈ తిరుపతి రెడ్డి,గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యులు,పంచాయతీ కార్యదర్శి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

## సోనాలాలో జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి

బోథ్, ప్రజాదర్బార్, ఏప్రిల్ 01 సోనాలా మండల కేంద్రంలో జొన్న పంటకు సరైన ధరలు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ఈరోజు స్థానిక రైతులు ఆర్ఐ (ఆర్ఐ)కి వినతిపత్రం సమర్పించారు. జొన్న పంట దిగుబడులు మంచి స్థాయిలో మధ్యవర్తుల ఆధీనంలో రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. మండల కేంద్రంలోనే ప్రభుత్వ ఆధ్వర్యంలో జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. దీంతో రైతులకు కనీస మద్దతు ధర (ఎమ్ ఎస్పీ ) లభించడమే కాకుండా, రవాణా ఖర్చులు తగ్గి నేరుగా లాభం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొని తమ సమస్యలను అధికారికి వివరించారు. రైతుల సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఆర్ఐ హామీ ఇచ్చినట్లు తెలిపారు.



## గ్రామ, వార్డు సభలను
# విజయవంతం చేయాలి:జిల్లా కలెక్టర్



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1( ప్రజా దర్బార్ ): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన నిర్వహించే గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులకు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దారులు, మండల అభివృద్ధి అధికారులు, పురపాలక సంఘాల కమిషనర్లు, తదితరులతో జిల్లా కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా గ్రామసభల నిర్వహణపై మాట్లాడారు. షెడ్యూల్ ప్రకారం గ్రామ, వార్డ్ సభలను ఉదయం 9 గంటలకే ప్రారంభించాలని, సభలకు వచ్చే ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సభల్లో సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొనేలా చూడాలన్నారు. ఇప్పటికే అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన కొత్త పథకాలు, చేపట్టిన ఆయా అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించాలన్నారు. ఆయా పథకాల వారీగా లబ్ధిదారుల వివరాలను ఇప్పటికే సంబంధిత మండలాలకు పంపించినందున సభల్లో వివరించాలన్నారు. కొంతమంది లబ్ధిదారులతో సభల్లో మాట్లాడించాలని, ఆయా పథకాలపై వారి అభిప్రా యాలను తీసుకోవాలన్నారు. బాల్య వివాహాలు వంటి సామాజిక సమస్యలపై కూడా చర్చించాలన్నారు. సభల్లో ప్రజలు ఏమైనా సమస్యలు తెలియజేస్తే వాటిని నోట్ చేసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.వేసవిలో త్రాగునీటి సమస్యల నివారణకు చర్యలువేసవిలో జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్యలు ఉత్పన్నం అవ్వకుండా సంబం ధిత అధికారులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో వృద్ధులు, చిన్నారులు ఇబ్బంది పడకుండా సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సలహాలు, సూచనలు తెలియజేయాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని, వడదెబ్బ బారిన పడిన వారికి అవసరమైన వైద్య సహాయం చేయాలన్నారు. దాతల సహకారంతో చేయాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీలలో, పురపాలక సంఘాల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ కార్మికులు పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ చేసుకునేలా సంబంధిత అధికారులు ప్రోత్సహించాలన్నారు. 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైల్స్ క్లియరెన్స్, పరిశుభ్రత కార్యక్రమాల గురించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినందున అమలు చేయాలన్నారు. సంబంధిత మండలాల అధికారులు తమ పరిధిలోని గురుకుల విద్యాలయాలు, వసతి గృహాలను తరచు సందర్శిం చాలని అక్కడి కార్యకలాపాలపై పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. జనాభా గణనకు సంబంధించి ఇప్పటికే జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ విధి విధానాల ప్రకారం సంబంధిత సిబ్బంది ముందుకెళ్లాలన్నారు. ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో సంబంధిత అధికారులు ఎల్లవేళలా ముందుండాలని, జిల్లా అధికార యంత్రాం గం తరపున తామువ సమస్య వచ్చిన పరిష్కరించేందుకు సహకరిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీకాంత్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీనివాస రావు హెచ్చరిక,

అయిజ ఏప్రిల్ 01 ( ప్రజా దర్బార్): ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌ల నేపథ్యంలో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అయిజ పట్టణ ఎస్సై శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు, శ్రమించకుండా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో యువత బెట్టింగ్ యాప్‌లకు ఆకర్షితులవుతున్నారని, ఇది వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గేమింగ్ చట్టం ప్రకారం బెట్టింగ్ నిర్వహించినా, ప్రోత్సహించినా లేదా పాల్గొన్నా గేమింగ్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో ఇప్పటికే ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై, ముఖ్యంగా వారి స్మార్ట్‌ఫోన్ వినియోగం మరియు వాడుతున్న యాప్‌లపై ప్రత్యేక దృష్టి



సారించాలని కోరారు.ఎక్కడైనా బెట్టింగ్ జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలపాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై శ్రీనివాస రావు పేర్కొన్నారు.

## బయో గ్యాస్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి




నాచారం, ఏప్రిల్ 1(ప్రజాదర్బార్) నాచారం ఇండస్ట్రీలోని ప్రముఖ కంపెనీ వోయిత్ టర్బో ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ వారు ఐదు లక్షల రూపాయల జూ= ( కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ) నిధులతో మల్లాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో బయోగ్యాస్ ప్లాంటును, ఆర్వో ప్లాంటును ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు.ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం వల్ల మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన వంట గ్యాస్ ఖర్చు తగ్గుతుందని మరియు విద్యార్థులకు పునరుత్పాదక ఇంధనంపై అవగాహన కలుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఐదు లక్షలతో గ్యాస్ ప్లాంట్, ఆర్వో వాటర్ ప్లాంట్, లైబ్రరీలో అల్మారాలు, కుర్చీలు అందించిన వోయిత్ టర్బో కంపెనీ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీలత, ఇతర అధ్యాపకులు, వోయిత్ టర్బో కంపెనీ ప్రతినిధులు ఈశ్వర్ ప్రసాద్ వైస్ ప్రెసిడెంట్, మోహనరెడ్డి జనరల్ మేనేజర్, రాజశేఖర రెడ్డి జనరల్ మేనేజర్, ఇంద్రజ మహేష్. నరసింగ రావు తదితరులు మరియు స్థానిక నాయకులు తండా వాసుగుడ్, ఫైళ్ల ప్రవీణ్ కుమార్, ధర్మారెడ్డి, కాసం రాజిరెడ్డి దుల్మిట్టా దయాకర్ రెడ్డి, మెండ రఘువరన్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు భూహక్కు
# పత్రాలకు జారీకి చర్యలు: గండ్ర

భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఏప్రిల్1. భూపాలపల్లి నియోజకవర్గంలో ఏళ్ల తరబడి ప్రభుత్వ భూములను సాగు చేస్తున్న రైతులను నిర్ధారణ చేసి గుర్తించి భూ హక్కు పత్రాలు జారీ చేయుటకు చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో భూపాలపల్లి డివిజన్ పరిధిలోని రెవెన్యూ మరియు అటవీ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఏళ్ల తరబడి సాగు చేస్తున్న భూములకు హక్కు పత్రాలు జారిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలాల వారిగా ప్రభుత్వ భూముల్లో సాగులో ఉన్న రైతులు, భూ సమస్యల వివరాలను తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మారావుపేట గ్రామంలోని రైతులు దీర్ఘకాలంగా సాగు చేస్తున్న భూమిలో సింగరేణి గనులు ఏర్పాటుతో కొందరు రైతులు భూములు కోల్పోయారని వారికి పరిహారం అందించాలని సూచించారు. గనులు ఏర్పాటు తదుపరి మిగిలిన భూములను సాగు చేస్తున్న రైతులకు భూ హక్కు పత్రాలు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే సింగరేణి గనులు, జెన్కో పరిశ్రమ ఏర్పాటుతో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించాల్సి ఉందని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ భూముల్లో ఏళ్ల తరబడి సాగుచేస్తూ జీవనం సాగిస్తున్న రైతులకు గ్రామ సభలు నిర్వహించడం ద్వారా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి హక్కు పత్రాలు ఇవ్వాలని తెలిపారు. కోర్టు వివాదాల్లో లేని భూములు జోలికి వెళ్లకుండా ఇతర భూములకు హక్కు పత్రాలు



జారీ చేయాలని సూచించారు. దాదాపు 70 సంవత్సరాలుగా సాగులో ఉన్న రైతులకు కోర్టు కేసులు లేని పక్షంలో గ్రామ సభల ద్వారా భూ హక్కు పత్రాలు జారీ చేయాలని తెలిపారు. భూ హక్కు పత్రాలు లేకపోవడం వల్ల రైతులు రైతు భరోసా, రైతు భీమా వంటి ప్రయోజనాలను పొందలేకపోతున్నారని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కోర్టు వివాదాలు లేని భూములను లైసెన్స్ సర్వేయర్ల ద్వారా సర్వే నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి, ఆర్డిఓ హరికృష్ణ, భూపాలపల్లి డివిజన్ పరిధిలోని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలను విజయవంతం చేయాలి



మంగపేట, ఏప్రిల్ 01 (ప్రజాదర్బార్): రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమము 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 2 ఏప్రిల్ 2026 న గ్రామసభలు నిర్వహించుటకు ప్రభుత్వ పథకాలపై గ్రామస్థాయి అభివృద్ధి కార్యక్రమాలలో వివిధ శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని మంగపేట తహసిల్దార్ తోట రవీందర్ కోరారు. బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఎంపీడీవో భద్రుతో కలిసి విలేకరులతో మాట్లాడారు.పరిష్కారాలపై సమావేశము ఏర్పాటు చేయుటకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఏప్రిల్ 2 న జరుపుటకు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు సంబంధిత శాఖల అధికారులు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు స్వయం సహాయక సంఘాలు స్వచ్ఛంద సంస్థలు గ్రామ పెద్దలు పథకాల లబ్ధిదారులు ముఖ్యమైన వ్యక్తులు ప్రజా ప్రతినిధులు ఈ సమావేశమునకు హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వివిధ శాఖల ఉద్యోగులు అధికారులు పాల్గొన్నారు.

## 6 వార్డు ప్రజలకు కౌన్సిలర్ ఇచ్చిన ఎన్నికల హామీని వెంటనే నిలబెట్టుకోవాలి.



తొర్రూరు ఏప్రిల్ 01 (ప్రజాదర్బార్): ఇటీవల జరిగిన పులిసిపల్ ఎన్నికలలో 6వ వార్డు అంబేద్కర్ నగర్ మహిళలకు గెలిచిన 15 రోజుల్లోనే వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని చెప్పిన కౌన్సిలర్ మాటలను తక్షణమే వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి మాట మీద నిలబడాలని సామాజిక కార్యకర్త, ఆరవ వార్డు నివాసి మంగళపల్లి నాగరాజు పత్రికాముఖంగా కోరారు. బుధవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో నిర్వహించిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ గెలిచిన 15 రోజుల్లోనే అంబేద్కర్ నగర్ మహిళల కోసం తన సొంత ఖర్చులతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి నెల రోజులు దాటుతున్నప్పటికీ వాటర్ ప్లాంట్ పూసే ఎత్తకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా ఆరవ వార్డు ప్రజలకు ఇచ్చిన వాటర్ ప్లాంట్ హామీని వెంటనే ఏర్పాటు చేసి మాట మీద నిలబడాలని అన్నారు.

## బదిలీ పై వెళ్తున్న వైద్యులకు ఘనంగా సన్మానం

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 01 (ప్రజాదర్బార్ )అన్నపురెడ్డిపల్లి మండల వైద్యులు ప్రియాంక,,తన్మయిని ఎర్రగంట ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో పని చేస్తు బదిలీ పై వెళ్తున్నటువంటి విరి ఇద్దరిని సిబ్బంది తో కలిసి పాత్రికేయులు టీ డబ్ల్యూ జె ఎఫ్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనశీగాసన్మనించారు. మండల కేంద్రంలో 9 సంవత్సరాలుగ విధులు నిర్వహించి మండల ప్రజలకు ఎలాంటి రోగాలు వచ్చిన చాలా మంచి వైద్యం నిర్వహించి అందరి మన్ననలు పొందారు.. అనంతరం పలువురు మాట్లాడుతూ... ఇద్దరు వైద్యులు వెళ్లిపోవటానికి. మేడంస్ గురించి చెప్పాలంటే చాలా రోజులు పడుతుంది ఎక్కడో మారుమూల గ్రామంలో ఉన్న చిన్న గ్రామానికి కాల నడకతో కూడా వెళ్లి అక్కడ ఉచిత వైద్య శిబిరం కూడా ఏర్పాటు చేశారు అందర్నీ ఆనందపరిచి రోగులని దగ్గరుండి వైద్యం నిర్వహించారు అలాంటి వైద్యరాలు డాక్టర్ ప్రియాంక అలాంటి డాక్టర్ ని సేవలుమరవలేము అనిఅన్నారు. వైద్యురాలు డాక్టర్ ప్రియాంక కి పీజీ వచ్చినందుకు కంగ్రాజులేషన్స్ చెప్పరు. మన కుటుంబ సభ్యులాగా ఉండేవారు మన ఇంట్లో కార్యక్రమాలు కూడా పిలవంగానే ఒక తల్లి లాగానే వచ్చే వారు అని కోనియడారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ని కలసిన వెల్దండ కాంగ్రెస్ నాయకులు

వెల్దండ: ఏప్రిల్ 1 ( ప్రజాదర్బార్ )గ్రామ పంచాయితీ అభి వృద్ధి పై బుధవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే స్వగృహంలో,వెల్దండ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్,మాజీ సర్పంచి యెన్నం భూప తి రెడ్డి లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని మర్యాదపూర్వంగా కలిశారు.అనంతరం వెల్దండగ్రామానికి సంబందించిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే తో చర్చించారు.ఎమ్మెల్యే సానుకూ లంగా స్పందించారని వారు తెలిపారు.ఈ కార్య క్రమంలో వార్డు సభ్యులు పసునోజు వాణి పురు షోత్తమాచారి,ముదికొండ కవిత రమేష్,గుద్దటి కిష్టయ్య,మనిగుండ్ల వెంకటేష్,మారేపల్లి మంజు ల శ్రీనివాస్,నాయకులు కొయ్యల పుల్లయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భరత్ గౌ డ్,బొక్కల శ్రీనివాస్, రేవల్లి దర్గయ్య, రేవల్లి రాజు,కూన వెంకటయ్య,జంగిలి ఆనంద్ రాజ్ తదితరులు పాల్గొన్నారు



# జడ్చర్ల బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవం



మహబూబ్ నగర్ ప్రతినిధి ప్రజా ధర్బార్ ఏప్రిల్ 01: జడ్చర్ల,ప్రజాదర్బార్,ఏప్రిల్ 01 బుధవారం: జడ్చర్ల అడ్వకేట్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. బుధవారం నిర్వహించిన ప్రక్రియలో ఎన్నికల అధికారి మహేశ్వర్ రెడ్డి నూతన కార్యవర్గ వివరాలను అధికారకంగా ప్రకటించారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా బి. యాదిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శిగా సల్ల రాములు, కోశాధికారిగా పాండుకుమార్ ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రటరీగా లక్ష్మీ నారాయణ, గ్రంథాలయ కార్యదర్శిగా సాహితీ రెడ్డి, క్రీడా-సాంస్కృతిక కార్యదర్శిగా హాజీ రవుఫ్ బాధ్యతలు చేపట్టనున్నారు. కార్యవర్గ సభ్యులుగా విజయలక్ష్మి, శేషమ్మ, తిరుపతయ్య ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జడ్చర్ల కోర్టు ప్రాంగణంలో బుధవారం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించింది. అనంతరం పలువురు న్యాయవాదులు పూలమాలలు, శాలువాలతో నూతన కమిటీని సత్కరించారు. నూతన అధ్యక్షుడు బి. యాదిరెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. న్యాయవాదులకు అవసరమైన సౌకర్యాల కల్పనతో పాటు, అందరి సహకారంతో నూతన కోర్టు భవన నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు భగవంతు రెడ్డి, డి. తిరుపతి, టి. శ్రీనివాస్ గౌడ్, మాలిక్ షాకీర్, భాస్కర్ రెడ్డి, విశ్వేశ్వర్, జంగయ్య, ఇష్తాకారుద్దీన్, రమేష్, మురళీకృష్ణ రావు, ప్రశాంత్ కుమార్, నరసింహారెడ్డి, అశోక్ పురుషోత్తం రావు, రాపోతుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళల ఇంటి ప్రహరీ గోడ బాత్రూంలను కూల్చిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి



తొర్రూరు ఏప్రిల్ 01 (ప్రజాదర్బార్): తొర్రూరు మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డులో దళిత మహిళలు నివాసం ఉంటున్న ఇంటి ప్రహరీ గోడ బాత్రూంలను మున్సిపాలిటీ అనుమతులు లేకుండా ఇచ్చిన ఇద్దరు వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని బాధిత మహిళలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పంచకల్పన డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ కు ప్రహరీ గోడ బాత్రూంను కూల్చిన విషయంపై తొమ్మిదవ వార్డు మహిళలతో కలిసి పంజ కల్పన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీకి చెందిన ఓ కౌన్సిలర్ కుమారుడు, మరియు మరొక కౌన్సిలర్ భర్త అయినా ఇద్దరు వ్యక్తులు దళిత మహిళలు నివాసం ఉంటున్న ఇంటి ప్రహరీ గోడ మరియు బాత్ రూమ్ లను మున్సిపాలిటీ అనుమతి లేకుండా, అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కూలగొట్టిన వ్యక్తులపై చర్య తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. వెంటనే నష్టపోయిన బాధితులకు న్యాయం చేయాలని అన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మహిళ నాయకులు కందిమళ్ళ అనిత, సిరికొండ భవాని, గండి మంజుల తదితరులు ఉన్నారు.

# నూతనంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కో లను అమలు చేయొద్దు

## ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్




నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ ఒకటి (ప్రజా దర్బార్) నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోకేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకు వచ్చినటువంటి నాలుగు లేబర్ కోడ్లను ఏప్రిల్ ఒకటి నుండి అమలు పరుస్తున్న ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నేడు నిరసన తెలపడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్ పాల్గొని మాట్లాడుతూబ్రిటిష్ వారు రాకముందు బ్రిటిష్ వారి హాయంలో కార్మికులకు ఎలాంటి పనిగంటలను నిర్ణయించకుండా 14మరియు 16 గంటలు పని చేయించుకుంటున్న సందర్భంలో భారతదేశ కార్మికులు పోరాడి ఎనిమిది గంటల పని దినాన్ని భారతదేశంలో అమలు అయ్యేలా చేసుకొని. బ్రిటిష్ హాయంలో కార్మిక సంఘాల పోరాటం వల్ల సాధించుకోవడం జరిగింది. భారతదేశం లో ఉన్నటువంటి కోట్లాదిమంది కార్మికులకు ఉపయోగం జరిగేదనీ కానీ నేడు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నూతన నాలుగు లేబర్ కోడ్ల వల్ల పని గంటలను 8 నుండి 12 గంటల వరకు పెంచారని, ఉద్యోగుల భద్రతను గాలికి వదిలేశారని, జీతాల పెంపు కోసం చర్చించే విధంగా లేకుండాచేసిఉద్యోగులుయాజమాన్యాలదయాదాక్షినాలతో పనిచేసే విధంగా నూతన లేబర్ కోడ్ లు ఉన్నాయని కాబట్టి వెంటనే నూతన లేబర్ కోడ్లను అమలుపరచకుండా పాత 29 కార్మిక చట్టాలనిఅమలుపరచాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఉద్యోగస్తులు ఈ బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలను తెలుసుకొని రానున్న రోజుల్లో బిజెపికి గట్టి బుద్ధి చెప్పాలని లేకపోతే మన భవిష్యత్తు తరాలు 12 గంటల నుండి 16 గంటల వరకు కూడా చేసే విధంగా చట్టాలు ఈ కేంద్ర ప్రభుత్వం చేసే ప్రమాదం కనిపిస్తుందని ఇది ఒక్కరి సమస్య కాకుండా ప్రతి ఒక్కరికి సమస్యగా భావించి ప్రజలలో ముఖ్యంగా కార్మికులలో బిజెపి చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులను పెద్ద ఎత్తున సమీకరించి జరుగుతున్న అంశాలను వివరించి బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గట్టి పోరాటాలు చేయాలని పోరాటాలు చేయడం వల్ల ప్రజలకున్న బానిస సంకెళ్లు తొలగించబడి అందరూ సమానంగా జీవించే హక్కు కాపాడబడుతుందని కావున ప్రతి ఒక్కరు ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలను ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాంగట్ల వెంకటస్వామి, నాయకులు బండి లక్ష్మీపతి,గొర్ల సత్యం,ఈర్ల హుస్సేన్ కొత్త రామస్వామి,వాడాల బాల పీర్ కే చెన్నయ్య, పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను

# వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 1: బజార్‌హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో ఈ నెల 6వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించనున్న నేపథ్యంలో, ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి ఆయన పిప్రి గ్రామంలో పర్యటించి, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా హెలిప్యాడ్, బహిరంగ సభా స్థలిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం స్థానిక రైతు వేదికలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఆరు నెలల్లో జిల్లాలో జరిగిన కార్యక్రమాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, సీఎం సభకు సుమారు 30 వేల నుండి 50 వేల మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. హెలిప్యాడ్ నుంచి సభా వేదిక వరకు డబుల్ బ్యారికేటింగ్ ఏర్పాటు చేయాలని, ప్రజల రాకపోకలకు సౌకర్యవంతమైన మార్గాలు కల్పించాలని ఆదేశించారు. సభకు వచ్చే ప్రజలకు తాగునీటి సౌకర్యం సభా ప్రాంగణం లోపలే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇబ్బంది కలగకుండా షామియానాలు, నీడ ఏర్పాట్లు చేయాలని, వైద్య ఆరోగ్య శాఖ ఐసీయూ అంబులెన్సులతో పాటు అత్యవసర మందులతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ స్థలాలను ముందుగానే గుర్తించి, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొనే అధికారులందరికీ ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని సూచించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఐ టి డి ఏ పి ఓ యువరాజ్ మర్మాట్, ఆర్ డి ఓ స్రవంతి, డి ఎస్పీ జీవన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి..

## విద్యుత్ సవరణ బిల్లు 2022 ను వెనక్కి తీసుకోవాలి- ఐటీడీఏ ఎదుట కార్మికులతో కలిసి ధర్నా- సిఐటియు జిల్లా అధ్యక్షులు..




ఉట్నూర్, ప్రజాదర్బార్ ఏప్రిల్ 1: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కేంద్ర కార్మిక సంఘాలు సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఉట్నూర్ మండల కేంద్రంలో ×ఐణూ కార్యాలయం ముందర బ్లాక్ డే సందర్భంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందనీ ఆరోపించారు. ఈ నాలుగు లేబర్ కోడ్స్ అమలు అయితే కార్మికులు తమకు అందే హక్కులన్నీ కోల్పోతారనీ, కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈరోజు బ్లాక్ డే సందర్భంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కార్మికులు కోరేటివి గొంతమ్మ కోరికలు కావనీ, కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలనీ,పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం ,ఉద్యోగ భద్రత కలిపించాలనీ, కార్మికుల ఇతర డిమాండ్స్ అన్నిటినీ పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నాలుగు లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు 2022 ను ఉపసంహరించుకోవాలని కార్మికుల హక్కులను ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ నిరసన కార్యక్రమం తెలియజేషామన్నరు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి రత్నమాల, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ముక్త,స్వర్ణలత, మండల నాయకులు పార్వతి,,రేణుక,లక్ష్మి,సురేఖ,పద్మ, కళావతి, జయ, గ్రామపంచాయతీ యూనియన్ ఉట్నూర్ మండల కార్యదర్శి ఆత్రం సుందర్, మండల నాయకులు పుర్కా ప్రభు,భారత్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి అవగాహనతోనే హెచ్ఐవి నిర్మూలన సాధ్యం

## - జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.బి.రవి రాథోడ్-హెచ్ఐవి నివారణపై జిల్లా వైద్యాధికారులతో సమీక్ష.



మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 01 (ప్రజాదర్బార్): హెచ్ఐవి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలంటే హెచ్ఐవి పై పూర్తి అవగాహన ఉంటేనే హెచ్ఐవి నిర్మూలన సాధ్యపడుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ అన్నారు. జిల్లాలో హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ, చికిత్స మరియు అవగాహన కార్యక్రమాల పురోగతిపై బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో హెచ్ఐవి పరీక్షలు, ఏ ఆర్ టి సెంటర్ల సేవలు, గర్భిణీ స్త్రీలకు హెచ్ఐవి స్క్రీనింగ్, మరియు హెచ్ఐవి వ్యాప్తిని నివారించడానికి తీసుకుంటున్న చర్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ మాట్లాడుతూ హెచ్ఐవి నివారణలో అవగాహన ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ సురక్షిత జీవన విధానాలను పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తక్షణ చికిత్స అందించాలని అధికారులకు ఆదేశించారు. లింక్ వర్కర్స్, సర్వోదయ స్వచ్ఛంద సంస్థ, కోఆర్డినేటర్స్, సమన్వయంతో పనిచేసి హెచ్ఐవి కేసుల గుర్తింపు, చికిత్సలో శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే, యువతలో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ అర్జున్, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కె ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి.రాజు, నీలిమా శ్వేత,ఆశోక్, సారంగం సిఎస్ఓ, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ , కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# రోగుల ఇబ్బందులకు స్పందించిన చైర్‌పర్సన్ సమతా వెంకట్ రెడ్డి



చేవెళ్ల, మార్చి (ప్రజాదర్బార్): ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి ముందడుగు వేసి సేవలను పునఃప్రారంభించేందుకు చర్యలు చేపట్టారు. రూ.50 వేల వ్యయంతో ఆసుపత్రిలో వైరింగ్, పైపులైన్ మరమ్మతులు చేయించడంతో డయాలసిస్ సేవలు తిరిగి అందుబాటులోకి వచ్చాయి. ఈ సందర్భంగా డయాలసిస్ రోగులు చైర్‌పర్సన్‌ను శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజేంద్రప్రసాద్, చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్,కౌన్సిలర్లు బండారి శైలజా ఆగిరెడ్డి,మద్దెల శ్రీనివాస్,తాళ్లపల్లి నర్సింలు, కృష్ణా నాయక్, మాజీ సర్పంచ్ అరుంధతి సాయిరెడ్డి తదితరులను కూడా రోగులు సన్మానించారు. ప్రజలకు సేవ చేయడం తమ బాధ్యత అని చైర్‌పర్సన్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని చెప్పారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యలను తమ దృష్టికితీసుకురావాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లియకత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక మార్గంలో అయ్యప్ప స్వాములు మాల ధారణ...



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 1: ఆధ్యాత్మిక మార్గంలో అయ్యప్ప స్వాములు మాల ధారణతో భక్తి భావాన్ని పెంపొందిస్తుందని, భగవంతుని చింతనలో ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. బుధవారం చాందా బెల్లూరి అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణపతి హోమం, కోనేరు ఆరట్టు , పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించగా మాజీ మంత్రి జోగు రామన్న కార్యక్రమంలో పాల్గొన్నారు, ఆలయ నిర్వాహకులు జోగు రామన్నకు ఘనంగా స్వాగతించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ..అయ్యప్ప స్వాముల పట్టిన దీక్షలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిగా నిలుస్తున్నాయనీ అన్నారు. యువత అధిక సంఖ్యలో మాలధారణను చేస్తూ భక్తి మార్గంలో పయనించడం అభినందనీయమన్నారు. భక్తి మార్గాన్ని పెంపొందిస్తూ గత కెసిఆర్ ప్రభుత్వంలో లోక కళ్యానార్థం ఎన్నో యాగాలు సైతం నిర్వహించి, ప్రభుత్వ నిధులతో ఆలయాలను నిర్మించడమే కాకుండా,ఆధ్యాత్మికంతో పాటు ఐక్యత భావం నెలకొలేలా కేసీఆర్ కృషి చేశారని జోగు రామన్న అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లురి అయ్యప్ప ఆలయ అధ్యక్షుడు చందా గణేష్ గురుస్వామి, ప్రధాన కార్యదర్శి తిప్పర్తి సత్యం గురుస్వామి, కోశాధికారి గౌరు లక్ష్మణ్ గురుస్వామి, ఉపాధ్యక్షులు ఏనుగు రాకేష్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి నర్సింగ్ రావు, దారట్ల జీవన్ గురుస్వామి, భూశెట్టి మహేందర్ గురు స్వామి, కల మరుగుల సంతోష్, రొడ్డ గోపి,నేను వెంకట్ రెడ్డి, ఏడు గంగారెడ్డి, శివ, దర్శనాల అశోక్ స్వామి, అంగిలి శ్రీనివాస్, టింగం నరేష్, అక్షయ్ కుమార్ పాల్గొన్నారు

# విద్యార్థులందరికీ ప్రతి సబ్జెక్టు పైన పూర్తి పట్టును సాధించేలా విద్యాబోధన చేయాలి : జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ

చౌడాపూర్,ఏప్రిల్ 01(ప్రజాదర్బార్/కుల్కచర్ల) పదవ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం చౌడాపూర్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ ఆకస్మికంగా పర్యటించి ఫర్టిలైజర్ దుకాణం, గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యవసర సరకుల అమ్మక కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్ర సందర్శనతోపాటు వివిధ నిర్మాణ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న భౌతిక శాస్త్రం (ఫిజిక్స్) ప్రత్యేక తరగతిలో ఉపాధ్యాయుల బోధన విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థులందరికీ ప్రతి సబ్జెక్టు పైన పూర్తి పట్టును సాధించేలా విద్యాబోధన చేయాలన్నారు. ముఖ్యమైన ప్రశ్నలకు తర్ఫీదు ఇస్తూనే, గత సంవత్సరం వచ్చిన ప్రశ్నాపత్రాలకు సమాధానాలు విద్యార్థుల ద్వారా రాబట్టే విధంగా విద్యాబోధన చేయాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే జాతీయ ఉపాధి హామీ కింద మంజూరైన కిచెన్ షెడ్, బాత్ రూమ్ లను వెంటనే నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి మధ్యాహ్న భోజనానికి సంబంధించిన వంటలను పరిశీలించి, మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని టీచర్ కు సూచించారు. గర్భిణి, బాలింతల వివరాలపై ఆరా తీస్తూ బాలామృతం అందరికీ ఇవ్వాలని సూచిస్తూ స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సామ్ మామ్ పిల్లలను ఎప్పటికప్పుడు



పర్యవేక్షిస్తూ పౌష్టిక ఆహారాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడీకి కలెక్టర్ సూచించారు. ఇళ్ల నిర్మాణాల్లో ఏమైనా సాంకేతిక సమస్యల ఉంటే సరిచేసి లబ్ధిదారులకు సహకరించాలని కలెక్టర్ తెలిపారు.ముందుగా ఫర్టిలైజర్, రేషన్ డీలర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసి డీలర్ల వద్ద ఉన్న స్టాక్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. డీలర్ల వద్ద ఎరువులు పూర్తిగా అయిపోక ముందే ముందస్తుగా ఇండెంట్ పెట్టి యూరియాను తెప్పించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి రేణుకా దేవి, జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో సోమలింగం, ఎంఇఓ రామచందర్, సర్పంచ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

# నేడే చిన్న హనుమాన్ జయంతి

## - హనుమాన్ జయంతికి కొండగట్టు లో అన్ని ఏర్పాట్లు పూర్తి- వెయ్యి మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు మూడు రోజుల పాటు హనుమాన్ జయంతి

జగిత్యాల,ఏప్రిల్ 01,(ప్రజాదర్బార్) జగిత్యాల జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన కొండగట్టు అంజన్న అలయంలో మార్చ్ 31 నుండి ఏప్రిల్ 02 వరకు మూడు రోజుల పాటు జరిగే హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలకు కొండగట్టు ముస్తాబయింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈఓ అంజనారెడ్డి తెలిపారు. కోరిన కోరికలు తీర్చే దేవుడు కొండగట్టు అంజన్న దర్శనానికి తెలంగాణ రాష్ట్రములోని ప్రజలే కాకుండా వివిధ రాష్ట్రాల ప్రజలు అంజన్న స్వామి 41 రోజుల దీక్ష తీసుకొని పాదయాత్రగా, వాహనాల్లో భక్తులు విచ్చేసి స్వామివారి ని దర్శించుకొని మాల విరమణ చేస్తుంటారు దీక్ష స్వాములకు మాల విరమణకు ప్రత్యేకమైన దీక్ష విరమణ శుభరాన్ని కలిపించారు విచ్చేసినటు వంటి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వుండటానికి అన్ని సౌకర్యాలు కలిపించారు చిన్న జయంతి సందర్భంగా స్వామివారి ని దర్శించుకోవడానికి సుమారుగా లక్షకు పైగా భక్తులు వస్తుంటారు అని అంచనా ఈ చిన్న జయంతి సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు భక్తులకు తాగు నీటి సౌక ర్యం, మరుగుదొడ్ల నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లుచేశారు అలాగే దిగువ కొండగట్టులో స్వాగత తోరణం ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రత దృశ్య ఆలయ పరిసరాల్లో చలువ పందిర్లు ఏర్పాటు చేశారు. భక్తుల కోసం స్వామివారి ప్రసాదమైన లడ్డు నాలుగు లక్షల సిద్ధంగా ఉందన్నారు. హనుమాన్ దీక్షాపరులు పెద్ద ఎత్తున కొండగట్టుకు



వస్తారు కావున మాల విరమణ కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశామన్నారు. వాహనాల అత్యధికంగా ఉండడంతో కొండగట్టు నుండి జేఎన్టీయూ వరకు పది చోట్ల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. మాల విరమణకు అర్చకులను, తలనీలాలకు కొండగట్టుకు తరలి వస్తున్న దీక్షపరులు అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. వెయ్యి మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు మూడు రోజులపాటు జరిగే జయంతి ఉత్సవాల్లో భాగంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు సీఐ నీలం రవి తెలిపారు. ఐదుగురు డిఎస్పీలు, 20 మంది సీఐలు, 80 మంది ఎస్ఐలతో పాటు 1000 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొననున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

# అనంతారం మోడల్ స్కూల్లో బాలల చట్టాలపై అవగాహన కార్యక్రమం

ప్రజా దర్బార్ /తిరుమలగిరి ఏప్రిల్ 1 సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల పరిధిలోని అనంతారం లో గల తెలంగాణ మోడల్ స్కూల్లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సూర్యాపేట జిల్లా వారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు విద్యార్థులకు బాలల చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ శోభారాణి మాట్లాడుతూ విద్యార్థులకు బాలల హక్కులు, బాలలపై జరుగుతున్న నేరాలు, వాటి నివారణకు ఉన్న చట్టాలు గురించి వివరించారు. ప్రతి విద్యార్థి సురక్షితంగా మరియు గౌరవంగా జీవించే హక్కు కలిగి ఉంటారని తెలిపారు. బాలలపై జరిగే వేధింపులు,బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలు ఒంటి సమస్యలు చట్టపరంగా నేరాలని చెప్పారు. ముఖ్యంగా ఫోక్సో చట్టం గురించి వివరించి బాలలపై లైంగిక దాడులు జరిగితే వెంటనే ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. అలాగే ఇంటర్నెట్ ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్తలు పాటించాలని సోషల్ మీడియా ద్వారా



అపరిచితులతో మాట్లాడకూడదని విద్యార్థులకు తెలియజేశారు సందేహాస్పద పరిస్థితులు ఎదురైతే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు కాల్ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో బాలల హక్కుల పై అవగాహన పెరిగి తమను తాము రక్షించుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఢ జూనియర్ కళాశాల సిబ్బంది మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు కొండంత భరోసా

## వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి

కుల్కచర్ల, ఏప్రిల్ 01(ప్రజా దర్బార్) ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని,వారి కష్టసుఖాలలో అండగా నిలుస్తున్నదని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి, కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు అన్నారు.బుధవారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల కేంద్రంలో పలు గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేక అనారోగ్యాల బారిన పడుతున్న పేదలకు సీఎం సహాయ నిధి కార్పొరేట్ వైద్యంతో స్వస్థత పొందేందుకు ఎంతగానో దోహదపడుతున్నదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటిసి సిహెచ్ ఆనందం, మాజీ సర్పంచ్



జోగు వెంకటయ్య గౌడ్,జిల్లా యువ నాయకుడు కుమ్మరి స్వామి,వార్డు సభ్యుడు మోత్కూర్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీఎం సహాయనిధి లబ్ధిదారులు పాల్గొన్నారు

# వరిలో తెగుళ్ల బెడద

## నివారణ చర్యలు తీసుకోవాలంటున్న వ్యవసాయశాఖ అధికారులు.



కొత్తూరు,ఎప్రిల్ 01 (ప్రజా దర్బార్): వరిపైర్లన్నీ పాలుపోసుకునే దశలో ఉన్నాయి. వరి కంకులన్నీ ధాన్యపు గింజలుగా మారే తరుణంలో పలు చోట్ల పంటలకు చీడ పీడలు, తెగుళ్లు సోకాయి. ఈ నేపథ్యంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకుని పంట నష్టపోకుండా చూసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం వరి పొలాల్లో మొగి పురుగు, కంకినల్లి ఉధృతి కొనసాగుతోంది. మరికొద్ది రోజుల్లో మెడ విరుపు, దోమపోటు కూడా సోకే అవకాశం లేకపోలేదు. ఈ నేపథ్యంలో రైతుల కోసం పలు సూచనలు చేశారు వ్యయసాయ శాఖ అధికారులు. బివరి పైరులు రైతులు కంకినల్లి లక్షణాలను గుర్తించవచ్చు. వరి ఆకుల తొడిమ మీద గోధుమ రంగు గీతలు కనిపిస్తాయి. ఆకు తొడిమ తెరిస్తే చిన్న, తెల్లటి నల్లి లాంటి పురుగులు కనిపిస్తాయి. నల్లి ఆశించిన కంకిలో గింజలు నల్లబడిపోయి తాలుగా మారుతాయి. వరిలో కంకి ఏర్పడే ప్రస్తుత దశలోనే లీటర్ నీటికి స్పైరోమెసిఫెన్ 1 మిలీ లీటర్ మందును కలిపి పిచికారి చేయాలి. లేదా డయాఫెన్ ధయూరన్ 50 ఒక గ్రాము పొడి మందు లీటరు నీటికి కలిపి పిచికారి చేసి కంకినల్లిని నివారించవచ్చని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. మరిన్ని సూచనలకు వ్యవసాయ అధికారిని కలిసి నివారణ చర్యలు చేపట్టవచ్చు. బివరి ఆకుల మీద మొగి పురుగు గుడ్లు పెడుతుంది. గుడ్డు కాస్త 15 రోజుల్లో సన్నని బియ్యం మాదిరిగా పురుగుగా మారుతుంది. వరికాండం మొదట్లో మొగిపురుగు చొరబడి అందులోని గుజ్జును తింటుంది. కాండం నుంచి వరి కంకికి పత్రహరితం సరఫరా కాక వరికంకి తెల్లబడిపోయి తాలుగా మారుతుంది. 30 శాతం నుంచి 40 శాతం వరకు పంట నష్టం జరుగుతుంది. మొగి పురుగు నివారణకు కాంటాఫ్ హైడ్రో క్లోరైడ్ 50సి మందును ఎకరానికి 300 గ్రాముల చొప్పున పిచికారి చేసుకోవాలి. దీంతోపాటు వేపనూనెను కలిపి పిచికారి చేస్తే మంచి ఫలితం ఉంటుంది. బివరి కంకి పాలుపోసుకునే దశలో కంకి వెన్ను దగ్గర నల్లని శిలీంధ్రం ఏర్పడి పత్ర హరితాన్ని వరి గొలుసుకు సరఫరా కాకుండా నిలిచిపోతుంది. తద్వారా వరి గొలుసు విరిగిపోయి తాలుగా మారుతుంది. పంట నష్టం భారీగా జరుగుతుంది. మెడ విరుపు నివారణకు కాసుగామైసిన్ మందును ఎకరానికి 400 మిల్లీ లీటర్ల చొప్పున పిచికారి చేసుకోవాలి. వరి కాండం మొదట్లో గోధుమ, తెలుపు రంగులో ఉండే రసం పీల్చే పురుగులు ఉంటే దోమపోటుగా గుర్తించవచ్చు. దీనిని రైతులు వెంటనే గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దోమపోటు సోకిన పొలం నుంచి కాలువల ద్వారా నీటిని తీసివేయాలి. పొలాన్ని వీలైనంత ఆరబెట్టాలి. దోమపోటు సోకిన తర్వాత వరికాండం నుంచి గొలుసుకు పత్ర హరితం సరఫరా కాక ధాన్యపు గింజలు తాలుగా మారుతాయి. పురుగులు వరికాండం వద్ద రసం పీల్చిన తర్వాత వరికంకులు ఎండిపోతాయి. వీటి నివారణకు పైమెట్రోజిన్ 50 శాతం మందు ఎకరానికి 120 గ్రాముల చొప్పున ఉదయం లేదా సాయంత్రం పిచికారి చేసుకోవాలి. సరైన సమయంలో రైతులు ఈ తెగుళ్లను గుర్తించి పంట నష్టపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించాలి.

# ఆమనగల్ మున్సిపాలిటీని టెండర్ను కైవసం చేసుకున్న, జెనిగల గిరి యాదవ్



ఆమనగల్ ప్రతినిధి ఏప్రిల్ 1 ప్రజా దర్బారఆమనగల్ మున్సిపాలిటీలోని వేలాన్ని టెండర్ 18 మంది పాల్గొనగా ముఖ్యంగా సర్కారు వారి పాట 1985,000. సర్కారు పాటపడగా ఒగ్గు మహేష్ 19 లక్షల 86000 వేలం పాట పాడగా అదనంగా 19 లక్షల 87 వేల రూపాయలు టెండర్ ఖరారు గిరి యాదవ్ కు కైవసం చేయడం జరిగినది 2026 నుండి మార్చ్ 2002 వరకు యొక్క టెండర్ కొనసాగించడం జరుగుతుందని సదర్ మున్సిపాలిటీ నియమ నిబంధనల పైన అగ్రిమెంట్ చేసుకుని మున్సిపాలిటీ ఆదాయ వనరుల కొరకే టెండర్ వేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషన్ రవీందర్ నాయక్ తెలిపారు అదేంగా మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ ఆదాయ వనరులు మున్సిపల్ అభివృద్ధి అభివృద్ధి కొరకే చికెన్ సెంటర్లు కూడా వేయడం జరిగిందని వ్యర్థ వస్తువులను టెండర్ వేయడం జరిగినదని వారు తెలిపారు చికెన్ టెండర్ వాయిదా వేయడం జరిగినది కార్యక్రమంలో కౌన్సిల్లో నాగిళ్ల జగన్ ముక్తాల వెంకటయ్య ఎర్రోళ్ల మహేష్ కౌన్సిలర్లు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూములపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలి..! ఇష్టానుసారంగా అనుమతులు ఇస్తున్న మున్సిపల్ శాఖ అధికారులు.

## కవ్వ వేణుగోపాల్ రెడ్డి,భారతీయ కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జ్.

హుస్నాబాద్ ఏప్రిల్ 01 ప్రజా దర్బార్ హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో మున్సిపల్ కమిషనర్ కు , అధికారులకు తెలవకుండా పోతుందని ఇష్టానుసారంగా ప్రభుత్వ భూముల యందు అనుమతులు ఇస్తున్నారని భారతీయ కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి ఆరోపించారు.హుస్నాబాద్ పట్టణంలోని బురుజు మరియు బంజరు దొడ్డి స్థలాన్ని కాపాడాలని, రెండు మూడు సర్వే నంబర్ల యందు భూమిలేని వారికి ఎలా పర్మిషన్లు ఇచ్చారని కమిషనర్, టిపిఎస్ పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామ కంఠంలో సర్వే నంబర్లు లేకున్నా రిజిస్ట్రేషన్ చేస్తున్న పర్మిషన్ ఎలా ఇచ్చారని తెలియజేయాలని కోరారు. పాలకవర్గం, మున్సిపల్ అధికారులు చిత్తశుద్ధితో బురుజు స్థలాన్ని దాని చుట్టూ ప్రక్క ఉన్న ప్రభుత్వ స్థలాలను కాపాడాలని, పురాతనమైన కట్టడం బురుజును వైభవం వచ్చే విధంగా దాని చుట్టు ప్రక్కన ఉన్నటువంటి ప్రభుత్వ భూమి యందు గార్డెను నిర్మించేందుకు పాలకవర్గం నిధులు కేటాయించి పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు బురుజు మరియు గతంలో రైతు బజారు భూమి మరియు పంచాయతీ దొడ్డి భూమి ఎంత భూమి ఉందో సర్వేయర్ ద్వారా కొలిపిచ్చి పురపాలక



సంఘం స్వాధీనం చేసుకోవాలని కోరారు నూతన పాలకవర్గం వచ్చి ఒక సంఘ భవనానికి హద్దులు పాతితే దాని ప్రక్కనే కొంతమంది భూకబ్జాదారుల కన్నులు పడి బురుజుచుట్టూ స్థలం లేకుండా అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని, హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములు తెలియని పరిస్థితి అలాగే రెవెన్యూ శాఖ ద్వారా కూడా ఇప్పటివరకు ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో తెలుసుకోకపోవడం చాలా బాధాకరమైన విషయమని, ఇప్పటికైనా కమిషనర్, టిపిఎస్ రెవెన్యూ శాఖ ద్వారా పూర్తి ప్రభుత్వ స్థలాలు రికార్డు తెప్పించుకోవాలని దాని ద్వారానే పర్మిషన్ ఇవ్వాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు

# అకాల వర్షంతో నేలకొరిగిన మొక్కజొన్న

కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్ 01(ప్రజాదర్బార్):అకాల వర్షాల వల్ల దెబ్బతిని నేలకొరిగిన మొక్కజొన్న పంటలను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్థానిక బిఆర్ఎస్ నాయకులు,రైతులతో కలిసి బుధవారం పరిశీలించారు.మండలంలోని మల్యాల (జగ్గయపల్లి) గ్రామాల్లో ఇటీవల ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షాల వల్ల దెబ్బతిని నేలకొరిగాయి.మొక్కజొన్న పంటలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 40 వేల చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం సహాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేసారు.ఆరుకాలం చెమటోడ్చి పండించిన పంట నెలకొరగడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని,వారిని ప్రభుత్వం ఆదుకొని అండగా నిలవాలని కోరారు..మాజీ ఎమ్మెల్యే వెంటా మల్యాల గ్రామ సర్పంచ్ భూస సదాశివారెడ్డి,మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్,మాజీ జడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష–అనీల్,ఉప సర్పంచ్ లోనే సదయ్య,మాజీ సర్పంచ్ జక్కె రవీందర్,ఉల్లి సురేందర్ శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ ఆడేపు శ్రీదేవి–రాజు,మాజీ వైస్ చైర్మన్ కామిడి సంధ్యా వెంకట్ రెడ్డి,జక్కె విష్ణువర్ధన్,శ్రీనివాస రెడ్డి,సాగర్ రెడ్డి,లెక్కల వేణుగోపాల్ రెడ్డి,పిన్నింటి సంపత్ రెడ్డి,మాతంగి హరీష్,కంది



రమేష్,కామిడి రామ్ రెడ్డి,కాసర్ల సదా శివ రెడ్డి,రాపర్తి మల్లయ్య,వేల్పుల సంపత్,బొల్లి సతీష్,పెంద్రు రఘుపతి, రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్ద ఎరబాటి రవి,ఒడ్నాల శ్రీనివాస్,మండల యూత్ నాయకులు కుంభం రాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గోర్గల్ లో ఘనంగా పాండురంగ రుక్మిణి మాత కళ్యాణం

నిజాంసాగర్ (జుక్కల్) ఏప్రిల్ 1, ప్రజాదర్బార్:నిజాంసాగర్ మండలంలోని గోర్గల్ గ్రామంలో బుధవారం అఖండ హరినామ సప్తహా కార్యక్రమంలో భాగంగా పాండురంగ రుక్మిణి మాత కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మాజీ ఎంపీపీ పట్లోల్ల జ్యోతి దుర్గారెడ్డి దంపతులతో పాటు భక్తులు ప్రత్యేక పూజా నిర్వహించారు.ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం పాండురంగ రుక్మిణి మాత కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



# బాబూ జగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి:

### - జిల్లా కలెక్టర్ రాజర్షిషా..
### - మహనీయుల జయంతి వేడుకలపై అధికారులతో సమావేశం..

**ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 1:**మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్, డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణ, ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించి ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 5 న డా. బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి, 14 న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ మహనీయుల ఆశయాలను స్మరించుకుంటూ, వారి సేవలను భావితరాలకు చాటిచెప్పేలా కార్యక్రమాలను రూపొందించాలన్నారు. మహనీయుల జీవిత చరిత్రను ప్రతిబింబించేలా ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. వేడుకలు జరిగే ప్రాంతాల్లో త్రాగునీరు, విద్యుత్ దీపాలు, కలర్ పెయింటింగ్ వంటి పనులను మున్సిపల్ శాఖ తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతి గృహాల విద్యార్థులతో పాటు వార్డెన్లు తప్పనిసరిగా వేడుకల్లో పాల్గొనేలా చూడాలన్నారు. విద్యార్థులలో మహనీయుల సిద్ధాంతాల పట్ల అవగాహన కల్పించేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, టాప్-3 విజేతలకు భారత రాజ్యాంగం, మహనీయుల తత్వశాస్త్రం గురించిన పుస్తకాలను బహుమతులుగా



అందజేయడం జరుగుతుందన్నారు. వేడుకల సందర్భంగా నిర్వహించే ర్యాలీలు, మైక్ సెట్ల వినియోగం విషయంలో ముందుస్తుగా సంబంధిత అనుమతులు తీసుకోవాలని సూచించారు. ర్యాలీ మార్గాలు, సమయాలను పోలీసు అధికారులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. ఈ జయంతి వేడుకలను అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ, మున్సిపల్ ద్వారా జయంతి వేడుకల నిర్వహణకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో జయంతి వేడుకలు విజయవంతం చేయాలని, మున్సిపల్ శాఖ ద్వారా శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్ దీపాలంకరణ, ఇతర అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందనీ వివరించారు. అనంతరం కుల సంఘాల నాయకులు బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ల చిత్రపటాన్ని కలెక్టర్ కు అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి సునీత కుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, ఇతర అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యాన నర్సరీని సుందరంగా తీర్చిదిద్దాలి..

### - ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి..



**ఉట్నూర్ , ప్రజాదర్బార్ ఏప్రిల్ 01:**ఐటిడిఏ ఆధ్వర్యం లోని ఉట్నూరు ఉద్యాన నర్సరీని అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని ఐటీడీఏ ఉట్నూరు ప్రాజెక్టు అధికారి యువరాజు మర్మాట్ ఐఏఎస్ అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సలోని చాబ్రా ఐఏఎస్ తో కలిసి మండల కేంద్రంలోని ఉద్యాన మరియు శిక్షణ కేంద్రం (హెచ్ఎన్టిసి) ని సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 ఎకరాల ఉద్యాన నర్సరీని సుందరంగా పార్కు లాగా తీర్చిదిద్దడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, సందర్శకులు వచ్చి సేదదీరేలాగా ఏర్పాట్లు చేయాలని, విశ్రాంతి భవనాన్ని తిరిగి మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని ఐటిడిఏ ఉద్యాన అధికారి సందీప్ కుమార్ ను ఆదేశించారు. రాక్ గార్డెన్, బటర్ఫ్లై గార్డెన్, లాన్, వంటి వి ఏర్పాటు చేయాలనీ, పిల్లలకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలనీ సందీప్ కుమార్ ని ఆదేశించారు.

## తల్లిపాలతో పాటు అదనపు ఆహారం అందించడమే అన్నప్రాసన

### - సర్పంచ్ తాటి వాణి







**బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ ఏప్రిల్ 1**చిన్నారుల ఎదుగుదలకు తల్లిపాలతో పాటు అదనపు ఆహారం అందించేందుకు అన్నప్రాసన వేడుక ప్రారంభిస్తారని కృష్ణసాగర్ సర్పంచ్ తాటి వాణి అన్నారు. కృష్ణ సాగర్ గ్రామపంచాయతీలోని ఎస్టీ కాలనీలో అంగన్వాడి కేంద్రం నందు బుధవారం చిన్నారులకు అన్నప్రాసన వేడుక కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు నెలలు నిండిన చిన్నారులకు తల్లిపాలు మాత్రమే కాకుండా అదనపు పౌష్టికాహారం అందించడం ,శిశువుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, పోషకాహార లోపాన్ని నివారించడం, చిన్నారుల ఎదుగుదలను ప్రోత్సహించడం దీని ముఖ్య ఉద్దేశమని అన్నారు. అనంతరం ఏ ఎల్ ఎం సి నూతన కమిటీని ఎన్నుకున్నారు. సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ భూక్య మోహన్ రావు ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు బాధావత్ సురేష్ గుండి వెంకటేశ్వర్లు, మడకం దేవా, పద్దం రాజు, ఎంపీపీ ఎస్ హెడ్మాస్టర్ కోటేశ్వరావు ,ఉపాధ్యాయులు భీముడు, అంగన్వాడీ టీచర్ పుల్లమ్మ ,ఆశా వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కర్తవ్య నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం..

### - మహేందర్ రిటైర్మెంట్ వేడుకలు.....



**మెదక్ ప్రతినిధి, ఏప్రిల్ 1:( ప్రజా దర్బార్ )**మెదక్ జిల్లా అదనపు ఎస్పీగా సేవలందించిన ఎస్. మహేందర్ పోలీస్ శాఖకు ఒక గొప్ప విలువైన సంపదగా నిలిచారు. ఆయన సేవలు, వ్యక్తిత్వం, విధి నిర్వహణలో చూపిన కట్టుబాటు పోలీస్ వ్యవస్థకు ఆదర్శంగా నిలిచేలా ఉన్నాయి. ఎస్సై స్థాయి నుండి ఎస్పీ స్థాయికి అంచెలంచెలుగా ఎదిగిన ఆయన ప్రస్థానం కేవలం పదోన్నతుల కథ మాత్రమే కాదు, నిబద్ధత, కృషి, నిజాయితీకి ప్రతీకగా నిలిచిన ఒక ప్రేరణాత్మక ప్రయాణం. 1989లో ఎస్సైగా పోలీస్ శాఖలో అడుగుపెట్టిన మహేందర్ మొదటి నుంచే తన కర్తవ్యాన్ని అత్యంత బాధ్యతతో నిర్వర్తించారు. కరీంనగర్ జిల్లా పలు పోలీస్ స్టేషన్లలో పనిచేసిన సమయంలో ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, చట్టాన్ని కాపాడటంలో తన ప్రత్యేక ముద్ర వేశారు. ప్రజలకు చేరువగా ఉండటం, బాధితులకు అండగా నిలవడం ఆయన సేవల ముఖ్య లక్షణాలు. సీఐగా ప్రమోషన్ పొందిన తరువాత కూడా ఆయన సేవల్లో అదే ఉత్సాహం కొనసాగింది. కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పనిచేసినప్పుడు నేర నియంత్రణలో సమర్థవంతమైన చర్యలు తీసుకున్నారు. కఠిన పరిస్థితుల్లో కూడా శాంతంగా వ్యవహరించడం, సమస్యలను చాకచక్యంగా పరిష్కరించడం ఆయన ప్రత్యేకత. డీఎస్పీ/ఏసిపీగా ఉన్న సమయంలో మామునూర్, హుస్నాబాద్ వంటి ప్రాంతాల్లో పనిచేసి ప్రజల మన్ననలు పొందారు. ముఖ్యంగా హుస్నాబాద్ డివిజన్‌లో ఆయన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయి. ప్రజలతో సాన్నిహిత్యం పెంచుకోవడం ద్వారా పోలీసులపై నమ్మకాన్ని పెంచడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అడిషనల్ ఎస్పీగా, తరువాత అడిషనల్ డీసీపీగా విధులు నిర్వహించినప్పుడు కూడా ఆయన తన పరిపాలనా నైపుణ్యాన్ని చాటుకున్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లో అడ్మిన్ బాధ్యతలు నిర్వహిస్తూ శాఖలో క్రమశిక్షణ, సమర్థత పెంపొందించడంలో విశేష కృషి చేశారు. మెదక్ జిల్లా అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన తరువాత జిల్లా పోలీస్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఆయన పాత్ర ప్రశంసనీయమైనది. మహేందర్ సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం అనేక పురస్కారాలతో సత్కరించింది. 2010లో సేవా పథకం, 2018లో ఉత్తమ సేవా పతకం, 2025లో మహోన్నత సేవ పథకం లభించడం ఆయన సేవల గొప్పతనానికి నిదర్శనం. అదనంగా తన



సేవా కాలంలో 100కు పైగా రివార్డులు, అవార్డులు అందుకోవడం ఆయన ప్రతిభను ప్రతిబింబిస్తుంది. విధి నిర్వహణలో ఆయన చూపిన సౌమ్యత్వం, నిజాయితీ, నైతిక విలువలు ఆయనను ఇతరులకంటే ప్రత్యేకంగా నిలబెట్టాయి. సహచరులతో స్నేహపూర్వకంగా వ్యవహరించడం, కిందిస్థాయి సిబ్బందిని ప్రోత్సహించడం ద్వారా మంచి నాయకుడిగా గుర్తింపు పొందారు. కఠిన నిర్ణయాలు తీసుకునే సమయంలో కూడా మానవతా దృక్పథాన్ని కోల్పోకుండా ఉండటం ఆయన వ్యక్తిత్వానికి మరింత విలువ చేకూర్చింది. మొత్తానికి, శ్రీ ఎస్. మహేందర్ పోలీస్ శాఖకు ఒక అమూల్యమైన ఆస్తి. ఆయన సేవలు, విలువలు, కృషి భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి. ఆయన వంటి అధికారులు ఉండటం పోలీస్ శాఖకు గర్వకారణం. పదవీ విరమణ అనంతరం కూడా ఆయన అనుభవం, మార్గనిర్దేశం సమాజానికి ఉపయోగపడాలని ఆకాంక్షించాలి.

# పొంగులేటికి వత్తాసు పలుకుతున్న ప్రభుత్వం

### - ప్రభుత్వ తీరుపై దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఫైర్..

**దుబ్బాక, ఏప్రిల్ 01(ప్రజాదర్బార్)**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అక్రమాలకు బహిరంగంగా వత్తాసు పలుకుతున్న ప్రభుత్వ వైఖరిపై దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దుబ్బాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అయన మాట్లాడారు. నిషేధిత భూముల్లో జరుగుతున్న పొంగులేటి ఆక్రమణలు ప్రజాస్వామ్యానికి, చట్టానికి విరుద్ధమని ఆయన ఘాటుగా విమర్శించారు. ఈ అంశంపై తక్షణమే సమగ్ర నిజ నిర్ధారణ జరపాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. ప్రభుత్వము మౌనంగా ఉండటం అనేది అక్రమాలకు మద్దతు ఇచ్చినట్టే అవుతుందని, ప్రజల విశ్వాసాన్ని ద్రోహం చేసినట్టే అవుతుందని ఆయన హెచ్చరించారు. ప్రజల భూములు కబ్జా చేయడం సహించేది లేదు...అధికార దుర్వినియోగం చేస్తే చూస్తూ ఊరుకోము నిజం వెలుగులోకి రాకపోతే, న్యాయం జరిగే వరకు పోరాటం ముమ్మరం చేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. ప్రజల హక్కులను కాపాడటంలో



ఎలాంటి రాజీ పడబోమని, అవసరమైతే ఉద్యమాలను ఉద్ధృతం చేసి బాధితులకు న్యాయం సాధించేవరకు వెనక్కి పోయేదే లేదని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం చేసేది తక్కువ చెప్పేది ఎక్కువ అన్నట్లు వ్యవహరిస్తుందని ఆయన మండిపడ్డారు. ఉప కాలువలు పూర్తి చేసి సాగునీళ్లు అందేలా కృషి చేయాలిదుబ్బాక నియోజకవర్గం లో ఉప కాలువలు నిర్మించి సాగునీళ్లు అందించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి కి మరోసారి విజ్ఞప్తి చేశారు.. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి ఉప కాలువల నిర్మాణం తో పాటు నియోజకవర్గం లోని పలు రోడ్ల నిర్మాణాలకు, అభివృద్ధి నిధుల కోసం లిఖిత పూర్వకంగా విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.

# సీతారాముల ఆశీస్సులు అందరిపై ఉండాలి



**సిద్దిపేట మార్చి 01 (ప్రజాదర్బార్) :**సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ గ్రామంలో ఈ నెల 3వ తేదీ శుక్రవారం వరకు జరగనున్న శ్రీసీతారామచంద్ర స్వామి కళ్యాణ వార్షికోత్సవ మహోత్సవంలో ప్రముఖ నాయకుడు వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రీ రామనవమి అనంతరం వచ్చే ఏకాదశి రోజు నుండి ఆరు రోజుల పాటు గ్రామస్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రత్యేకత. భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం అనంతరం అక్కడి నుండి వచ్చిన తలంబ్రాలతో ఇక్కడ కూడా స్వామివారి కళ్యాణం జరిపి ఉత్సవాలను ప్రారంభించడం ఈ గ్రామపు విశేషం. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామస్తులు అందరూ ఏకతాటిపై ఉండి ఇలాంటి సంప్రదాయాలను కొనసాగించడం ఎంతో ఆనందంగా ఉందని, పుణ్య దంపతులైన సీతారాముల ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. అనంతరం ఆయన వార్షికోత్సవాల నిర్వహణకు ?15,000 రూపాయల విరాళం అందజేశారు. ఈ సహకారం పట్ల గ్రామస్తులు వంగ రాజేశ్వర్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోక మహిపాల్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,తిరుపతి యాదవ్, మల్లారెడ్డి,సూర్యం రెడ్డి, నాంపల్లి వెంకటేష్, యాదగిరి, రంజిత్, భూపతి రెడ్డి,తిరుపతి యాదవ్,శ్రీ తదితరులు పాల్గొన్నారు.



# జనగణన మొదటి విడతలో చేపట్టే ఇండ్ల గణన బ్లాకుల రూపకల్పన పటిష్టంగా చేపట్టాలి....

### - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్......



**మెదక్ ప్రతినిధి, ఏప్రిల్ 1:( ప్రజా దర్బార్ )** జనగణన మొదటి విడతలో చేపట్టే ఇండ్ల గణన బ్లాకుల రూపకల్పన పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ తాసిల్దార్లను ఆదేశించారు. బుధవారం టేక్మాల్ మండల కేంద్రంలోని ఇండ్ల గణన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ. జన గణన మొదటి దశలో బాగంగా చేపట్టే ఇండ్ల గణన ప్రక్రియ వచ్చే నెల మే 11నుంచి జూన్ 09 వరకు నిర్వహించే ఇండ్ల గణనకు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇండ్ల గణన జాబితా బ్లాక్ లను తయారు చేయడానికి మండలంలోని ఒక రెవెన్యూ గ్రామాన్ని యూనిట్ గా తీసుకుని గరిష్టంగా 300ఇండ్లు లేదా 800 జనాబా ఉండేటట్లు ఇండ్ల గణన బ్లాక్ లను జవీమీ పోర్టల్ ద్వారా తయారు చేయాలన్నారు. ఎలాంటి తప్పిదాలు లేకుండా పటిష్టంగా జనగణన బ్లాకుల రూపకల్పనప్రక్రియసమర్థవంతంగా నిర్వహించాలన్నారు .జవీమీ పోర్టల్ నిర్వహణ చేసే ప్రక్రియ ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చేసేందుకుతగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్, ఎంపీడీవోలు అధికారులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ఆదర్శ పాఠశాలల లక్ష్యం




### - ప్రిన్సిపల్ డాక్టర్ బల్లూరి చంద్రబాబు

**నాగారం ప్రజాదర్బార్: (ఏప్రిల్ 01)**గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ఆదర్శ పాఠశాలల లక్ష్యం అని పసునూరు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్లూరి చంద్రబాబు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పసునూరులో గల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో జిల్లా కలెక్టర్ మరియు డీఈఓ సూర్యాపేట ఆదేశాల మేరకు ముందస్తు బడిబాట కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన అత్యుత్తమమైన బోధన, విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మోడల్ స్కూల్లు ఏర్పాటు చేసిందని అన్నారు. పసునూర్ మోడల్ స్కూల్ కార్పొరేట్ కు దీటుగా ఫలితాలలో ముందంజలో ఉన్నదన్నారు. మోడల్ స్కూల్లో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు అనేక వసతులు కల్పిస్తుందని ఉచిత పాఠ్యపుస్తకాలు ,నోట్ బుక్స్ ,యూనిఫామ్, మధ్యాహ్న భోజనం ,మినరల్ వాటర్, బాలికలకు హాస్టల్ వసతి లాంటి తదితర సౌకర్యాలు కలవని తెలిపారు. నాగారం, తుంగతుర్తి మండల పరిసరాలలో అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాలరాజు విజయలక్ష్మి లింగరాజు రవి సోమసుందర్ సాధన రాధా కృష్ణ సుమారాణి నాగరాజు వీరన్న అశోక్ పిడి మహేష్ కలింగయ్య మహేష్ నరేష్ వెంకన్న శ్రావణ్ సాయిరాం వెంకటరమణ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గోర్ ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేయండి..

## - లంబాడీ కుల సంఘాల అధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరణ



**మరిపెడ ప్రజా దర్బార్ ఏప్రిల్ 01 :-**మరిపెడ మున్సిపాలిటీ మాకుల తండా పరిధిలో ఉన్న భావసంగ్ మహారాజ్ మరియు మ్యారమా భవానీ మాకుల క్షేత్ర జాతర పోస్టర్ ను డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ హెడ్ క్వార్టర్ లో ఉన్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పోస్టర్ ను ఆవిష్కరణచేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ హాజరు అవ్వడం జరిగింది.ఈ పోస్టర్ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటంటే రేపు రెండవ తారీఖున మాకుల భావసంగ్ బావా క్షేత్రం లో స్వామి తలంబ్రాల కార్యక్రమం ఉంటుంది అలాగే 15 వ తారీకున బండ్లు తిరిగే కార్య క్రమం ఉంటుంది అని తెలియ చేస్తూ ఆ రోజున జాతి తరుపున 7 గురు అమ్మవార్లకు అలాగే 6 గురు జాతి గురువులకు భోగ్ భండార్ కార్యక్రమం ఉంటుందని పేర్కొంటూ మాకుల రెండవ జాతి ఆత్మ గౌరవ సదస్సు ఉంటుంది అని తెలియచేయడవే అని పేర్కొన్నారు.బావసంగ్ మహారాజ్ పేరు మీద మా లంబాడీల కు స్వామి వారు ప్రీతిపాత్రులు అని గుర్తు చేశారు.ముఖ్యంగా స్వామి భక్తులైన హాతిరం మహారాజ్ అలాగే భావ సంగ్ మహారాజ్ అలాగే మా యొక్క బుడియ బాపూ లు మా యొక్క లంబాడీ ప్రజలకు ప్రీతి పాత్రులు.అందులో భాగంగా రంగుండ్లలో బుడియా బాపూ గుడి ఉ ంది.అలాగే ఇక్కడ మరిపెడ మాకుల తండాలో భాసింగ్ మహరాజ్ గుడి ఉంది. అలాగే తిరుపతి కొండ మీద హాతి రామ్ మహారాజ్ గుడి ఉందని తెలియ చేశారు.ఈరోజు తెలంగాణ రాష్ట్రం లో చూసుకుంటే లోకమసంద్ మహారాజ్ ఉత్సవాలు రాష్ట్ర పండగగా జరుగుతున్నాయి. అందుకోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాము,అలాగే ముఖ్యంగా మరిపెడ మండలం మా కుల తండా లో మా యొక్క ప్రజలకు మా భక్తులకు భావసంగ్ మహారాజ్ ప్రీతిపాత్రుడు అలాగే మ్యారమా భవాని పేరు మీద మాకుల ఏడుగురు మాతలలో ఒకరు కొలువు అయి ఉన్నారు.విగ్రహ ప్రతిష్ట పూజ కూడా పోయిన సంవత్సరం చేయడం జరిగింది.భావసంగ్ మహారాజ్ బండ్లు తిరిగే రోజున ఇక్కడ మా వాళ్ళు మేకపోతులను సమర్పిస్తారు అని కూడా తెలియ చేశారు.కావున వెంకటేశ్వర స్వామి అంశ భావసంగ్ మహారాజ్ పేరు మీద ఏదైతే గుడి ఉందో వారి యొక్క కల్యాణము 2 వ తారీకున ఉంది,అలాగే 15వ తారీఖున బండి తిరిగే కార్యక్రమం ఉంది.కాబట్టి రాష్ట్ర నలుమూలల నుంచి అందరూ హాజరు కావాలని భక్తులను కోరడం జరిగింది.మ్యారమా భవానీ విగ్రహ ప్రతిష్ట కు మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే సురేందర్ రెడ్డి చేతుల మీద జరిగి ఒక్క సంవత్సరం అవుతున్న కూడా ఎలాంటి పేర్లు గాని రాయలేదు. అలాగే ఎలాంటి శిలాఫలకం కానీ పెట్టలేదు.కావున మా యొక్క లంబాడీ కుల సంఘాల తరుపున లంబాడీ బావాజీ సంఘాల తరపున మేము కోరుకునేది ఒకటే మా అమ్మవారు మ్యారమాభవాని పేరు మీద శిల ఫలకాలు అలాగే బోర్డు లు ఏర్పాటు చేయాలని కోరుతున్నాము.అలాగే ఎలాగైతే లోక మసంద్ మహారాజు పండగ ఈ రోజు రాష్ట్ర పండగగా గుర్తించి నాలుగు రోజులు కలెక్టర్ అక్కడ నారాయణపేట జిల్లా లో ఉత్సవాలు చేస్తున్నారో ఆ విధముగా మాకుల భావసంగ్ మహారాజ్ ఉత్సవాలను రాష్ట్ర స్థాయి పండగగా గుర్తించాలని కోరుకుంటున్నాము.అని జాదవ్ రమేష్ నాయక్ తెలిపారు.ఈ కార్య క్రమం లో లంబాడీ సంఘాల రాష్ట్ర నాయకులు భరత్ నాయక్, జిల్లా నాయకులు భూక్యా గోపి నాయక్, బోడ రమేష్ నాయక్, జరుపుల సురేష్ నాయక్, అలాగే మాకుల మ్యారామా భవానీ బుడియా బాపు పూజారి సీతారాం నాయక్, రాజేష్ నాయక్ భూక్యా, రాజేష్ నాయక్ ధారావత్, రాజేందర్ నాయక్ , మోహన్ నాయక్ గుగులోత్ లు పాల్గొన్నారు.

## ప్రముఖ కవి రచయితకు ప్రపంచ రికార్డు....



**జహీరాబాద్ ఏప్రిల్ 01 (ప్రజాదర్బార్)** ఝూరసంగం మండలం సంగం కె గ్రామానికి చెందిన ప్రముఖ కవి రచయిత కు మరో ప్రపంచ రికార్డు వరించింది. గత మార్చ్ నెలలో ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించిన సాహిత్య రికార్డు లో తెలంగాణ నుండి 3 కవులు పాల్గొన్నారు. తెలుగు సాహిత్యంలో లో 193 వివిధ అంశాలపై తమ తమ కవితలకు గాను ప్రపంచ బుక్ రికార్డ్ లు అందుకున్నారు. ఇది వరకే నారాయణకు తెలుగు సాహిత్యంలో లో 8 ప్రపంచ రికార్డు లు వరించాయి. జాతీయ అవార్డు లు 11, అదే విదంగా వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన కవి సమ్మేళనాలలో 194 అవార్డు లు, 55 వివిధ సంస్థలవిశ్వవిద్యాలయల నుండి ప్రశంసా పాత్రలు పొందారు. 2 డాక్టరేట్లు, చీఎఎ లో గోల్డ్ మెడల్ సాధించారు. తనకు సాహిత్యం పైన చిన్న తనం నుండి చాలా మక్కువ అని తెలియజేసారు. దిగ్వాల్లో జిల్లా పరిషత్తు పాఠశాలలో చదువు తున్నపుడు సిద్దిపేట ప్రాంతానికి చెందిన గోపాల్ రెడ్డి తనకు సాహిత్యం లో ఎంతో ప్రేరణ కలిగించారు. తాను అప్పుడప్పుడు రాసుకున్న కవితలను సర్ సరి చేసి మెచ్చుకునే వారు. వారి సహకరమే నన్ను సాహిత్యం వైపు నడిపించిందన్నారు. నారాయణ. డాక్టరేట్ గా నిలిపించి. నన్ను ఆదరిస్తున్నా అందరికి ధన్యవాదాలు. ఈ రోజు సాహిత్యం లో ప్రపంచ రికార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## పేద,మధ్య తరగతి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మీ భరోసా

### - ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



**బెజ్జంకి,ఏప్రిల్ 1(ప్రజాదర్బార్):**పేద,మధ్యతరగతి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మీ పథకం భరోసనిస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 87 మంది లబ్ధిదారులకు 23,47,000 విలువ గల కళ్యాణ లక్ష్మీ,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బుధవారం ఆయన అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేద,మధ్య తరగతి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం అండగా నిలుస్తుందన్నారు.అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గల ఇందిరమ్మ ఇంటి నమూనాను ఆయన ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ,మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్,తహసీల్దార్ శ్రీకాంత్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు ,యువజన నాయకులు,లబ్ధిదారులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు అత్యవసర వైద్య సాంకేతిక నిపుణులు దినోత్సవం

## - 20 ఏళ్లుగా నిర్విరామంగా 108 సేవలు
## - 24/7 అత్యవసర సేవలతో ప్రజల మన్ననలు పొందుతున్న 108 సేవలు



కొండపాక (ప్రజాదర్బార్) ఏప్రిల్ 01:విరామమేరుగని సేవలతో ప్రజల మన్ననలు,ఆపదలో ఉన్నవారికి అపర సంజీవనిగా 108,కోవిడ్ సమయంలో అత్యవసర సేవల్లో అగ్రగామిగా 108,ఆసుపత్రి స్థాయికి సమానంగా 108 అంబులెన్సు వైద్య సేవలు,సుశిక్షితులైన పారామెడికల్ సిబ్బందితో వైద్య సేవలు విధి నిర్వహణలో నిరంతరం అత్యవసర వైద్యసేవలను అందిస్తు ప్రజల మెప్పు పొద్దుతున్నారు "108" సిబ్బంది. అత్యవసర వేలల్లో ప్రమాదాలు జరిగినపుడు సమాచారం అందుకున్న వెంటనే సంఘటన ప్రదేశానికి చేరుకొని సకాలంలో వైద్య సేవలు అందిస్తున్న "108" అంబులెన్సు సిబ్బందినీ ప్రభుత్వం తో పాటు ప్రజలు కూడా ప్రశాంసిస్తున్నారు.. నేడు ఏప్రిల్ '2' అత్యఅవసర వైద్య సాంకేతిక నిపుణుల( ఈయంటి -ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ డే ) జరుపుకుంటున్నరు. జీవీకే ఈ.ఎమ్.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ - "108" అంబులెన్సు అత్యవసర సేవలు,కొండపాక "108" వాహనం లో ఇద్దరు మెడికల్ టెక్నీషియన్స్ వున్నారు. మెడికల్ టెక్నీషియన్: మహేందర్ బైండ్ల, మెడికాయల లక్ష్మణ్, మెడికల్ టెక్నీషియన్ మహేందర్ బైండ్ల. గత 17 సంవత్సరాలుగా "108" లో విధులు నిర్వహిస్తు వివిధ రకాల ప్రమాదాల బారిన పడిన వారిని కాపాడి మరియు వివిధ రకాల సందర్బాలలో గర్భినులకి అంబులెన్సు లోనే సుఖ ప్రసవం చేసి తల్లి మరియు బిడ్డలను కాపాడటం జరిగింది.అవార్డులు : 2012 లో అప్పటి భారీ నీటి పారుదల శాఖ మంత్రి గీతరెడ్డి చేతులమీదుగా బెస్ట్ మెడికల్ టెక్నీషియన్ అవార్డు అందుకున్నాడు. మరియు 2013 నుండి 2020 వరకు వరుసగా జిల్లా కలెక్టరులు దినకర్ బాబు, రోనాల్డ్ రసూ, వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా మరియు రాష్ట్రస్థాయి లో ఉత్తమ మెడికల్ టెక్నీషియన్ అవార్డ్స్ అందుకోవటం జరిగింది.2022వ సంవత్సరలో జాతీయ స్థాయి లో ఉత్తమ మెడికల్ టెక్నీషియన్ అవార్డును కూడా తీసుకోవటం జరిగింది.2023వ సంవత్సరంలో ఆపస్మరక పరిస్థితి కి వెళ్లిన వ్యక్తికి "సిపిఆర్ " చేసి ప్రాణాలు కాపాడినందుకు అప్పటి తెలంగాణ రాష్ట్రఆరోగ్య శాఖ మంత్రివర్యులు హరీష్ రావు చేతులమీదుగా కూడా అవార్డులు తీసుకోవటం జరిగింది.2024 సంవత్సరం ఆగస్ట్ 15 నాడు సిద్దిపేట జిల్లా తరపున ఉత్తమ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ అవార్డును తెలంగాణా రాష్ట్ర బీసీ మరియు ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా మరియు సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనో చౌదరి , అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్, సిద్దిపేట జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ అనురాధ సమక్షంలో ఈ అవార్డు ను తీసుకోవటం జరిగింది. మెడికల్ టెక్నీషియన్, లక్ష్మణ్ "108" అంబులెన్సు సర్వీస్ లో వన్ ఇయర్ నుండి పని చేస్తున్నానటు , ప్రమాదలా బారిన పడిన వారిని కాపాడటం అదృష్టం గా భావిస్తున్నానటు తెలియజేయడం జరిగింది.ప్రజలు అందరు కూడా ఈ "108" అంబులెన్సు సేవలను తప్పకుండ వినియోగించు కోవాలని మరియు రాబోయే వేసవి కాలంలో వడ దెబ్బ తగలకుండా తగిన జాగ్రత్త లు తీసుకోవాలని మరియు ఎటువంటి అత్యవసర పరిస్థితి వున్నా నిర్లక్ష్యం చేయకుండా అంబులెన్సు సేవలను వినియోగించు కోవాలని ఉమ్మడి మెదక్ జిల్లా "108" ప్రోగ్రాం మేనేజర్ సంపత్ సూచించడం జరిగింది.



# వాజివాహన ధ్వజస్తంభ కుంభాబిషేకం పూజలు

## -పాల్గొన్న కొత్వాల దంపతులు



**పాల్వంచ ప్రజాదర్బార్ ఏప్రిల్ 1:**తెలంగాణా రాష్ట్రంలోనే పేరొందిన దేవాలయంగా కీర్తింపబడుతున్న పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం వాజివాహన ధ్వజస్తంభ కుంభాబిషేకం పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ధ్వజస్థంభానికి, బలిపీఠాలకు ఇత్తడి కవచాలు అమర్చారు. దేవాలయం ప్రధాన పూజారి మాధవన్ నంబూద్రి, పూజారులు బృందావనం నర్సింహమూర్తి, నగేష్ ఆచార్యులు ఆధ్వర్యంలో మంగళవారం, బుధవారాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమాలలో దేవస్థానం కమిటీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొని, పూజలు చేశారు.ఈ సందర్భంగా కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, కమీషనర్ కొడారు సుజాత, దేవాలయం కమిటీ నిర్వాహకులు కనగాల రాంబాబు, మిరియాల కమలాకర్, కాల్వ భాస్కర రావు, సి పి ఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, వేంకటేశ్వరస్వామి శ్రీనివాసా గిరి (గుట్ట) కమిటి అధ్యక్షులు కొత్తా వెంకటేశ్వరరావు, చావా కిషోర్, పలువురు కార్పొరేటర్లు, ఉత్సవ నిర్వాహకులు కేశబోయిన కోటేశ్వరరావు, మారుతి నాగేశ్వరరావు, బేతంశెట్టి వెంకట్, డి రాము, రామాచారి, ఎన్ పి చారి, బాబూ చారి, మహేష్ కుమార్, మల్లాల నాగేందర్, భట్టు మంజుల, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

## - సర్పంచ్ మంద నాగరాజు ఉపసర్పంచ్ గుండె వెంకన్న - 50 లక్షల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీల శంకుస్థాపన



**బూర్గం పహాడ్ , ప్రజాదర్బార్ ఏప్రిల్ 1**గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యం అని బూర్గంపహాడ్ సర్పంచ్ మంద నాగరాజు ఉపసర్పంచ్ గుండె వెంకన్న లు అన్నారు. బూర్గం పహాడ్ గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 50 లక్షల రూపాయల విలువ గల సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణాలకు బుధవారం కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చొరవ తో గ్రామ అభివృద్ధికి విబిజీ రాంజీ నిధుల ద్వారా సిసి రోడ్లు నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రజాప్రతిని ధులుగా తమ పదవీకాలం ఉన్నంతవరకు గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శ గ్రామంగా తీర్చేదిద్దే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. మట్టి లేని రోడ్లుగా గ్రామంలో ప్రతి వీధిలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, పంచాయతీ ఈవో ప్రభాకర్ పంచాయతీరాజ్ శాఖ ఏఈ వీరభద్రాచారి , పంచాయతీ పాలకవర్గ సభ్యులు, స్థానిక నాయకులు భజన ప్రసాద్ చిప్పా రాజు, ప్రవీణ్, గుద్దేటి ప్రవీణ్ డాక్టర్ ప్రసాద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్



**తుంగతుర్తి (ప్రజాదర్బార్)**మండలంలోని గొట్టిపర్తి గ్రామంలో బుధవారం నాడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రవేశపెట్టింది ఈ కార్యక్రమం పది వారాలపాటు గ్రామ వార్డు సభలు నిర్వహించి పరిసరాల పరిశుభ్రత గంజాయి డ్రగ్స్ నిర్మూలన ప్రజా సమస్యలు తెలుసుకొని పరస్కరించుకోవడం కోసం వారానికి ప్రత్యేక విభాగం కార్యక్రమాలపై వారోత్సవాలను ప్రభుత్వం చేపట్టింది ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్. టీం లీడర్ పల్లెల లక్ష్మణ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము. గ్రామ సర్పంచ్ చిలుకల వెంకన్న మంజుల తెలియజేశారు ఈకార్యక్రమంలో 99 రోజులో సర్పంచి నుంచి ఎమ్మెల్యే ఎంపీ వరకు ప్రజాప్రతితులు అందరిని భాగస్వామ్యం చేసి మండల పట్టణ నియోజకవర్గ కేంద్రాలలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి ప్రభుత్వ అమలు కార్యక్రమాలను వివరించనుంది ఈ కార్యక్రమంలో సంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి శ్రీకాంత్, జిల్లా టీం లీడర్ పల్లెల లక్ష్మణ్,జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము గంట బిక్షపతి,గడ్డం ఉదయ్ పాక ఉపేందర్ మాగి శంకర్, మద్దిరాల మంజుల కుందమల్ల నాగలక్ష్మి,ములకలపల్లి మల్లమ్మ, సిరిపంగి రాధ,గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# స్వల్పకాలిక కోర్సులకు ప్రవేశాలు ప్రారంభం

## - ఐటీఐ/ఏటీసీ భూపాలపల్లిలో 6వ తేదీ నుంచి మూడో బ్యాచ్



**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఏప్రిల్ 1.**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 65 ఏటీసీలలో స్వల్పకాలిక కోర్సులు ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీ భూపాలపల్లిలో కూడా పలు పార్ట్టైమ్ (రెండు వారాలు/12 రోజుల) కోర్సులు నిర్వహిస్తున్నారు. ఈ కోర్సుల మూడో బ్యాచ్ ఏప్రిల్ 6 నుంచి ప్రారంభం కానున్నట్లు ప్రిన్సిపాల్ ఎల్. జువ్వా నాయక్ ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ స్వల్పకాలిక కోర్సుల్లో సీఎన్సీ లేత్, సీఎన్సీ మిల్లింగ్ యంత్రాల ఆపరేషన్, ప్రోగ్రామింగ్, సీఏడీ ఆధారిత ప్రోడక్ట్ డిజైనింగ్ (2డీ, 3డీ), రోబోట్ ఆపరేటర్ ఉ ఆర్క్ వెల్డింగ్, ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఈవీ (ఎలక్ట్రిక్ వాహనాలు) వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి కోర్స్ కు 20 సీట్లు మొత్తం 120 సీట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు.పదవ తరగతి, ఐటీఐలో శిక్షణ పొందుతున్నవారు, ఐటీఐ ఉత్తీర్ణులు, ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ విద్యార్థులు, ఇతర కోర్సులు చేసిన అభ్యర్థులు కూడా ఈ కోర్సులకు అర్హులని తెలిపారు. ఇంటర్ పరీక్షలు రాసిన విద్యార్థులు కూడా నేరుగా ప్రవేశం పొందవచ్చని పేర్కొన్నారు. వేసవి సెలవులను ఉ పయోగించుకుని ఈ శిక్షణను పొందడం ద్వారా విద్యార్థులకు అదనపు నైపుణ్యాలు సాధ్యమవుతాయని, కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ అందజేయబడుతుందని, తద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ప్రిన్సిపాల్ తెలిపారు.

# ప్రభుత్వ అధికారులు -ప్రజా ప్రతినిధులు కలిసి

## - పనిచేస్తేనే నిజమైన అభివృద్ధి -నూతన తహసిల్దార్ రామకృష్ణారెడ్డి



**చింతలపాలెం ప్రజాదర్బార్**చింతలపాలెం మండల తాసిల్దార్ కార్యాలయంలో నూతన తహసిల్దార్ గా రామకృష్ణారెడ్డి మంగళవారం రోజున పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది. బుధవారం రోజున చింతలపాలెం మండల కాంగ్రెస్, సిపిఐ నాయకులు తాసిల్దార్ ను కలిసి శాలువాలతో సత్కరించడం జరిగింది. సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు కలసి పనిచేస్తేనే మరింత అభివృద్ధి చేస్తూ ప్రజలకి సేవ చేయగలమని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల మోర్తల సీతారెడ్డి , సిపిఐ మండల కార్యదర్శి చింత్రియాల రవి, చిత్తలూరి వీరబాబు, కొత్తగూడెం సర్పంచ్ మాలావత్ శారద సామ్య, ఎర్రగుంట తండా మాజీ సర్పంచ్ బుజ్జి హుస్సేన్, గొంగరెడ్డి వెంకటరెడ్డి, అంబటి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా " సంజీవ రెడ్డి "



**దుబ్బాక, ఏప్రిల్ 01(ప్రజాదర్బార్)**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిపిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా దుబ్బాక బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా మరిపెద్ది సంజీవ రెడ్డి ఎన్నిక అయ్యారు. బుదవారం ఆయన ఈ సందర్భంగా నూతన బార్ అధ్యక్షుడు సంజీవరెడ్డి ఎన్నికైన సందర్భంగా మాట్లాడుతూ... తనవంతు చేస్తాననీ, నూతన కోర్టు నిర్మాణంలో తమ వంతు కృషి చేస్తానని, ప్రతి న్యాయ వాది కష్టసుఖాల్లో తోడు ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చిలుకోటి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా చిటుకుల అశోక్, జాయింట్ సెక్రెటరీ నెరెండ్ల వెంకటేశ్ గౌడ్, లైబ్రరీ సెక్రెటరీ పెద్దలిశీగన్న గారి బిక్షపతి, న్యాయ వాదులు, బైశీడ్ల చంద్రం, కూరపాటి సంతోష్, శ్రీరాం రామకృష్ణప్రభు, మాదుగుల సంతోష్, ముత్యాల భూపతి, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 19 మందికి జైలు శిక్ష..

**- 13 మందికి మూడు రోజులు,6 గురికి రెండు రోజులు..**
**- శిక్ష విధించిన ప్రిన్సిపల్ జె ఎఫ్ సి ఎం న్యాయమూర్తి భుక్య హుస్సేన్...**
**- డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రాణనష్టం సంభవిస్తుందన్న జిల్లా ఎస్పీ..**



**ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 1:**డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 19 మందికి జైలు శిక్ష విధిస్తూ స్థానిక ప్రిన్సిపల్ జె ఎఫ్ సి ఎం న్యాయమూర్తి బుక్య హుస్సేన్ బుధవారం తీర్పు విలువరించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రాణ నష్టం సంభవిస్తుందని, కుటుంబ పెద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడంవల్ల ప్రాణాలు కోల్పోయి కుటుంబంలో ఆర్థిక అసమానతలు ఏర్పడతాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. అందులో 17 మంది ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు చెందిన వారు కాగా, ఇద్దరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు చెందిన వ్యక్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇందులో 13 మందికి మూడు రోజులపాటు,మరో ఆరుగురికి రెండు రోజులపాటు జైలు శిక్షణ విధించి నట్లు తెలిపారు.అందుకు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని ప్రజలకు సూచించారు. ప్రమాదాలకు కారణమవుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారి పట్ల కఠినంగా వ్యవహరించనున్నట్లు తెలిపారు

# గద్దర్ ఫౌండేషన్ సభను జయప్రదం చేయండి

**- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి .శంకర్**



**దుబ్బాక, ఏప్రిల్ 01(ప్రజా దర్బార్)**గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6న హైదరాబాద్ లో జరిగే ప్రశ్నించే గొంతులు సాధించిన విజయాలపై రాష్ట్ర స్థాయి సభను జయప్రదం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, పిలుపునిచ్చారు. గద్దర్ ఫౌండేషన్ పోస్టర్ ను బుధవారం నాడు దుబ్బాక లో విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా యుద్ధ నౌక గద్దర్ పై కాల్పులు జరిగిన రోజున గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సభను నిర్వహిస్తారని తెలిపారు. ఈ దినాన్ని గద్దర్ పునర్జన్మ దినంగా సైతం పాటిస్తారని తెలిపారు. ఏప్రిల్ 6న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం ఐదు గంటల నుండి జరిగే ప్రశ్నించే గొంతులు సాధించిన విజయాల సభకు ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్, సిద్దిపేట జిల్లా డిబిఎఫ్ అధ్యక్షులు భీమ్ శేఖర్ , ఉస్మానియా యూనివర్సిటీ విద్యా సంఘం నాయకులు కమ్మర్పల్లి శివకుమార్ , బ్లూ ఇండియా పార్టీ రాష్ట్ర యువజన నాయకులు రావణ ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# చింతలపాలెం మండల పరిధిలోనీ అంగన్వాడి కేంద్రాలకు కమిటీల ఏర్పాటు





**చింతలపాలెం ప్రజాదర్బార్**చింతలపాలెం మండల పరిధిలోని అంగన్వాడి కేంద్రాలకు బుధవారం రోజున పలు కేంద్రాలలోూూమీజ (ూఅస్త్రుఅ ఝుఎఅ ావజవశ్రీ వీశీఅఞశీతీఅస్త్ర ఛ ాబజూజూశీతీ జశీఎఞ–వవ) కమిటీల ఏర్పాటు కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా గుడిమల్కాపురం 1 ఛ 2, చింతలపాలెం 1, 2 ఛ 3, గాంధీ నగర్ తండా కేంద్రాలలో ూూమీజ కమిటీలు ఏర్పాటు చేయబడినట్లు అంగన్వాడి సూపర్వైజర్ సరిత తెలిపారు.పిల్లల పోషణ, ఆరోగ్యం మరియు అంగన్వాడి సేవల మెరుగుదలకు ఈ కమిటీలు కీలకంగా పనిచేస్తాయని ఆమె వివరించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్థుల భాగస్వామ్యంతో అంగన్వాడి కేంద్రాల పనితీరు మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కమిటీలకు గ్రామ సర్పంచ్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. సభ్యులుగా ఆశ వర్కర్లు, గర్భిణీలు, పిల్లల తల్లులు, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వివో ప్రతినిధులు మరియు అంగన్వాడి టీచర్లు ఉంటారని తెలియజేశారు.

# పార్టీకి కష్టపడ్డ వారికి కాకుండా రౌడీ షీటర్ కు అధ్యక్ష పదవా..?

**- బిజెపి మండల నాయకులు ఏర్పుల శివప్రసాద్**



**మాడ్గుల ఏప్రిల్ 1(ప్రజాదర్బార్)** బిజెపి మాడుగుల మండల కమిటీలో బుధవారం వేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళ మోర్చాల కమిటీలలో ఎస్సి మోర్చా కమిటీని వెంటనే రద్దు చేయాలని బిజెపి మండల నాయకులు ఏర్పుల శివప్రసాద్ డిమాండ్ చేశారు. మాడుగులలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ..బిజెపి పార్టీ అభివృద్ధికి కష్టపడ్డ వారికి కాకుండా పార్టీకి ఏమాత్రం పనిచేయని పైగా స్థానిక పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్ గా నమోదైన ఆదిమల్ల గిరికి మండల ఎస్సీ మోర్చా పదవి కట్టబెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పార్టీ అధిష్టానం పదేపదే పార్టీకి కష్టపడ్డ వారికి సముచిత స్థానం ఉంటుందని చెబుతున్నా క్షేత్ర స్థాయిలో మండల పార్టీ అధ్యక్షులు పాటించకుండా పార్టీ అధిష్టానం ఆదేశాలను బేకతర్ చేయడం సరైన పద్ధతి కాదన్నారు.తక్షణమే మండల పార్టీ అధ్యక్షులు పెద్దయ్య యాదవ్ పునరాలోచించి బిజెపి ఎస్సీ మోర్చా నుండి ఆదిమల్ల గిరిని తప్పించి పార్టీ కోసం నిజాయితీగా కష్టపడుతున్న నాకు పదవి ఇవ్వాలని ఆయన అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. పార్టీ అధ్యక్షుడు అనుకూలంగా ఉన్న వ్యక్తికి పదవి కట్టబెట్టడం బిజెపి పార్టీలో సరైన పద్ధతి కాదన్నారు. రౌడీ షీటర్ గా నమోదైన వారికి పదవి కట్టబెట్టడం వల్ల మండలంలో పార్టీకి తీవ్రంగా నష్టం వాటిలే ప్రమాదం ఉన్నందున అధిష్టానం పునరాలోచన చేయాలని ఎరుపుల శివప్రసాద్ కోరారు.

# బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయరాదు..!

**-పట్టణ పరిశుభ్రతకు ప్రజల సహకరించండి..!!**



**హుస్నాబాద్ ఏప్రిల్ 01 (ప్రజాదర్బార్)**హుస్నాబాద్ పట్టణ ప్రజలు బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేయరాదని అలా వేస్తే నేరమవుతుందని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘ ఆధ్వర్యంలో 13వ వార్డులో చెత్త విభజనపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని, బహిరంగ ప్రదేశాలలో, డ్రైనేజీలలో చెత్త వేయకూడదని, నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోని ఆరోగ్యాలను కాపాడుకోవాలని, ప్లాస్టిక్ వాడడం వల్ల భూసారం తగ్గిపోతుంది మరియు దాని వలన భూ కాలుష్యం ఏర్పడుతుందని, ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ ప్లేట్లు వాడటం వలన మనకు ఎక్కువగా క్యాన్సర్ వచ్చే ప్రమాదము ఉంది కావున ప్లాస్టిక్ కి బదులు మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకులను వాడుకోవాలని, హుస్నాబాద్ పట్టణాన్ని స్వచ్ఛతలో ముందు ఉంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మ , వార్డు కౌన్సిలర్ బొల్లి శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణాధికారి రవి కుమార్,వార్డ్ ఆఫీసర్ కోటి, ఆశ వర్కర్,ఆర్ పి .యశోద, జవాన్ ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్యాడీ కొనుగోళ్లకు సమగ్ర ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ కె. హైమావతి**





**సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 (ప్రజాదర్బార్):**జిల్లాలో రబీ (యాసంగి) 2025-26 సీజన్‌లో ప్యాడీ కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు కొనుగోలు కేంద్రాల్లో ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఐడిఓసి సమావేశ మందిరంలో వరిధాన్యం సేకరణ, మద్దతు ధర అమలు అంశాలపై డీఆర్డీఓ, సహకార శాఖ, మెప్మా తదితర శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈసారి జిల్లాలో ధాన్యం దిగుబడి గణనీయంగా పెరిగిన నేపథ్యంలో, అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. కేంద్రాల్లో రైతులకు అవసరమైన మంచినీటి సదుపాయం, టెంట్లు, బ్యానర్లు, ప్యాడీ క్లీనర్లు, రిజిస్టర్లు, టార్పాలిన్లు ఏర్పాటు చేయడంతో పాటు, కేంద్రం బార్డర్ వరకు స్పష్టంగా కనిపించేలా లైటింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసి నష్టపోకుండా ఎత్తైన ప్రదేశాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేలా చూడాలని, రైతులు పండించిన పంటను కల్లాల్లో బాగా ఆరబెట్టిన తర్వాత మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేల రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా, రోడ్లపై ధాన్యం ఆరబెట్టకుండా రైతులకు తెలియజేయాలని సూచించారు. ధాన్యాన్ని బాగా తూర్పారబెట్టిన తరువాత మాత్రమే కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు తరలించేలా చూడాలని, రైతులతో పూర్తి బాధ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి కన్సెంట్ తీసుకోవాలని తెలిపారు. ఈ నెలలో ధాన్యం దిగుబడి అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతి కొనుగోలు కేంద్రంలో మాయిశ్చర్ మీటర్లు, గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రతిరోజూ ఉదయం ధాన్యాన్ని లారీల్లో లోడ్ చేసి మధ్యాహ్నం కల్లా మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మిల్లుల సామర్థ్యాన్ని బట్టి కేటాయించిన ధాన్యం దిగుమతి చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, స్టోరేజ్ సామర్థ్యాన్ని ముందుగానే సమీక్షించుకోవాలని, అవసరమైతే అదనపు నిల్వ స్థలాన్ని సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎక్కడైనా లోపాలు తలెత్తితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాలను ధృవీకరించడంలో నిర్లక్ష్యం వహిస్తే వ్యవసాయ శాఖ అధికారులపై కూడా తీవ్ర చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ జయదేవ్ ఆర్య, సివిల్ సప్లై అధికారి తనూజ, డియం సివిల్ సప్లై అధికారి గోపీకృష్ణ, ఎల్డియం హరిబాబు, మార్కెటింగ్ అధికారి నాగరాజు, అడిషనల్ డిఆర్డిఏ సుధీర్ బాబు, మెప్మా పిడి హన్మంత్ రెడ్డి మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకలకు గోడకొండ్లలో యువత సన్నాహాలు

**- భారీ శోభాయాత్రకు సిద్ధమైన గోడకొండ్ల వెంకటేశ్వర నగర్ యువకులు**




**చింతపల్లి, ఏప్రిల్ 1 (ప్రజాదర్బార్):**చింతపల్లి మండలం గోడకొండ్ల మాల్ వెంకటేశ్వర నగర్‌లో హనుమాన్ జయంతి సందర్భంగా యువత ఐక్యమత్యంతో ఘనంగా వేడుకలు నిర్వహించేందుకు సిద్ధమవు తున్నారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 2 గురువారం ఉదయం శ్రీ హనుమాన్ అభిషేక కార్యక్రమం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం భారీ ఎత్తున శోభాయాత్ర నిర్వహించేందుకు యువకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ శోభాయాత్రలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశముందని యువకులు నిర్వాహకులు తెలిపారు.

వేడుకలను విజయవంతం చేయడానికి యువత సమన్వయంతో కృషి చేస్తుండగా, ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. స్థానికులు కూడా ఈ కార్యక్రమానికి పూర్తి మద్దతు తెలుపుత ఎన్నారు.ఈ హనుమాన్ జయంతి వేడుకలు గోడకొండ్ల గ్రామపంచాయతీ సర్పంచ్ కాశగోని వెంకటయ్య ఆధ్వర్యంలో, 14 వార్డు సభ్యులు మరియు స్థానిక వ్యాపారవేత్తల సహకారంతో నిర్వహిం చబడుతున్నాయి.

# లో ఓల్టేజీ సమస్యకు పరిష్కారం...

**- సాయిప్రియ కాలనీలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు**




మేడిపల్లి,ఏప్రిల్01(ప్రజా దర్బార్) : మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి డివిజన్ సాయిప్రియ కాలనీ రోడ్ నంబర్ వన్ లో నెలకొన్న లో ఓల్టేజీ సమస్యకు పరిష్కారం లభించింది.కాలనీవాసులు చాలా కాలంగా ఎదుర్కొంటున్న ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖ అధికారులు నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పీర్జాదిగూడ ఏఈ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో విద్యుత్ వినియోగం పెరగడం వల్ల లో వోల్టేజీ సమస్య తీవ్రంగా మారిందని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి వెంటనే స్పందించినట్లు పేర్కొన్నారు.సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేలా కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు.ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు అనంతరం కాలనీలో విద్యుత్ సరఫరా మెరుగుపడిందని ఇళ్లలో ఎలక్ట్రానిక్ పరికరాలు సరిగా పనిచేస్తున్నాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.సమస్య పరిష్కారం కావడంతో అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఇలాంటి సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.మేడిపల్లి పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు.

# రైతులకు యూరియా అందుబాటులో ఉండేలా చూడాలి

**- వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం**



**కుల్కచర్ల,ఏప్రిల్ 01(ప్రజాదర్బార్ )**రైతులకి యూరియా అందుబాటులో ఉండేలా చూడాలని వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం ఆదేశించారు.బుధవారంకుల్కచర్ల మండల కేంద్రంలో ఎరువుల డీలర్ల షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువులకు సంబంధించిన రికార్డులను ,బిల్లు బుక్కలను పరిశీలించి, యూరియా నిల్వలను తనిఖీ చేశారు. యూరియా ను యూరియా బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే అమ్మాలని, ఇందుకు గాను రైతులకి విస్తృతంగా అవగాహన కల్పించాలని షాపుల యజమానులను, అధికారులను ఆదేశించారు .రాబోయే వానకాలానికి సంబంధించిన విత్తనాలను సిద్ధం చేసుకొని నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మాలని సూచించారు. వరి లో ప్రభుత్వం సన్న రకాలకు బోనస్ ఇస్తున్న కారణంగా సన్న రకాలైన వరి విత్తనాలు రైతులకి అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి వీరా స్వామి, వ్యవసాయ విస్తరణ అధికారి బాబు పాల్గొన్నారు

# మర్రిగూడలో పశువుల ఛ కూరగాయల సంత ప్రారంభం

**మర్రిగూడ, ఏప్రిల్ 1: (ప్రజాదర్బార్ )**మర్రిగూడ మండల కేంద్రంలో రేపు గురువారం (ఏప్రిల్ 2) నుండి పశువుల,కూరగాయల అంగడి (సంత) ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమానికి మర్రిగూడ గ్రామ సర్పంచ్ వీరమళ్ళ శిరీష--లోకేష్ గౌడ్ శ్రీకారం చుట్టారు.గతంలో మర్రిగూడలో ప్రతి గురువారం సంత అంగరంగ వైభవంగా నిర్వహించబడేది. ఆ పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ సంతను మళ్లీ ప్రారంభిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజలు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంతను విజయవంతం చేయాలని ఆయన కోరారు.




# మున్సిపాలిటీ కమిషనర్ గా రంజిత్ కుమార్ బాధ్యతల స్వీకరణ

**చిట్యాల ఏప్రిల్ 01 (ప్రజాదర్బార్)** చిట్యాల మున్సిపాలిటీ కమిషనర్ గా ఎ.రంజిత్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు.ప్రస్తుత కమిషనర్ దండు శ్రీను మార్చి 31 న పదవీ విరమణ పొందటంతో నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న రంజిత్ కుమార్ చిట్యాల మున్సిపాలిటీ కమిషనర్ గా అదనపు బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు (వాణిజ్య,ఇంటి,నల్ల ) చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

ఈ సందర్భంగా నూతన కమిషనర్ కి మున్సిపాలిటీ చైర్మన్ పందిరి గీతా రమేష్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ నుజహాత్ ఫాతిమా,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలపై క్షేత్రస్థాయి పర్యవేక్షణ అవసరం - కలెక్టర్

**- శాలిగౌరారం మండలంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 (ప్రజా దర్బార్)**ప్రభుత్వ పథకాల అమలుపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ ఐఏఎస్ అధికారులకు సూచించారు.బుధవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండలం, వల్లాల, అడ్లూరు గ్రామాలలో పర్యటించి పలు ప్రభుత్వ సంస్థలను,ప్రభుత్వ పనులను తనిఖీ చేశారు.ముందుగా వల్లాల గ్రామంలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పెంచుతున్న వనమహోత్సవం నర్సరీని, ఉపాధి హామీ పనులు, గ్రామపంచాయతీ, మోడల్ స్కూల్, అడ్లూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలు, సమాఖ్య భవనాల నిర్మాణం పనులను తనిఖీ చేసి మాట్లాడారు. గ్రామానికి నిర్దేశించిన13800 మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాలని,ఉపాధి హామీ పథకం కింద 6 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 3000 పని దినాలు కల్పించేందుకు ఫిష్ పాండ్ పనులు చేపట్టడం జరిగిందని ఉపాధి హామీ కూలీలు ఎండలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి ఉదయాన్నే వచ్చి పని చేసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పనులు చేసే చోట కూలీలకు నీడతోపాటు, తాగునీటిని కల్పించాలని డిఆర్డిఓ శేఖర్ రెడ్డిని ఆదేశించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం నిర్వహించనున్న గ్రామ సభకు సంబంధించి సర్పంచి తిరుపతమ్మ, పంచాయతీ కార్యదర్శి, ఇతర అధికారులతో చర్చించి గ్రామసభకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.మోడల్ స్కూల్ లో తాగునీటి ఆర్వో ప్లాంట్ పనిచేయడం లేదని తెలుసుకొని తక్షణమే మరమ్మతులు చేయించాలని, పిఎంసి బోర్డు ఏర్పాటు చేయాలని, డ్యూయల్ డెస్కులను తక్షణమే ఫిట్ చేయించాలని ప్రిన్సిపల్ కృష్ణమోహన్ ను ఆదేశించారు. ప్రభుత్వము ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా అంగన్వాడి కేంద్రం మంజూరు చేసిందని తక్షణమే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామ సమాఖ్య భవనానికి ఎస్ బి ఎంలో టాయిలెట్లు మంజూరు చేయాలని డిఆర్డిఓ ను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, తహసిల్దార్ వరప్రసాద్, వల్లాల పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, ఎంఈఓ సైదులు, తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణమోహన్, తదితరులు ఉన్నారు.





## పులిచింతలలో విద్యుత్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- పరిష్కరించని ఎడల ఏప్రిల్ 8 నుండి సమ్మె హెచ్చరిక**




**చింతలపాలెం ప్రజాదర్బార్**పులిచింతల జల విద్యుత్ కేంద్రం వద్ద ౨ూాజుజీూజ పిలుపుతో విద్యుత్ ఆర్టిసన్, అన్-మాన్డ్, పీస్ రేట్ కార్మికులు ధర్నా నిర్వహించారు.తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ,ప్రభుత్వం స్పందించకపోతే ఏప్రిల్ 8, 2026 ఉదయం 9 గంటల నుండి నిరవధికంగా "కరెంటోళ్ల సమ్మె" చేపడతామని హెచ్చరించారు.కార్మికులు ప్రధానంగా ఉద్యోగాల కన్వర్షన్, కనీస వేతనాలు,ూ=జ అమలు, ఔట్సోర్సింగ్ కార్మికులకు గుర్తింపు వంటి డిమాండ్లు నెరవేర్చాలని ప్రభుత్వం విద్యుత్ కార్మికుల పట్ల సానుకూలంగా స్పందించి చర్చలు జరపాలని విజ్ఞప్తి చేశారు.

# దొంగగా మారిన ఇంటి పనిమనిషి...

**- డబ్బుపై వ్యామోహంతో కూతురితో కలిసి దొంగతనం చేసిన మహిళ..**
**- ఇచ్చోడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు... - పది తులాల బంగారం, పది తులాల వెండి రికవరీ.. - సిసిటీవీ కెమెరాల ప్రాధాన్యత పై వివరణ...**
**- వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్..**

**ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 1:**ఆదిలాబాద్ జిల్లాలోని ఇచ్చోడ మండలంలో గల అడేగాం గ్రామంలో ఇంటి పనిమనిషి దొంగగా మారి ఇల్లును గుల్ల చేసి బంగారం వెండి ఆభరణాలను దొంగతనం చేసింది. సిసి కెమెరాలు ఆధారంగా బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు దొంగతనానికి పాల్పడిన ఇంటి పనిమనిషిని గుర్తించారు.ఇచ్చోడ మండల కేంద్రంలో జరిగిన దొంగతనం కేసు వివరాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ బుధవారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను వెల్లడించారు.ఇచ్చోడలోని టీచర్స్ కాలనీలో నివసిస్తున్న ఉపాధ్యాయుడు పవర్ ప్రేమ్ సింగ్ ఇంట్లో జరిగిన దొంగతనం కేసును చేదించినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. బాధితుడు గత నెల 16న శుభకార్యానికి వెళ్లి తిరిగి వచ్చిన ఆయన బంగారం, వెండిని ఇంట్లోనే భద్రపరిచారు. ఈ పరిస్థితిని గమనించిన పనిమనిషి లక్ష్మి, తన కూతురితో కలిసి ముందుగానే కుట్ర పన్ని, ఇంటి వెనుక గది తలుపును గడియ పెట్టకుండా ఉంచింది.ఇంటి యజమానులు లేని సమయాన్ని అదునుగా చేసుకుని గత నెల18వ తేదీన పది తులాల బంగారం, పది తులాల వెండిని అపహరించారని, బాధితులకు వెంటనే అనుమానం రాకపోవడంతో ఘటన ఆలస్యంగా బయటపడిందన్నారు.మార్చి 26న మరో శుభకార్యానికి వెళ్లే సందర్భంలో నగలు కనిపించకపోవడంతో, బాధితులు 27న ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు.ఫిర్యాదు అనంతరం పోలీసులు సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారం ఆధారంగా సమగ్ర విచారణ చేపట్టి, నిందితులను గుర్తించడం జరిగిందని తెలియజేశారు. తల్లి అత్యాశతో కూతురితో కలిసి దొంగతనానికి పాల్పడిందని తెలిపారు. దొంగిలించిన సొత్తును విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో బుధవారం ఇచ్చోడ పట్టణంలో వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. వారి వద్ద నుంచి దొంగలించిన మొత్తం సొత్తును తిరిగి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇంటి నమ్మకాన్ని దుర్వినియోగం చేసి, అత్యాశతో ఈ దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు.అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా సిసిటివి కెమెరాల ఏర్పాటు ఉద్యమంలా కొనసాగాలని, ప్రతి ఒక్కరు సిసిటీవీ కెమెరాలను స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.నేరాలు జరగకుండా, జరిగిన నేరాలు ఛేదించడంలో సీసీటీవీ కెమెరాల పాత్ర కీలకంగా వ్యవహరిస్తుందని అన్నారు. సిసిటివి కెమెరాలు ఉండడం వల్ల నేరాలు జరిగే ఆస్కారం తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కేసును వేగంగా చేధించిన ఇచ్చోడ ఎస్‌హెచ్ఓ బండారి రాజు, ఎస్ఐ రమేష్, సిబ్బంది రుక్మారెడ్డిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ రాహుల్ కాంత్ ఉన్నారు.




## అంజన్న శ్రీరాములు నివాసానికి త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి రాక



**ప్రజా దర్బార్ మహేశ్వరం ఏప్రిల్.** 1రంగారెడ్డి జిల్లా. మహేశ్వరం నియోజకవర్గం త్రిపుర గవర్నర్ శ్రీ నల్లు ఇంద్రసేనా రెడ్డి.గారి పర్యటనలో భాగంగా ఈరోజు.మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు.గారి నివాసానికి విచ్చేసిన సందర్భంగా శ్రీరాములు గారు నియోజకవర్గ బిజెపి నాయకులతో కలిసి ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి గారు శ్రీరాములు గారితో కాసేపు ముచ్చటించి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఇంటలెక్చువల్ సెల్ కన్వీనర్ గంగాపురం వెంకట్ రెడ్డి గారు, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి గారు, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి గారు, బిజెపి రాష్ట్ర నాయకులు శంకర్ రెడ్డి గారు, కడారి జంగయ్య యాదవ్ గారు, వీరన్నగారి ధీరజ్ రెడ్డి గారు, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ముదిరాజ్, జిల్లా మీడియా కన్వీనర్ మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచ్లు, వివిధ మోర్చాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నదగడ అమ్మాయిపల్లిలో

**- మంత్రి జూపల్లి పర్యటన**

**- ప్రజలతో ముఖాముఖి అధికారులకు దిశానిర్దేశం**





**ఏప్రిల్ 1 ప్రజాదర్బార్ పెద్దకొత్తపల్లి ....కొల్లాపూర్....** న్యూస్...2ఈరోజు కొల్లాపూర్ నియోజకవర్గంలోని పలు పలు గ్రామాల్లో పర్యటించిన మంత్రి జూపల్లి అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అధికారులు తోపాటు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా చిన్నదగడ అమ్మాయిపల్లి గ్రామాల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించారు ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలు జరుగుతున్న అభివృద్ధి పనులు సంక్షేమ పథకాల అమలు లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై మంత్రి స్థానిక అధికారులు ప్రజలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు ప్రజలు తమ గ్రామ సమస్యలను మంత్రికి వివరించారు వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆదేశించారు అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని నాణ్యతలో ఎలాంటి రాజీ పడవద్దని సూచించారు సంక్షేమ పథకాల అమలు పారదర్శకంగా ఉండాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ప్రయోజనాలు చేరేలా కృషి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించడంలో అధికారులు చురుకుగా వ్యవహరించాలని మంత్రి జూపల్లి సూచించారు

# సెలవర్ నిర్మాణం అంశంపై అదనపు కలెక్టర్ విచారణ



**బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ ఏప్రిల్ 1:**మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో సెల్ టవర్ నిర్మాణ విషయంలో గ్రామస్థులు అభ్యంతరం తెలుపుతూ ఇటీవల కలెక్టర్కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. కలెక్టర్కు ఫిర్యాదు నేపథ్యంలో బుధవారం నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామాన్ని అదనపు కలెక్టర్ విద్యాచందన సందర్శించి గ్రామస్థులతో మాట్లాడారు. సెల్ టవర్ నిర్మాణం ఏర్పాటు చేసే ప్రదేశం వద్ద అందరి అభిప్రాయాలు తీసుకుని నిర్మాణానికి సంబంధించి పలు అంశాలను వివరించారు. । ట్రాయ్ నిబంధనల ప్రకారం సెల్ టవర్ నిర్మాణం ఉంటుందని, రేడియేషన్ ప్రభావం కూడా ఉండదని చెబుతున్నారని అయితే మండల అధికారుల బృందంచే గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి మరోసారి ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటామని తెలిపారు. అయితే ప్రస్తుత పరిస్థితిని కలెక్టర్కు నివేదిస్తామని తెలిపారు. ఆమె వెంట ఏపీడీ రమణ, ఎంపీడీవో జమలారెడ్డి, ఆడిట్సెల్ అధికారి సునీల్ శర్మ, సర్పంచ్ బానోత్ సరోజ, కార్యదర్శి స్పందన తదితరులు ఉన్నారు.

## ఐరిస్ విధానంతో కూలీల ఆవేదన



**నూతనకల్ ( ప్రజా దర్బార్)**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కొత్తగా ప్రవేశపెట్టిన కంటి గుర్తింపు హాజరు విధానం వల్ల తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు .ఈ విధానం వల్ల చాలామంది పని దినాలను కోల్పోవాల్సి వస్తుందని అన్నారు .పనిచేసే సమయం కంటే హాజరు కోసమే అధిక సమయం వెచ్చించాల్సి వస్తుందన్నారు. కావున సంబంధిత అధికారులు ఈ ప్రక్రియ విధానం సరళతరం చేసి కూలీలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో చలమల సైదులు, కనకటి సురేష్ ,చిప్పలపల్లి ప్రణీత, ముత్యం మహేష్ ,ఎస్కే రజియా తో పాటు క్షేత్ర సహాయకులు గుండాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక యంత్రాలతో వ్యవసాయ పనులు సులువు

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్,ఏప్రిల్1(ప్రజాదర్బార్, ప్రతినిధి)**వ్యవసాయ పనుల్లో ఆధునిక యంత్రాల వాడకం వల్ల వ్యవసాయ పనులు సులభతరం అవుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం కలెక్టరేట్ ప్రాంగణంలో, సారంగాపూర్ మండలం కౌట్ల (బి) రైతు సంఘానికి 3 లక్షల 85 వేల సబ్సిడీతో మంజూరైన డ్రోన్, పనిముట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ పనుల్లో ఆధునిక వ్యవసాయ పనిముట్లు భాగస్వామ్యం చేయడం వల్ల రైతులు ఎంతో లాభం పొందుతారని, పనులు అన్ని తక్కువ కాలంలో, తక్కువ శ్రమతో పూర్తవుతాయని పేర్కొన్నారు. దీనివల్ల రైతుకు సమయం, డబ్బు ఆదా అవుతాయని అన్నారు. మరింతమంది రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, ఇతర అధికారులు, రైతులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## పల్లెప్రకృతివనంలో విద్యుత్ మోటారు చోరీ



**బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ ఏప్రిల్ 1:**మండల పరిధిలోని ఇరవెండి పల్లెప్రకృ తివనంలో విద్యుత్ మోటారు చోరీకి గురైంది. దీనికి సంబంధించి పంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్లు గుండి బాబూరావు, మహంకాళి రామారావులు తెలిపిన వివరాల ప్రకారం.. పల్లెప్రకృతివనంలో మొక్కల సంరక్షణ నిమిత్తం ఏర్పాటు చేసినవిద్యుత్ మోటార్ను గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి చోరీచేసినట్లు తెలిపారు. దినచర్యలో భాగంగా పల్లెప్రకృతివనంలో మొక్కలకు నీళ్లు పెట్టాలని వెళ్లిన సిబ్బందికి విద్యుత్మోటారు చోరీకి గురైందని తెలిసి సర్పంచ్, ఉపసర్పంచ్లకు సమాచారం ఇచ్చారు. దీంతోసంఘటనా స్థలానికి వెళ్లి చూడగా విద్యుత్ మోటారు అపహరణకు గురైందని గుర్తించి పోలీసులకుఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. చోరీకి గురైన మోటారు విలువ రూ.30వేలు ఉంటుందని తెలిపారు.

## ఇంటి పన్ను చెల్లించి 5 శాతం రాయితీ పొందండి

**- మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్**




**తొర్రూరు ఏప్రిల్ 01 (ప్రజాదర్బార్):** తొర్రూరు మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్ను చెల్లించి 5 శాతం రాయితీ పొందాలని తొర్రూర్ మున్సిపల్ కమి షనర్ వక్కల శ్యాంసుందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మునిసిపాలిటీ పరిదిలోని ఇండ్ల యాజనా మాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఉత్తర్వులు మార్చి 30 వ తేదీ ప్రకారం ఆర్.వో.సి 153823/2019-26/వీ1 తేదీ 01/04/2026 నుండి తేదీ 30.04.2026 ఇంటి పన్ను చెల్లించి 5 శాతం రాయితీ పొందాలని, ఇంటి యాజమాన్యం సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని పేర్కొన్నారు.

## మేడారం పూజారి కుమారున్ని పరామర్శించిన మంత్రి సీతక్క

ములుగు, ఏప్రిల్ 01(ప్రజాదర్బార్): మేడారం సమ్మక్క పూజారి రాణా రమేష్ కుమారుడు ప్రమాదవశాత్తు గాయపడి హన్మకొండలోని గార్డియన్ హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా బాలుడిని పరామర్శించి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను మంత్రి సీతక్క ఆదేశించారు. అనంతరం తాడ్వాయి మండలం లింగాల గ్రామానికి చెందిన జశ్వంత్ అనారోగ్యంతో అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా పలువురిని పరామర్శించి తొందరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు. వారి వెంట ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారు తదితరులు పాల్గొన్నారు

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39 Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com